UNIVERSAL LIBRARY
OU_204987
UNIVERSAL LIBRARY

OUP 556 13-7-71 1000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81 M97S Accession No. T77

Author మూర్తికవి

Title కావ్యాలంకార సంగ్రహము.

This book should be returned on or before the date last marked below 1928

PRINTED BY
V. RAMASWAMY SASTRULU & SONS
AT THE 'VAVILLA' PRESS, MADRAS.—1928.

పీఠిక.

కావ్యాలంకార సంగ్రహ మను నామాంతరమున నలరు నీ నరసభూపాలీయ మను నలంకారగ్రంథమును దెలుఁగున రచియించిన మూర్తికవి లక్షణజ్ఞులలో నొకఁడు. విద్యానాథుఁడు సంస్కృతమున వ్రాసిన ప్రతాపరుద్రీయ మను నలంకారశాస్త్రము నితఁడు పద్యకావ్యముగా వ్రాసెను. విద్యానాథుఁడు కృతిపతినామధేయాంకితముగ లక్ష్యభాగమును వ్రాసినట్లే యీభట్టుమూర్తియుఁ గృతిపతి యగునరసభూపాలుని పేరట లక్ష్యభాగమును వ్రాసియున్నాఁడు. సంస్కృతమున విద్యానాథునికవిత్వ మెంతశ్లాఘాపాత్రమో ఆంధ్రమున నీతనికవిత్వము నంతశ్లాఘింపఁదగిన దని చెప్పుట కావంతయు సందియములేదు. వసుచరిత్రము లోనగుగ్రంథములు వ్రాసినరామరాజభూషణుఁడే యీమూర్తికవి యని కొందఱును, కాదని కొందఱును వాదింతురు. నిష్పక్షపాతబుద్ధితోఁ బరిశీలింప నీ యిరువురకవిత్వ మేకరీతిగనే యున్నదని తోఁచెడిని. నీచరిత్రవిషయ మిచ్చట మెంచి వ్రాయఁబూనుకొనము. ఆవిషయమును నిర్ణయించు గ్రంథములు వేఱు. మాపని యదిగాదు. గ్రంథమును స్వచ్ఛమాత్రము వ్రాయుపని మాదైయున్నది. ఇప్పనిని జేయఁబూని శాఖాచంక్రమణముగాఁ గవికాలము మొదలగు వానిని నిర్ణయింపఁబోవుట "నీవీబంధనవేళాయాం వస్త్రమూల్యపరీక్షణమ్" అను న్యాయము ననుసరించినట్లే యగును. కాఁబట్టి చరిత్రగ్రంథకర్తల కాభాగమును వదలితిమి.

ఇమ్మహాకవి కవిత్వ మనుపమానమై, యమృతముంబోలి కవిబుధజీవనాధారమై, హృదయంగమమై చెన్నారుచున్నది. నిఘంటువులఁ జెంత నుంచికొని యొక్కొక్క పదమునే యేర్చికూర్చినకవిత్వము వలెఁగాక యీతని కవితాధార దివిజగంగాప్రవాహముంబోలి యనివార్యవిజృంభణము గలదియై పెంపొందుచున్నది.

భారత భాగవత రామాయణాదులు చరిత్రముతో సంబంధించినగ్రంథములు. అట్టి గ్రంథములయందుఁ గవి కలుపోకలం బోవచ్చును. ఈగ్రంథ మట్టిదికాదు. అలంకారశాస్త్రము గావున స్వేచ్ఛగా స్వకపోలకల్పనలఁ జేయుట కవకాశ మీయదు. అట్లయ్యును గ్రంథమును రసవంతముగను, మృదుపదసంఘటితముగను జెప్పి తనకవితామహిమను జూపియున్నాఁడు. కవియే తనకవితామహిమను గూర్చి యిట్లు వ్రాసికొనియున్నాఁడు.

PRINTED BY
V. RAMASWAMY SASTRULU & SONS
AT THE 'VAVILLA' PRESS, MADRAS.—1928.

పీఠిక.

కావ్యాలంకార సంగ్రహ మనునామాంతరమున నలరు నీ నరసభూపాలీయ మనునలంకారగ్రంథమును దెలుఁగున రచియించినమూర్తికవి లక్షణకవులలో నొకఁడు. విద్యానాథుఁడు సంస్కృతమున వ్రాసిన ప్రతాపరుద్రీయ మను నలంకారశాస్త్రము నీతఁడు పద్యకావ్యముగా వ్రాసెను. విద్యానాథుఁడు కృతిపతినామధేయాంకితముగ లక్ష్యభాగమును వ్రాసినట్లే యీభట్టుమూర్తియుఁ గృతిపతి యగునరసభూపాలుని పేరట లక్ష్యభాగమును వ్రాసియున్నాఁడు. సంస్కృతమున విద్యానాథునికవిత్వ మెంతశ్లాఘాపాత్రమో ఆంధ్రమున నీతనికవిత్వము నంతశ్లాఘింపఁదగిన దని చెప్పుట కావంతయు సందియములేదు. వసుచరిత్రము లోనగు గ్రంథములు వ్రాసినరామరాజభూషణుఁడే యీమూర్తికవి యని కొందఱును, కాదని కొందఱును వాదింతురు. నిష్పక్షపాతబుద్ధితోఁ బరిశీలింప వీ రిరువురకవిత్వ మేకరీతిగనే యున్నదని తోఁచెడిని. వీరిచరిత్రవిషయ మిచ్చట పెంచి వ్రాయఁబూనుకొనము. ఆవిషయమును నిర్ణయించు గ్రంథములు వేఱు. మాపని యదిగాదు. గ్రంథమును గుఱించిమాత్రము వ్రాయుటపని మాదైయున్నది. ఇప్పుడిది చేయఁబూని శాఖాచంక్రమణముగాఁ గవికాలము మొదలగు వానిని నిర్ణయింపఁబోవుట "నీవీబంధనవేళాయాం వస్త్రమూల్యపరీక్షణమ్" అను న్యాయము ననుసరించినట్లె యగును. కాఁబట్టి చరిత్రగ్రంథకర్తల కాభాగమును వదలితిమి.

ఇమ్మహాకవి కవిత్వ మనుపమానమై, యమృతముంబోలి కవిబుధజీవనాధారమై, హృదయంగమమై చెన్నారుచున్నది. నిఘంటువులఁ జెంత నునిచికొని యొక్కొక్క పదమునే యేర్చికూర్చినకవిత్వము వలెఁగాక యీతని కవితాధార దివిజగంగాప్రవాహముంబోలి యనివార్యవిజృంభణము గలదియై పెంపొందుచున్నది.

భారత భాగవత రామాయణాదులు చరిత్రముతో సంబంధించినగ్రంథములు. అట్టి గ్రంథములయందుఁ గవి పలుపోకలం బోవచ్చును. ఈగ్రంథ మట్టిదికాదు. అలంకారశాస్త్రము గావున స్వేచ్ఛగా స్వకపోలకల్పనలఁ జేర్చుట కవకాశ మీయదు. అట్లయ్యును గ్రంథమును రసవంతముగను, మృదుపదసంఘటితముగను జెప్పి తనకవితామహిమను జూపియున్నాఁడు. కవియే తనకవితామహిమను గూర్చి యిట్లు వ్రాసికొనియున్నాఁడు.

సీ. "బాణవేగంబును భవభూతిసుకుమారతయు మాఘుశైత్యంబు దండిసమత
యలమయూరుసువర్ణకలన చోరునియర్థసంగ్రహమ్ము మురారిశయ్యానేర్పు
సోమప్రసాదంబు సోమయాజులనియమంబు భాస్కరునిసన్మార్గఘటన
శ్రీనాథునిప్రసిద్ధధారాశుద్ధి యమరేశ్వరునిసహస్రముఖసృష్టి
తే. నీక కల దటుగాన ననేకవదన, సదనసంచారఖేదంబు సడలువఱచి
భారతీదేవి నీజిహ్వఁ బాదుకొనియె, మూర్తికవిచంద్ర విఖ్యాతకీర్తిసాంద్ర."

ఇది యతిశయోక్తి యని తలంపరాదు. చెప్పినట్లు చేయుట సామాన్యముగ నందఱకు నలవిగానిపనియే కాని యీతఁ డట్లుచేయఁజాలినవాఁ డని సులభముగఁ దోఁచును.

అప్పకవీయాది లక్షణగ్రంథము లొప్పని రేఫద్వయమైత్రి, యిత్వసంధులు మొదలగువానిని అచ్చటచ్చట నీకవి యుపయోగించి యున్నాఁడు.

రేఫద్వయమైత్రికి.

"వేఱువివరింప నేల బంగారమునకుఁ, జటులసౌరభ్యలహరి యబ్బుటయ కాద."

శా. "శ్రీరంగప్రభులిమ్మహారి భుజకాంక్షేయంబుచే నాజుల
న్వైరారాతులఁ ద్రుంప నాక్షితిపతుల్ వేవేగ మార్తాండునిం
దూఱందూఱఁ దదీయమండలసముద్భూతవ్రణశ్రేణికి
న్నీరంధ్రాపథమార్గభాతిఁ దగు నెంతేఁ దచ్చమూరేణువుల్."

ఇంక నీకవి కవితాశక్తినిగుఱించి కొంచెము వ్రాసెదము. ఈమూర్తికవికి నతిశయోక్తి క్రమాలంకారాదులు మంచినీళ్లప్రాయములు.

ఈ క్రిందియుదాహరణము లీవిషయమును దేటపఱచును.

క్రమాలంకారము.

సీ. "కమలాప్త కమలాప్త కమలాప్తసన్నిభుం డేవిభుండు రుచి ప్రభావ దయల
గోరాజగోరాజగోరాజసంకాశుఁ డేరాజు మతి భోగ గౌరవముల
హరిపుత్త్ర హరిపుత్త్ర హరిపుత్త్ర సదృశుఁడే ధన్యుండు జయరూప దానవిధుల
నాగారి నాగారి నాగారికల్పుఁడే మేటి ప్రాభవ వేగ పాటవముల
తే. నతఁడు మహిభారుఁ డవికారుఁ డనఘుఁ డేఘుఁ, డప్రమేయుఁ డజయ్యుఁ డతిప్రతాపుఁ
డప్రతీపుఁ డనేకలోకాభివంద్య, చరితుఁ డింపొందు వల్లభక్ష్మావరుండు."

అతిశయోక్తి.

ఉ. "భూనుతశౌర్యుఁ డోబన్నృపపుంగవుఁ డుగ్రరణోర్వి భీమబా
హానిశితాసిధార ననతాహితకోటియుదస్త్రహస్తము
ల్వాని హరింపఁ దద్గళితభూరిసమున్నతఖడ్గము ల్వర
స్థానము చేసిన ట్లమరు సారెకు వానికి నూర్ధ్వయాత్రకున్."

అద్భుతకల్పన.

సీ. "బలధూతధూళిచేఁ బాదిళ్ళు సమకట్టి యహితరక్తము కలయంపి చల్లి
నవయశోరుచివితానవితానములు గట్టి వివిధవాద్యధ్వను ల్వేలయఁ జేసి
విమతాస్థిపటలచూర్ణముల ముగ్గులు పెట్టి ద్విషపరంపరలకు విం దొనర్చి
దళితారికుంభిముక్తాఫలంబుల సేస చల్లి ప్రతాపాగ్ని సాక్షి గాఁగ
తే. మెఱయు నేరాజు విజయలక్ష్మీవివాహ, విదితసన్నాహుఁడైయతఁ డమరుగుండ
పిఱికికందయుం లేనిగభీరఘోర, రణజయోత్సాహి పాపమరామవిభుఁడు."

చ. "చకచక మించుసింగనృపచంద్రునిశాతకృపాణవల్లిలోఁ
బ్రకటవిరోధియూథరథభద్రగజాశ్వవరూథినీకదం
బకములు గానవచ్చు సులభప్రతిబింబితమూర్తులై మహా
జికలితసాధ్వసోదయముచే నసిగర్భముఁ జొచ్చెనో యనన్."

నిరుపమానశ్లేష.

సీ. "ఖరదూషణాఖర్వగర్వనిర్వాపణం బాజి నెవ్వానిసాయకనికాయ
మధికతారావరాహంకారవారణోజ్జ్వల మెవ్వనియశోవిమలశోభ
వివిధారికామినీవిఘటనాటోప మేయవనీశురోషారుణాక్షరేఖ
పౌలస్త్యనిరసనప్రౌఢిమాంకితం బీరాజుచారిత్రచారుభూతి
తే. యతఁడు కలియుగనవ్యరామావతార, చారుతాసార్థనామప్రచారుఁ డగుచు
వెలయు బ్రహ్మాండపేటికావితతకీర్తి, ధనుఁడు శ్రీరంగవిభురామధరణిధవుఁడు."

అనన్యసాధ్యమగుశైలి.

సీ. "వనజారికళలచేఁ దనివి నొందించిన సిలఖేచరుఁడు ప్రాణమిత్త్రు నసిన
వనదంబు తనదుజీవన మెల్ల నొసఁగిన నెమ్మేను శిబికోటికో మ్మటన్న
నీగిమా నేసొమ్ము లిచ్చిన సురమణి మి న్నంది తలఁపులో మెలఁగుచున్నఁ
చేరి పాదము బలి శిరసావహించినఁ బాథోధి దాసంత భంగపడిన

తే. వారి కెవ్వారిఁ గా దని వసుధ నార, నిక్కముగఁ గీర్తికామిని నీకుఁ దక్కె.
నీదువైదగ్ధ్యగుణము వర్ణింపఁదరమె, నరసుతాటోప తోరగంటినరసభూప."

ఇట్లు చూపఁబూనిన గ్రంథమంతయుం వ్రాయున ట్లగును. కావున స్థాలీపులాకన్యాయము ననుసరించి కొన్ని చూపితిమి.

జటప్రోలు సంస్థానములోని యాస్థాన పండితు లగు బ్రహ్మశ్రీ వెల్లాల సదాశివశాస్త్రులవా రిందలి మూఁడవయాశ్వాసమునకు బాగుగా విమర్శించి విశేషములు పెక్కు చేర్చి విపులముగా వ్యాఖ్యానము వ్రాసియున్నారు. అం దచ్చటచ్చట లక్షణపద్యములలోని లోపములఁ గనిపట్టి సవరణలు చేసియున్నారు. ఆ సవరణ లిందు దిగువనఁ బొందు పఱుపఁబడియున్నవి. వారి సవరణలను మే మిం దుపయోగించుకొన్నందులకు, ఆంధ్రభాషాప్రపంచమున కావ్యాఖ్యానముచే శ్రీశాస్త్రులవారు గావించిన మహోపకారమునకును వారి కనేకవందనము లొనరించుచున్నారము.

మొదటికూర్పునందుఁ బ్రమాదవశంబునఁ బడిన తప్పులు దిద్ది యీకూర్పున నీగ్రంథరత్నమును నలంకరించితిమి. ఇం దేమేని పొరపాటు లుండవచ్చును. వాని నిట మీఁద ముద్రించునపుడు సవరించుకొందు మని సరసమతులకు విన్నవించుచున్నాము.

నిందతు నందతు వా స న్నసూయు రనసూయు రత్ర కిం తేన,
యత్స్వాత్మనిగమనాయైవేదం మమ తు పాథేయమ్.

చెన్నపురి.
13-5-13

ఇట్లు,
వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

శ్రీరస్తు.

నరసభూపాలీయము

కావ్యాలంకార సంగ్రహము.

గ్రంథాదికృత్యములు.

శ్రీ లీలావతి దా నురోమణిసభా సింహాసనత్కౌస్తుభా
వేలాభ్రాప్రతిబింబితాంగి యయిన న్వే లోక్యతం దాల్చినాఁ
డౌలే యంచుఁ దలంచునో యన యమందానందుఁ డై లక్ష్మి నె
వ్వేళం గౌఁగిటఁ జేర్చుశౌరి నరసోర్వీనాథునిం బ్రోచుతన్. 1

సీ. ఏలేమ కడలిరాచూలి యై తెలిగించుఁ గలితవళీతరంగములరంగు
ఏమానినీరత్న మిందుసోదరి యౌటఁ బ్రకటించు మొగముపోలికతెఱంగు
ఏతన్వి కందర్పుమాత యై తెలిగించుఁ గరగృహీతాంభోజకాండకలన
ఏసాధ్వి దనుజారియిల్లాలవుటఁ దెల్పు నలిననీలాబ్జభిన్నయనగను
తే. యట్టిశ్రీదేవి సుకవివాగమృతదంబు, నఖిలభువనోన్నతము నైనయాబలేంద్ర
నరసవిభుమందిరం బాత్మశరణమనుచు, నుండియేకాలమును బాయకుండుఁగాత. 2

చ. పలుకులకొమ్మ నెమ్మొగముఁ బార్వణచంద్రునిఁ గాఁ దలంచి యుం
జ్జ్వలనిశభద్రపీఠజలజంబు నిమీలిత మౌనొ యంచు నే
ర్పలవడ భారతీపతి నాత్మముఖంబులలోన దాల్చుచుం
జెలఁగువిధాత యౌబళనృసింహున కిచ్చుఁ జిరాయురున్నతుల్. 3

సీ. ఒకటి యక్షరవిలాసోల్లాసమున మించ నొకటి తాళప్రౌఢి నుల్లసిల్ల
నొక్కటి నారికేళోన్నతిఁ దాల్ప నొక్కటి గోస్తనీగుచ్ఛకలనఁ దనర
నొకటి సువృత్తభావోన్నతి మెండ నొక్కటి వల్లకీతుంబికలనఁ జెలఁగ
నొకటి భారవిశేషయుక్తిఁ బెంపొంద నొక్కటి గిరీశమతానుకారి గాఁగ
తే. నసమసాహిత్యసంగీతరసము లసెను, గుబ్బపాలిండ్లు దాల్చుపల్కులవెలంది
నరసగుణహారు నోబయనరసధీరు, నవ్యకృతినాయకునిఁ గా నొనర్చుఁగాత. 4

శా. గంగం దాల్చితి వుత్తమాంగమునన న్గైకోలు గావించి త
ద్ధాంగీకారమునం బురంధ్రి నిను వామాంగంబునం దాల్చనే

శృంగారోన్నతిఁ జూడు మంచు గిరిజ స్స్వర్ణాపగాలింబిత
స్వాంగానందితఁ జేయుశంభుఁడు నృసింహాధీశ్వరుం బ్రోచుతన్. 5

ఉ. అరుదుగ వామభాగలలనాకలనాచలనాత్ముఁ డైనయా
హరు గుఱుఁ గాంచి తానును దదాకృతి యాగతి నేకదంతుఁడై
కరికరిణీగుణాంబులు మొగంబునఁ దాల్చి జగంబు లేలునాం
తరకరుణాసనాథు గణనాథు మరుద్గణనాథుఁ గొల్చెదన్. 6

సీ. తనయాస్యగహ్వరంబునకు ఖద్యోతజృంభణము ఖద్యోతజృంభణము గాఁగ
దనకరాంభోజాతమున కలగంధమాదన మొకగంధమాదనము గాఁగఁ
దనశౌర్యవార్ధ్యకమునకు మైరావణస్ఫురణ మైరావణస్ఫురణ గాఁగఁ
దనవాలదంభోళి కెనయౌకర్బురగోత్ర గరిమ కర్బురగోత్రగరిమ గాఁగ
తే. వఱలు రామానుజన్మజీవప్రదాన, ధుర్యపర్యాయధాత మేదురవిరోధి
బలపయోధివిలంఘనప్రబలశక్తి, యాంజయ నృసింహభూభర్త కొసఁగుఁగాత. 7

సీ. ఎవ్వాఁడు మొదలఁ దా నిలకు భారతి డించెఁ దగ భగీరథుఁ డభ్రతటినిఁ బోలె
భ్రమరకీటన్యాయభాతి నేకవిరాజు వాగ్దేవి దాన యై వన్నె కెక్కె-
వరవృత్తములు మాని వాణి యెవ్వానికై వలచి నానాశ్లేషములకుఁ జిక్కె-
నెవ్వానివాఙ్మాత్ర మినురి ధాత్రికిఁ దెచ్చి పేర్మితోఁ గరము లర్పించుకొనియె
తే. నట్టిమహిమాధికులఁ గొల్చి యఖిలమునివ
చోనుపమశక్తిభృతపురాణార్థవితతు
లనుఁగుఁదెనుఁగునభవ్యదివ్యాంజనమునఁ
గనుఁగొనఁగఁ జేయునాంధ్రసత్కవులఁ దలఁచి. 8

సీ. ఏమహాత్ములు గల్గ భూమీశసభలలోఁ గవులకు నధికవిఖ్యాతి గల్గె
నేకృతార్థులు గల్గ నెల్లపామరులకు గణన మీరుప్రబంధకములు గల్గె
నేవాఙ్నిధులు గల్గ నిరవొందురసికుల కమితలీలావినోదములు గల్గె
నేప్రవీణులు గల్గ నిల నలంకృతికృతోద్యములకు దోషలక్ష్యములు గల్గె
తే. నేవరేణ్యులు బుధవచోహేలిచకిత, విసరదపశబ్దభరణలాలసముఖాబ్జు
లట్టినిఖిలాంప్రకాండధీరాత్ములయిన, సకలకవిపూర్వవాలకు నంజలి యొనర్తు. 9

వ. ఇవ్విధంబునఁ బ్రారిప్సితగ్రంథనిర్విఘ్న పరిసమాప్తిసంప్రదాయావిచ్ఛేదలక్షణ
నిబంధనంబు గా నిఖిలాభీష్టదేవతానమస్కరణంబును, సుకవిబహూకరణంబును,
కుకవినిరాకరణంబును గావించి, యుదంచితవిరించిసంచితప్రపంచచరదఖంగ
బుధపుంగవహృదయాంగణంబును, గంభీరరసనముజ్జృంభితకవితాంభోధితరణకరణ
ప్రగుణోపకరణపరిణతతరణిప్రకాండంబు, నశేషగుణదోషవిశేషదుర్వారనీరక్షీర

వివేచనోచితప్రశంసితహంసాయమానప్రతిభానలాభంబు నగునొక్కప్రబంధంబు నివర్తింపఁ బూనియున్నసమయంబున. 10

సీ. లలితాకలంకకళాకలాపంబున నేరాజు రేరాజు నేవగించి
భూభారధరణలీలాభిముఖ్యంబున నేమేటి తామేటి నెగ్గులాడుఁ
జతురభాషామణీషావిశేషావాప్తి నేభోగి యాభోగి నీసడించు
శరణాగతగణాలిభరణాధికగుణాప్తి నేశౌరి యాశౌరి నేపు సూపు

తే. నతఁడు రిపురాడఖర్వగర్వాంధకార, గంధనిర్గంధనాంభోజబంధుబంధు
బంధురావార్యశౌర్యధురంధరుండు, సరసగుణహారుఁ డోబయనరసఘనుఁడు. 11

వ. వెండియుం బ్రచండభుజాదండతాండవమండలాగ్ర ఖండితారాతిమండలుండును నఖండనవఖండపృథ్వీమండలధురాధరణపరాభూతఖండపరశుకుండలుండును నజాండకరండపిచండిలయశఃపూరకర్పూరహారుండును సరస్వతీమనోభండారచార్యకారుండును సమరసమయసముజ్జృంభితజంభారిదోస్స్తంభసముత్తంభితదంభోళిధారావిదారితమహాభీలశైలాళివిశాలరవకోలాహలలీలావహనిశాసమారంభసుభగంభావుకగంభీరవిజయభేరీభయంకరభాంకారసంకరసముట్టంకితదిక్తటంకుండును నతిక్షుద్రతరసురక్షోభకరసుదోస్తరక్షోన్నతరక్షోవరక్షోవిక్షోదవిచక్షణాక్షీణనృహర్యక్షరూక్షవీక్షణీభవదాశుశుక్షణిక్షణసముత్క్షిప్తకీలాకరాళావిచ్ఛిన్నాచ్ఛచ్ఛాయాచ్ఛటాపటిమఘటనచటులప్రతాపవైభవుండును నుభయరగండగండభేరుండాదిబిరుదామందసందీపితప్రాభవుండును నసాధారణమేధావిదారితవేదోమేధోపబోధనిర్నిరోధమధురమధురసావధీరణసమగ్రవాగ్గ్రథనవదనసుధీజనగృహద్వారనిస్సిద్రభద్రవారణఘటావికటకటకటాహాకటపతదనూనదానాంభోఝరీపరిమళపరిలబ్ధిలుబ్ధలబ్ధామోదమధురభృంగీతరంగితభంగీప్రసంగతప్రసంగాంగీకృతనిరంతరదిగంతరవిశ్రాంతవిశ్రాణనజయానకుండును గుళికసుతతులజలధిజైవాతృకుండును నానావిధఖానాధికసేనాంబునిధానానుపమానాహవమానామితామోఘవైఖరీపరీతబిరిదసపాదసప్తాంగహారుండును భోజరాజవంశసంభవుండును లక్కాంబాగర్భపావనుండును బరమభాగవతసంభావనుండును నోబభూపాలపుత్త్రవరుండును గడిమర్గస్థాపనాచార్యుండును సత్యహరిశ్చంద్రుండును నగునృసింహక్షితీంద్రుం డొక్కనాఁడు రుచిరరుచిశుభతారానేపదూషితోపర్బుధులు బుధులు సరస్వతీప్రవాహసంతతవిహారమాణమహాకవులు కవులజిహ్వాజిహ్వారంగనృత్యదుత్తుంగగైర్వాణవాణీప్రాకృతశౌరసేన్యపభ్రంశపైశాచికామాగధులు మాగధులు నటనజితమహానటులు వరయౌవనసౌందర్యవనతులు నతులు నయవినయసౌజన్యులు రాజన్యులవధీరితసురరాజమంత్రులు మంత్రులు ప్రబలబలోద్భటులు భటులు పురోహి

తులు హితులు పౌరాణికులు వైణికులు గాయకులు గణికులు నాదిగాఁ గలనిఖిల
నియోగిజనంబులు బలసి కొలువ మణిమయాస్థానమధ్యభద్రాసనంబున సుధర్మాసీనుం
డగుశునాసీరుచందంబున నందంబుగాఁ గొలువుండి యప్పుడు. 12

సీ. శతలేఖనీపద్యసంధానధౌరేయుఁ ఘటికాశతగ్రంథకరణధుర్యు
నాశుప్రబంధబంధాభిజ్ఞు నోష్ఠ్యనిరోష్ఠ్యజ్ఞు నచలజిహ్వోక్తినిపుణుఁ
దత్సమభాషావితానజ్ఞు బహుపద్యసాధిత వ్యస్తాక్షరీధురీణు
నేకసంధోచితశ్లోకభాషాకృత్య చతురునోష్ఠ్యనిరోష్ఠ్యసంకరజ్ఞు
తే. నమితయమకాశుధీప్రబంధాంకసింగ, రాజసుతతిమ్మరాజపుత్త్రప్రసిద్ధ
సరసవేంకటరాయభూషణసుపుత్త్రు, నను బుధవిధేయుఁ శుభమూర్తినామధేయు.

క. కనుఁగొని దయామరందము, కనుఁదమ్ములఁ గ్రమ్మ నుచితగౌరవలీలా
ఘనతరగభీరభాషల ననియె, న్నరసింహుఁ డభినవానందముతోన్. 14

సీ. బాణవేగంబును భవభూతిసుకుమారతయుఁ మాఘుశైత్యంబు దండిసమత
యలమయూరుసువర్ణకలన చోరునియర్థసంగ్రహమ్ము మురారిశయ్య నేర్పు
సోముప్రసాదంబు సోమయాజుల నియమంబు భాస్కరునిసన్మార్గఘటన
శ్రీనాథునిపదప్రసిద్ధధారాశుద్ధి యమరేశ్వరునిసహస్రముఖదృష్టి
తే. నీకకలవటుగాన ననేకవదన, సదనసంచారఖేదంబు సడలుపఱిచి
భారతీదేవి నీజిహ్వఁ బాదుకొనియె, మూర్తికవిచంద్ర విఖ్యాతకీర్తిసాంద్ర. 15

ఉ. కావున నీయుదగ్రమతిగౌరవయోగ్యనిరూపణంబుగా
నీ వొనరింపఁ బూనినయనేకమహాకవివాఙ్మయోపకా
రావహమైనకావ్యము మదంకితమై వెలయంగఁ జేయుము
ర్వీవలయప్రసిద్ధబుధవిస్మయదానధురంధరంబుగన్. 16

వ. అని బహుమానంబుగాఁ గర్పూరతాంబూలజాంబూనదాంబరాభరణచ్ఛత్త్రచామ
రాందోళికాచతురంతయానాగ్రహారాదిప్రదానంబుల బహూకరించుటయు నేను
నానందకందళితతరంగితాంతరంగుండనై. 17

సీ. నిజరూపమునకు వన్నియ దెచ్చు కేలొక్క బెళుకొందు ధ్వని హీరకళిక లమర
ఛాయాంతరాలత్యసహజతేజములైన లక్షణవైదూర్యలక్ష లలర
రతులతోఁ దులఁదూఁగు రమణీయరసవిశేషములను గారుత్మతములు మెఱయ
గురుసువర్ణగుణైకగుంభితస్థితిఁ దాల్చు నాయకనాయకోన్నతులు సెలఁగ
తే. నిల నలంకారనికరంబు లిరవుకొలిపి, కమలభవగేహినీపరిష్కరణకరణ
యోగ్యములుగా నొనర్చినభాగ్యనిధుల, భామహాదుల ననిశంబు ప్రస్తుతించి. 18

క. వారిప్రసాదమున నలం,కారము ధ్వని లక్షణాధికారరసాలం
కారము నొనర్తు నాంధ్రప, చోరచనచమత్క్రియాభిశోభితమతినై. 19

తే. అసదృశరసప్రధానశబ్దార్థములును, రీతులును వృత్తులును నలంకృతులు గుణము
లాది యగులక్షణంబుల నలరఁ గావ్య, సరణి యందు రలంకారసారవిదులు. 20

క. ఈకావ్యలక్షణంబు ల,నేకులు దొల్లింటిపెద్ద లేర్పఱిచిన సు
శ్లోకనృపచరితనుతి దీ, క్షాకలనయు నభినవాంధ్రకవితయు నగుటన్. 21

వ. ఏతత్ప్రబంధబంధురావ్యాజకావ్యాలాప లక్షణ కృతక్షణ ప్రసంగ సంగ్రహణ
నిర్వహణకృత్యంబుగ నిత్యంబు నత్యంతకృతావసరుండనై. 22

క. బంధురతరప్రబంధుల, బంధముల కనంతకీర్తిభాగ్యప్రదధౌ
రంధర్యగ్రంథిలము వ, సుంధర ననవద్యరమణసుగుణ స్తవముల్. 23

సీ. రామాయణాదికగ్రంథంబు లనవద్యనేతృవర్ణనల వన్నియకు నెక్కె
వైశేషికాదినానాశాస్త్రములు శివప్రతిపాదనమున సన్నుతి వహించె
సంధ్యాదిమంత్రము లశ్వదీశ్వరనామజపసాధనత నశ్వరము లయ్యెఁ
బలుకు లొండొంటికిఁ బ్రామిన్కులును బరబ్రహ్మగోచరములై ప్రణుతిఁ గాంచె
తే. ననినఁ గావ్యం బమేయనాయకవిశస్వ, రస్వరూపనిరూపణభ్రాజి యగుట
వేర వివరింప నేల బంగారమునకుఁ, జటులసౌరభ్యలహరి యబ్బుటయు కాదె. 24

శా. వేదంబుల్ నృపశాసనంబులు సుహృద్విజ్ఞాపనంబు ల్పురా
ణాదిగ్రంథము లంగనాజనవిలాసాలాపలీలాసమ
ప్రాదుర్భావము లౌర కావ్యములు కర్తవ్యోపదేశక్రియా
వాదప్రక్రియ లెన్నఁ గావ్యమహిమ ల్వర్ణింపఁగా శక్యమే. 25

మ. పరమజ్ఞానలతాలవాలము జగత్ప్రఖ్యాతవిఖ్యాతసా
గరచంద్రోదయ మిష్టసంఘటనరేఖా దివ్యధేనూత్తమం
బురుకార్పణ్యదశానిశాదినముఖం బుద్వేలనిర్వాణభ
వ్యరసాస్వాదరసాయనం బనినఁ గావ్యం బెన్న సామాన్యమే. 26

క. కావున నేవంవిధసుగు,ణావాసం బైన కావ్య మలరును నవర
త్నావేలహారవల్లిక, కైవడి ననవద్యనాయకభ్రాజితమై. 27

మ. అని యూహించి మదీయసంఘటితకావ్యాలంక్రియాసంగ్రహం
బనఘం బై వెలుఁగొందఁజేయ రవివంశాధీశ్వరుం డౌ నృసిం
హనృపాలాగ్రణికీర్తివర్ణనముచే సాకాంకవిక్రాంతపా
వనరూఁ గావున నందు నాయకమహావంశంబు వర్ణించెదన్. 28

నాయకవంశవర్ణనము.

సీ. శ్రీమించు పద్మినీభామామణికి నుండు నిరతసంసారవార్నిధికిఁ దరణి
త్రిజగతీసజ్జనశ్రేణికి మిత్త్రుండు బహుళతమోవనికి విభావసుండు
సమదయుం దేహదేహములకుఁ దపనుండు చతురాగమార్థసంతతికి సవిత
సకలచోరపరంపరకు సహస్రకరుండు వినతలోకవితానమునకు ద్యుమణి
తే. హరిహరవిరించిముఖదేవతానుభావ, ఘనతరస్వర్ణకారు లోకకూటియ కాఁగఁ
గరఁగి కూర్చినయపరంజికడ్డి యనఁగ, సూర్యుఁ డిరవొందుఁ దేజోనివార్యుఁ డగుచు. 29

క. అతనికి వైవస్వతమను, వతనికి నిక్ష్వాకునృపతి యతనికిఁ గుక్షి
క్షితిపతి యతఁడు వికుక్షిం, బ్రతాపఘనిఁ గనియె నతఁడు బాణునిఁ గనియెన్. 30

సీ. అనరణ్యుఁ డతనికాయనకుఁ బృథుఁ గాంచెఁ బృథుఁడు త్రిశంకుధాత్రీంద్రుఁ గనియె
నతనికి దుంధుమారాభిఖ్యుఁ డతనికి మాంధాత యతఁడు సుసంధిఁ గాంచె
నతనికి ధ్రువసంధి యతనికి భరతుఁ డాధన్యున కసితుఁ డాతనికి సగరుఁ
డతనికి నసమంజుఁ డతఁ డంశుమంతునిఁ గనియె దిలీపుఁ డాతనిసుపుత్త్రుఁ
తే. డతఁడు గాంచె భగీరథు నాత్మవంశ, పావనుని నాతనికిఁ గకుత్స్థావనీశుఁ
డతఁడు రఘుఁ గాంచెఁ గనియె నాక్షితితలైక,పతి సునాభాగు నతఁడు నాభాగుఁ గాంచె. 31

చ. అతనికి నంబరీషుఁ డయుతాయువు తత్సుతుఁ డవ్వసుంధరా
పతి గనియెన్ ఋతుపర్ణు నతండును సత్యకాము నా
తత బలుఁ గాంచె నాతఁడు సుదాసునిఁ గాంచెఁ దదీయుఁ డస్తకుం
డతనికి మూలకుం డతని కాశతసంఖ్యరథుండు వెండియున్. 32

క. ఘనుఁ డతఁ డైలబిలేంద్రునిఁ, గనియెం బృథుశర్మవిభునిఁ గనియె నతఁ డతం
డును విశ్వమహునిఁ గనియెం, గనియె న్ఖట్వాంగు నతఁడు గాంభీర్యనిధిన్. 33

సీ. భవ్యుఁ డాతఁడు దీర్ఘబాహునిఁ గనియె నాతఁడు గాంచె రఘువు నాతనికిఁ గలిగెఁ
బురుషాదుఁ డతనికిఁ బొడమెఁ గల్మాషపాదుఁడు తత్సుతుఁడు శంఖణుఁడు సుదర్శ
నుఁడు దత్తనూజుఁ డాతఁడు గాంచె నగ్నివర్ణమహీశు నతఁడు శీఘ్రగునిఁ బడసె
నతనికి మరుఁడు తదాత్మజుఁడు శుకుఁ డాతని కంబరీషుఁ డాతనికి నహుషుఁ
తే. డతనికి యయాతి నాభాగుఁ డతనికతని, కజుఁడు దశరథుఁ డతనికి నతనికొదవె
రామభద్రుఁడు తద్వంశరత్నమయ్యె, సొరిది గలిగెఁ గలికాలచోళవిభుఁడు. 34

సీ. ఏరాజురథపుష్పరాధనమున గంగాధరుతలమీఁది కొచు మాని
నేరాజు దిగ్వ్యాప్తహారార్పణంబున శశికాంతుకొదవ యున్న ఛేదు మాని

నేరాజురత్నోపహారానుభవభూతి రుద్రునెమ్ములదండరోఁత మాని
నేరాజు కాంచనాగారరచనకేళి భవునకు గిరు లెక్కపాటు మాని
తే. జలధి దేవేరిఁ గావేరి జనులు సూడ, కుండ నాచ్ఛాదన మొనర్చినాఁ డరుఁ మెఱయ
నుభయతటములం దరువట్టలుని చెనేన్ప, పాలుఁ డతఁ డొప్పఁ గలికాలచోళవిభుఁడు.

చ. అతఁడు మహాదిగంతవిజయం బొనరించి సురాద్రియాల ను
న్నతనిజమీనలాంఛన మొనర్చుటకై గిరిరాజుఁ ద్రిప్ప న
ప్రతిమతదీయదోర్యుగభరభ్రమితాచలశృంగసంగతా
మితజవరూఢి నేఁడును భ్రమించుఁ దదగ్రగతిన్ గ్రహావళుల్. 36

తే. శ్రీలఁ జెలువొందు నాకలికాలచోళ, కుంభినీనాథుకులమున సంభవించె
ఘనఖనిక్షోణి రత్నంబు గలుగురీతి, భోగసౌభాగ్యసురరాజు పోచిరాజు. 37

సీ. తనకీర్తికజరవాహిని యీడుగామికి నమ్మహానదితోడియమున సాక్షి
తనప్రతాపస్ఫూర్తి కినువేఁడి సరిగామి కతనిబింబము దూఱునరులు సాక్షి
తనధైర్యమహిమకుఁ గనకాద్రి ప్రతిగామి కచటఁ గాఁపున్నగోత్రారి సాక్షి
తనకాంతికి మృగాంకుఁ డెనగామి కతనితో సరిపొత్తు మనుకర్మసాక్షి సాక్షి
తే. గాఁగ విలసిల్లు ననుపమక్షాత్త్రధర్మ, పరత నృపపఙ్క్తి నతఁ డోజబంతి యనఁగ
రాజమృగరాజు వైభవరాజరాజు, ఘోరసౌందర్యరతిరాజు పోచిరాజు. 38

క. ఆపోచిరాజవంశసు, ధాపారావారమునకుఁ దారాపతియై
యే పొందుఁ దిరుమలక్షో, ణీపాలుఁ డనంతకీర్తినిత్యోజ్జ్వలుఁ డై. 39

సీ. రక్షించినాఁడు హిరణ్యధారావృష్టిఁ జతురార్థిసంఘాతచాతకముల
శిక్షించినాఁ డుగ్రకౌక్షేయకవిధారఁ బ్రతిపక్షగిరులపక్షగరిమ
వీక్షించినాఁడు సద్విభవావహావివాహసదనంబుఁ గదనంబు సరియకాఁగఁ
బ్రోక్షించినాఁడు సంపూర్ణదయాధారవిత్తతావదాతపాత్రులమీఁద
తే. నతఁడు రాజన్యమాత్రుఁడే యపరశిఖరి, చరమగహ్వరబంహిష్ఠజరఠతిమిర
పటలపాటనపటుమహాభాస్వరుండు, రాజకులహేళి తిరుమలరాయమౌళి. 40

క. ఆరాజశిఖామణికిన్, ధీరాత్ములు తనయు లైరి తిప్పవిభుఁడు గం
భీరరుణాంభోరాశి య, పారకృపామూర్తి వల్లభక్షితిపతియున్. 41

వ. అం దగ్రజుండు. 42

సీ. తనవిజయధ్వజమారుతములు వైరికిరీటఖచితసన్మణిదీపకళల మలుపఁ
దనకేళీముఖము లుద్ధతవిరోధిశిరోధిజలజశోణితరసాసవము లానఁ
దనతేజము లరాతిధరణీశమదవతీకబరికానిబిడాంధకార మడఁప
దనవాహినీశ్రాధి దర్పితప్రతికూలభూమిభృన్మదభేదమునఁ దలిర్ప

తే. సాటి మాంధాత యనఁ బొల్చె రసికలోక, సతతసంరక్షణాస్తోకజాగరూక
నవనవానందహృల్లగ్న నందగోప, బాలకుం డైనతిప్పభూపాలకుండు. 43

తే. అతఁడు రామప్రభుని బాచెమాంబయందు, నోబళేంద్రు నిలకాంబయందుఁ గనియె
జలజనయనుండు రుక్మిణీజాంబవతుల, యందుఁ బ్రద్యుమ్నసాంబుల నందినట్లు. 44

క. వారలలోన ధురంధరుఁ,డై రామనృపాలుఁ డమరు నమరపురంధ్రీ
చారుకరగ్రహలీలా, కారణదోరగ్రకుటిలకౌక్షేయకుఁడై. 45

చ. హరిభజనప్రవీణుఁ డగునాధరణీంద్రుఁడు దైచమాంబికం
బరిణయమై తనూభవులఁ బ్రాజ్ఞులఁ దిమ్మనృపాలు నోబభూ
వరు వరదేంద్రుఁ దిప్పమహివల్లభుఁ బాచెమరాజు వేంకటే
శ్వరు నిలఁ జక్రవర్తి సదృశప్రథితాత్ములఁ గాంచె నార్వురన్. 46

చ. అరయఁగ నమ్మహీవరుల కగ్రజుఁ డైతగు తిమ్మరాజు ని
ర్భరతరధాటికాతురగపాటనమూర్ఛిత యౌ ధరాతలో
దరికి నిరామయౌషధవిధానము నిర్జరవైద్య వేఁడఁగా
నెగెడులీల సద్భుతసమగ్రరజోవ్రజ మేఁగు నింగికిన్. 47

క. ధర నతఁడు రామనృపసో, దరి యగుకొండాంబయందుఁ దనయునిఁ గాంచెన్
నరనుతు నెరవేంకటవిభు, హరిసిరియం దతనుఁ గన్నయాకృతి దోఁపన్. 48

సీ. మిత్రగేహములనమిత్రగేహమ్ములఁ గనకసంఘాత మేఘనుఁడు నిల్పె
ధర్మాగమమున సద్ధర్మాగమమున నిర్భరగుణారోప మేరాజొనర్చె
విగ్రహంబున భీమవిగ్రహంబున మహావిషమాంబకత్వ మేవిభుఁడుఁ దాల్చెఁ
గృతులయందు నిఖిలాకృతులయందును రాగభరితవీక్షణ మేనృపాలుఁ డునిచె
తే. జగతి నారాజు కువలయోత్సవ మొనర్చు, రాజు గావున నటు స్వీయరక్షచేతఁ
గోరి యన్వర్థ మగుచంద్రగుప్తిదుర్గ, మతఁడు విలసిల్లు వేంకటక్షితివరుండు. 49

తే. అతఁడు తిమ్మాంబయందుఁ దిమ్మావనీశుఁ జిన్నతిమ్మప్రభునిఁ గాంచె సీతయందు
రవికులోద్ధారకుం డైనరాఘవుండు, గరిమఁ గుశలవవీరులఁ గన్నకరణి. 50

క. ఈసంతతిఁ దగు తిమ్మ, క్ష్మానుత్రామునకుఁ గూర్మి సహజన్ముఁ డనన్
భాసిల్లు నోబనృపతి కు, నాసీరమహీజవితరణగుణాస్పదుఁ డై. 51

చ. సరసకవిప్రసూనభుజశాఖలఁ జెంది వచోమరందమా
ధురిఁ జెలు వొంది కీర్తి యనుతోరపువాసనఁ బొంది సొంపునం
బరఁగుదళంబులం బ్రబలి పండితకీరపరంపరాఫల
స్ఫురణ నెసంగు నోబనృపపుంగవుఁ డాశ్రితపారిజాత మై. 52

ఉ. భూనుతశౌర్యుఁడోబనృపపుంగవుఁ డుగ్రరణోర్వి భీమబా
హానిశితాసిధార ననతాహితకోటియుదస్తహస్తము
ల్వాని హరింపఁ దద్గళితభూరిసమున్నతఖడ్గము ల్వర
స్థానము చేసిన ట్లమరు సారెకు వారికి నూర్ధ్వయాత్రకున్. 53

క. అతఁ డోబళాంబయందఁ ద, ప్రతిముని నోబళనృపాలు రామమహీశున్
క్షితిఁ గాంచె విద్యయం ద,ద్భుతధీనిధి వినయబోధములఁగాంచుగతిన్. 54

క. తదనుజుఁడు వరదభూపతి, సుదతీమకరాంకుఁ డమరు సురపురవనితా
విదితవరదానచాతురి, గదిసినయూర్తీయనామకము సార్థముగన్. 55

వ. తత్క్రమంబున. 56

సీ. అవనినభోంతరం బాస్యరంధ్రము గాఁగ ఘనపంక్తి మోముపైకప్పు గాఁగ
హిమశైలవింధ్యశైలములు కొమ్ములుగాఁగఁ బూర్ణచంద్రుండు మూఁపురముగాఁగ
శరధులు నాలుగు గొరిజపట్టులు గాఁగ నైలింపనది గంగడోలు గాఁగ
వాసుకి యూఖీలవాలదండము గాఁగఁ దారకల్ కింకిణీతతులు గాఁగ
తే. గరిమఁ జెన్నొందు బసవశంకరమహాంక, మాజి నేరాజశేఖరుం డావహించె
నతఁడు నిలువెల్లమగఁటిమి యనఁగఁ బఱఁగు, రామవిభుతిప్పశౌరి నిర్వాతిశౌరి. 57

సీ. ఖలధూతధూళిచేఁ బాదిల్లి సమకట్టి యహితరక్తము కలయంపి చల్లి
నవయశోరుచివితానవితానములు గట్టి వివిధవాద్యధ్వను ల్వెలయఁ జేసి
విమతాస్థిపటలచూర్ణముల ముగ్గులు పెట్టి ద్విజపరంపరలకు విం దొనర్చి
దళితారికుంభిముక్తాఫలంబులసేస చల్లి ప్రతాపాగ్నిసాక్షి గాఁగ
తే. మెఱయు నేరాజు విజయలక్ష్మీవివాహ, విదితసన్నాహుఁడై యతఁ డదురుగుండె
పిఱికికండయుం లేనిగభీరఘోర, రణజయోత్సాహి పానెమరామవిభుఁడు. 58

చ. అతనిసహోదరుండు చతురంబుధివేష్టితభూధురంధరుం
డతులితశౌర్యభీకరభుజాగ్రుఁడు వేంకటరాజు వొల్చు నా
క్షితిపతి దానవాసనల ఖేచరశాఖఁ దిరస్కరింపఁగా
వితతతదీయదుర్యశము విస్ఫుట మా నలిమండలాకృతిన్. 59

క. ఈవంశకర్త యగుతి, ప్పావనిపాలునకుఁ గూర్మియనుజన్ముఁడు దా
నై వెలయుం న్వల్లభధా,త్రీవల్లభుఁ డఖిలరాజతేజోనిధియై. 60

సీ. కమలాప్త కమలాప్త కమలాప్తసన్నిభుం డేవిభుండు రుచి ప్రభావ దయల
గోరాజ గోరాజ గోరాజసంకాశుఁ డేరాజు మతి భోగ గౌరవముల
హరిపుత్త్ర హరిపుత్త్ర హరిపుత్త్రసదృశుఁ డేధన్యుఁడు జయరూప దానవిధుల
నాగారి నాగారి నాగారికల్పుఁ డే మేటి ప్రాభవ వేగ పాటవముల

తే. నతఁడుసువిచారుఁడవికారుఁడనఘుఁడలఘుఁ, డప్రమేయుఁడజయ్యుఁడతిప్రతాపు
డప్రతీపుఁ డనేకలోకాభినంద్య, చరితుఁ డింపొందు వల్లభక్ష్మావరుండు. 61

ఉ. వల్లభరాజశౌర్యగుణవైభవ మెన్న విచిత్రమమ్మహీ
వల్లభువైరిరాజి వనవాటికనుండి నిజాంబుజాస్య త
న్వల్లభ యంచుఁ బిల్వఁగ నవార్యతదుజ్జ్వలనామసంస్మృతిం
బెల్లు వడంకుఁ గాంతపయిఁ బ్రేమము గొంత నెపంబుసేయుచున్. 62

క. అతులప్రతాపుఁ డా భూ,పతి ప్రోల్లే వేరియందుఁ బ్రబలునిఁ దిమ్మ
క్షితిపాలునిఁ గాంచెం బశు,పతి పార్వతియందు గుహునిఁ బడసినభంగిన్. 63

సీ. భోగి మట్టినవానిఁ భోగిజుట్టినవాని భోగిఁ బట్టినవానిఁ బోలనేర్చుఁ
దమ్మిఁ దాల్చినవానిఁ దమ్మి దొల్చినవానిఁ దమ్మి మొల్చినవానిఁ దారసించు
మృగమునుంచినవాని మృగముఁ ద్రుంచినవాని మృగముఁ బొంచినవానిమీఱజాలుఁ
గొండ నెక్కినవానిఁ గొండఁ జెక్కినవానిఁ గొండఁ గ్రుక్కినవానిఁ గొదవసేయుఁ

తే. భోగభూతిజవప్రభాబాహుశక్తి, మతికళాశౌర్యసత్యశుంభత్ప్రభావ
భోగగాంభీర్యగుణములఁ బుడమి నేఁడు, పాలకులు సాటి యీతిమ్మపార్థివునకు. 64

తే. ఆతఁడుగంగాంబయందు బాలావనీంద్ర, మూర్తిఁ ను సింగవిభుఁ గాంచెఁ గీర్తినిధుల
నత్రి యనసూయయందు మున్నబ్జగర్భ, కమలనాభ పద్ములఁ గన్నయట్లు. 65

ఉ. వారిలో గభీరగుణవారిధి వాసికిఁ బంక్తిలో సుధా
వార్ధి వోలె భూమిధనవర్గములో నవకాంత్ర వోలె దో
స్సారము ధీరముం దెగువ సత్యము శౌచము సద్విచార మా
చారము గల్గి పొల్చె బుధసన్నుతుఁ డా బలిరాజు ధన్యుఁడై. 66

సీ. అప్పుపాలైనయబ్భ్రాబ్జంబు రుచి యెంత మాటమోచినయంచలేట యెంత
నీళ్లు మోచినభవానీభర్తకలి యెంత బిలము దూఱినశేషుబలిమి యెంత
తమ్ములో బోరుకారేరుకళ యెంత తృణమైనకరపుంజదీప్తి యెంత
పంక్తిగిలించుకల్పకశాఖవిళ మెంత విరిసినమల్లెపీక యెంత

తే. యనుచుఁ దనకీర్తి ధవళాబ్జహంసమదన, మానసరభోగివిధుశరామర్త్యవిటపి
వికచవిచికిలమాలికావితతిఁ దెగడ, వసుధఁ జొంచు నోబభూవల్లభుండు. 67

సీ. ఇతనివైరులు వనప్రతతిలోఁ గాఁపుండ నస్వర్థమైయె ధాత్రి యవని యయ్యె
నితఁ డంతరీపంబు లేలఁ దద్ద్రావమున్నిద్రుఁడై జలధి సముద్రుఁ డయ్యె
నితనియాలము మాచి యెల్లవేల్పులు నిమేషము మాన ననిమేష సంజ్ఞఁ గనిరి
యితనిసేనాధూళి హిమసేనుఫలు గప్ప గౌరీశుఁ డపు డంధకారి యయ్యె

తే. వితనికరుణాంబురాశిసంభృతతరంగ, సంగతం బైనమనమున సంచరించి
శౌరి నారాయణుం డయ్యె జగతి ననుచు, సుకవులు నుతింతు రౌబళక్షోణివిభుని.

వ. తత్క్రమంబున. 69

సీ. చతురాననాధికశ్రుతిహితశీలుఁ డై విబుధాన్నదానప్రవీణుఁ డగుచు
వసుమతీభారధూర్వహుఁ డై నృసింహతాభ్రాజి యై బలిశిరోరత్న మగుచు
నర్జునకరగర్వహారణసత్కీర్తి యై యతనుశాత్రవధర్మహారి యగుచుఁ
గామపాలాఖ్యుఁ డై గరిమసర్వజ్ఞుఁ డై నరవరోచిత మైనదత యొఱఁగి

తే. శౌరి బహురూపవిహరణశ్రమముఁ జెంద, లేక యన్నిగుణంబులు నేకమూర్తి
యందు నిరవొందఁ జేసినయట్లు వొల్చు, మూర్తినిర్జితరతిరాజు మూర్తిరాజు. 70

చ. చిరతరకీర్తిమూర్తినృపశేఖరుఁ డాహవదుర్మదారిభూ
వరులఁ గరాగ్రలోలకరవాలముఖమ్మున గ్రుచ్చి యెత్తుఁ ద
ద్వరవరణాభిలాషయుతవాసవలోకవిలాసినీపరం
పరలకు వీరు వల్లభులు పట్టుఁ డటంచు నొసంగుకైవడిన్. 71

సీ. గురువనీపకుల కాదర మొప్పఁ గొం దని యొసఁగియుఁ గొండని యొసఁగ కుండు
నమితలావణ్యలీలావాప్తి వే మారుఁ గినిసియుఁ వేమారుఁ గినియ కుండు
సత్కీర్తిచే సుధాకరదేవసరసుల నాడియుఁ బరసుల నాడ కుండు
నరులపై నిశితసాయకపంక్తి చేపట్టి విడిచియుఁ జేపట్టి విడువ కుండు

తే. ఫణిపతికి నైన భారతీపతికి నైనఁ, బశుపతికి నైన నలబృహస్పతికి నైన
నవని నవలీలఁ బొగడంగ నలవి గాని, చరితములఁ బొల్చు నాసింగజనవిభుండు. 72

చ. చకచకమించుసింగనృపచంద్రునిశాతకృపాణవల్లిలోఁ
బ్రకటవిరోధియూథరథభద్రగజాశ్వవరూథినీకదం
బకములు గాన వచ్చు సుభప్రతిబింబితమూర్తులై మహా
జికలితసాధ్వసోదయముచే నసిగర్భముఁ జొచ్చెనో యనన్. 73

తే. ఇట్లు సుగుణాభిరాము లై యొనయుమూర్తి,భూపుఁడు సింగక్షితీంద్రుఁడుఁ దను భజింప
చెలిమి భీమార్జునులు గొల్వ నింపుమీఱు,ధర్మసుతు మాడ్కిఁ దగు నోబధరణివిభుఁడు.

సీ. ఘనభుజాశౌర్యరాఘవుఁడు రాఘవదేవధరణీశుఁ డేరాజు తాతతాత
నరనుతుఁ డైనపిన్నమరాజు సౌజన్యధన్యుఁ డేరాజన్యు తాతతండ్రి
యమితవైభవుఁ డైనయార్వీటిబుక్కభూతలనాథుఁ డేరాజుతండ్రితండ్రి
యసమానదానవిద్యాధురంధరుఁ డగు రామరాజేంద్రుఁ డేరాజుతండ్రి

తే. యట్టిసోమాన్వయాబ్ధిశీతాంశుఁ డనఁగ, నమరు శ్రీరంగవిభుపుత్త్రియై చెలంగు
లక్కమాంబను వరియించె లలితశీల, నమ్మహాసాధ్వి సోదరు లధికయశులు. 75

క. కోనక్షితిపతి తిమ్మన, హోనాథుఁడు రామనృపతి యొఱతిమ్మధరా
జానియును వేంకటేంద్రుఁడు, భూనాయకతిలకు లగుచుఁ బొల్తురు ఘను లై. 76

వ. అం దగ్రజుండు. 77

సీ. లాటీకుచాభోగపాటీరపంకంబు చోటీముఖాబ్జకర్పూరకలన
గౌళీనవీనాంకపాళీమకూలంబు చోళీకుచాళీ ప్రసూనరాజి
యంగీముఖాభంగసంగీతవాణి కళింగీవిలాసకేళీమరాళి
భోజీకరస్వచ్ఛరాజీవకాంతి కాంభోజీమహాకీరముకురరేఖ

తే. కుంతలీకర్ణమౌక్తికకుండలప్ర, కాశ మెవ్వానియభినవాకాశదేశ
చంద్రికాయితసత్కీర్తిజాల మతఁడు, ప్రబలు శ్రీరంగవిభుకోనపార్థివుండు. 78

వ. తదనుజుండు. 79

శా. శ్రీరంగప్రభుతిమ్మశౌరిభుజకాఠిన్యంబుచే నాజుల
న్వైరారాతులఁ ద్రుంప నాక్షితిపతు ల్వేవేగ మార్తాండునిం
దూఱందూఱఁ దదీయమండలసముద్భూతవ్రణశ్రేణికి
న్నీరంధ్రప్రథమార్ణభాతిఁ దగు నెంతేఁ దచ్చమూరేణువుల్. 80

వ. తత్క్రమంబున. 81

సీ. ఖలు నతిద్రోహి సల్కయతిమ్ముని హరించి సకలకర్నాటదేశంబు నిలిపె
నతుని వర్ధితునిఁ దస్సుతునిఁ బట్టముఁ గట్టి కుటుకనమల్కన క్షోణి నిలిపెఁ
బవిలుఁడై రాచూరుముదిగల్లుగప్పంబు సేయఁ గాంచి సపాదసీమ నిలిపె
శరణన్నమల్క నిజాముని కభయం బొసంగి తదీయరాజ్యంబు నిలిపె

తే. నవని యంతయు రామరాజ్యంబు సేసెఁ
ఘనగుణంబులు కవికల్పితములు గాఁగ
నలవియె రచింప సత్కావ్యములను వెలయ
భూమి నొకరాజమాత్రుఁడే రామవిభుఁడు. 82

సీ. ఘనదానవాఖర్వగర్వనిర్వాపణం బాజి నెవ్వానిసాయకనికాయ
మధికతారావరాహంకారవారణోద్వేల మెవ్వనియశోవిమలశోభ
వివిధారికామినీఘుటసాటోప మేయవనీశుకోపారుణాక్షి రేఖ
పాలత్ర్యనిరవనప్రౌఢిమాంకితం బేరాజుచారిత్రచారుభూతి

తే. యతఁడు కలియుగనవ్యరామావతార, చారుతాసార్థనామప్రచారుఁ డగుచు
వెలయు బ్రహ్మాండపేటికావితతకీర్తి, ధనుఁడు శ్రీరంగవిభురామధరణిధవుఁడు. 83

సీ. తనభుజాదండకోదండ మఖండమై యనువేలశరవృష్టి నాచరింపఁ
దనహేతిశతకోటిఘనధారధళ్యమై ప్రతిపక్షబలభిదాపటిమఁ నెఱప
దననిగ్రహంబు సజ్జనమనోహరమై మంజుఘోషాశ్లేషమహిమఁ జెలఁగఁ
దనవైభవంబు సంతానసమగ్రమై సురభిసంభృతగుణస్ఫురణఁ జెంద
తే. రాజదేవేంద్రుఁ డితఁ డనఁ దేజరిల్లు, ననఘుచాళుక్యనారాయణాంకవివిధ
బిరుదమన్నెవిభాళాదిబిరుదశాలి, ప్రాభవోపేంద్రుఁ డెఱతిమ్మపార్థివుండు. 84

సీ. అసురారిరాణి నే నధివసించుట యెట్లు బహువిధాసురవంశభవులయందు
సురలోకధేనుసోదరి నేను నిలుచుటె ట్లకట గోఘాతపాతకులయందుఁ
ద్రైలోక్యమాత నేఁ దగిలి యుండుట యెట్లు త్రైలోక్యకంటకోద్ధతులయందు
దేవతారాధ్య నే చిరముగాఁ దగు టెట్లు కడు దేవతాద్రోహకరులయందు
తే. ననుచు యవనులఁ దెగడి తన్నాశ్రయించు, వాసామ్రాజ్యలక్ష్మి నవార్యుఁడు గొనియె
బాహావోగ్రబరీదసప్తాంగహరణుఁ, డతఁడు విలసిల్లు శ్రీవేంకటాద్రివిభుఁడు. 85

మ. ప్రతికూలావనిభృద్విభేదనకళాపారీణమై సంగర
క్షితిలో వేంకటరాజశేఖరునికౌక్షేయంబు కృష్ణాధిక
ద్యుతిఁ జెన్నొందఁ దదీయధారఁ బడి కా దోషాకరు ల్వ్యాపన
క్షితిపుల్ గాంచిరి నాకలోకవనితాశృంగారసాంగత్యముల్. 86

మ. బలధుర్యుం డగు వేంకటేంద్రునిమహాబాహాబలాటోప వి
హ్వలుఁడై మున్నతిధావనక్రియ సహాదాభిఖ్యుఁ డైనట్టిసు
దులఖానుం డిదె నేఁడుఁ గ్రమ్మఱ సహాదుం డయ్యెనా నర్మిం
దలఁ దత్పాపము దాల్చె భీమరథిపొంతం గాన నిర్యన్నలన్. 87

మ. స్థిరసంగ్రామజయాభిరాముఁ డగు నా శ్రీవేంకటక్ష్మావరుం
డరయ న్రాజశిఖావతంసుఁ డగుఁ దథ్యం బుర్విఁ గాకున్న నీ
ధరణీపాలకు లెల్ల మెచ్చఁగ సపాదక్షోణిభృత్ప్రాప్తిభా
సురదుర్గాధిపతిత్వవైభవభవస్ఫూర్తి న్విజృంభించునే. 88

క. ఈరాజమణులసోదరి, యై రాజిలు లక్కమాంబ యమృతాశనధా
త్రీరుహముల కైదింటికి, నారయఁ దోఁబుట్టు వగురమాంగనవగిదిన్. 89

సీ. ప్రతివచ్చునన్నపూర్ణాదేవి యైతన్ను మిడక సంయమి నలయింప కున్నఁ
బాటి సేయఁగ వచ్చు భాగీరథీ నథంబు ముట్టి పెక్కాఁగయై మఱియు కున్న

పరి వచ్చు భూకాంత సకలప్రజాభారధూర్వహత్వంబుఁ బూన కున్న
రూపింపవచ్చు నరుంధతి నేప్రొద్దుఁ దనయల్పభావంబు దాల్ప కున్న
తే. నిమ్మమాసాధ్వి కని జను లెల్లఁ బొగడ, నలరు నోబక్షితీశు నర్ధాంగలక్ష్మి
బాంధవావనధుర్యవైభవకదంబ, లలితసద్గుణనికురుంబ లక్కమాంబ. 90

క. పౌలోమికి నింద్రునకు మ,హాలలితాకృతి జయంతుఁ డాత్మజుఁ డైన
ట్లాలక్కమాంబ కోబన్నృ,పాలునకు నృసింహధరణిపతి జనియించెన్. 91

సీ. కాశ్యపి తా నాఁటఁ గశ్యపోద్భవుఁ డైనకాకోదరస్వామిఁ గలయఁ బెట్టు
ధాత్రి యా తనపయోధారచేఁ బెరిగినఁ గమఠకులాధీశుఁ గవయఁ బెట్టు
తగ ధేను వగువేళఁ దర్ణకం బగుధరాధరశిరోమణిఁ గూడఁ దలఁచు బెట్టు
తనక యావిర్భవించినపంచనామహాక్రోడంబుతోఁ గూడి యాడు బెట్టు
తే. తగవుగా దంచు ఫణికూర్మధరణిధరవ, రాదిభూదారములు మాని యవనికాంత
తనభుజాదండమున నుండ దనరుచుండు, సరసగుణహారి యోబయనరసశౌరి. 92

క. అతఁ డిల రామయతిమ్మ, క్షితిపతిసత్పుత్త్రుఁ డగుచుఁ జెలు వొందుగుణా
న్వితుఁ డగుతిరుమలధాత్రీ, పతితనయం దిరుమలాంబఁ బరిణయ మయ్యెన్. 93

సీ. పోలు పగు నేసాధ్విభుజవల్లి రుక్మిణీ సత్య యేగరితవాచావిశుద్ధి
జనకనందిని యేవిశాలాక్షిమతిరేఖ భద్ర యేమగువ శోభనవినీతి
యనసూయ యేకుటుంబిని దృష్టి సర్వమంగళ యేశుభాంగనలలితరీతి
ధృతి సుదక్షిణ యేపతివ్రత కరుణసంపత్కాంత యేయింతి భవ్యమూర్తి
తే. యట్టిగుణధన్య యై తనయాత్మ యెల్ల, నఖిలపతిదేవతాసంగ్రహం బనంగ
నలరు నరవీరవల్లి తిమ్మావనీంద్ర, శరధిమందారవల్లి యై తిరుమలాంబ. 94

తే. ఆమగువయందు నరసింహభూమివిభుఁడు, రసిక సారంగరాజు శ్రీరంగరాజుఁ
గనియె ననఘుని దేవకీకాంతయందు, ఘనుఁడు వసుదేవుఁ డచ్యుతుఁ గన్నపగిది. 95

క. అతఁ డుభయవంశపావనుఁ, డితఁ డని బాలార్కవిజయహేవాకవిభా
వితతియు నమందమంద,స్మితచంద్రాతపము దాల్చు శ్రీరంగనృపుఁ డై. 96

సీ. ఘనతఁ జేసాఁప నేర్చిన నాఁటనుండియు శత్రులమీఁదఁ జేఁ జాఁప నేర్చె
ననయంబు నడుగువెట్టిననాఁటనుండియు నరిశిరంబులమీఁద నడుగు వెట్టె
నవనీతము గ్రసించునాఁటనుండియు వైరికలయశోనవనీతములు గ్రసించె
నవపాంసుగతిఁ జెందునాఁటనుండియు ఖలాఖిలధాటీపాంసుకేళిఁ జెందె
తే. నిలువ నేర్చిననాటనుండియు విరోధి, నృపతిసేనాపతుల గెల్చి నిలువ నేర్చె
నరసవిభునిసిరంగభూనాథవిభుఁడు, ప్రబలె ప్రబలుచునున్నాఁడు ప్రబలగలఁడు.

వ. ఈకుమారనారాయణుం గాంచినరాజన్యపుంగవునకు. 98

క. ఏతాదృశగుణమణికిఁ, రాతలపరిపూర్ణకీర్తిరమణికి జలధి
వ్రాతవృతధరణిధరణున, మాతతనిజభుజభుజంగమగ్రామణికిన్. 99

క. ధన్యునకుఁ దరణికులమూ, ర్ధన్యునకు నిజప్రధానిరత్నవదాన్యం
మన్యున కరాతినృపవర్గన్యనిబంధనవిశేషశతమన్యునకున్. 100

క. అజరగజరజతరజనిక, రజతనుజమ్యుకుజపుటజీవిభుజగగజభు
గ్విజవిజయినిజయశోమయ, సుజనసుతధ్వజున కధికశోభానిధికిన్. 101

క. గండరగండని కభినవ, మండలికాఖండమన్నెమార్తాండునకున్
జండప్రతాపనిహితా, జాండునకున్ లోభిమన్నియరగండనికిన్. 102

క. లక్కాంబానందనునకు, దిక్కాంతాచికురనికరదీపితకుసుమ
ప్రక్కాంతదంతురయశో, ఫక్కానిధి కహితకరిఘటాభీమునకున్. 103

క. గాధేయగోత్రపవనదు, రాధేయున కఖిలసుకవిరాజకళాధా
రాధేయదానవిద్యా, రాధేయునకును ధరామరవిధేయునకున్. 104

క. గర్వితబరీదసేనా, సర్వస్వహరానివార్యశౌర్యునకు సమి
ద్దూర్వహసపాదభయదా, ఖర్వమహావిజయభేరికాభాంకృతికిన్. 105

క. పీనపమల్కాస్థాపన, మానితకరుణాప్రసంగమాంగళ్యునకున్
ధీనిధికి నృపపరిచరణ, ధ్యానవిధానావధానధౌరేయునకున్. 106

క. తొరగంటి దుర్గరాజ్య, స్థిరసింహాసననివాసదీక్షానిధికిన్
వరయంత్రమత్స్యభేదన, బిరుదోద్దండునకు గండభేరుండునకున్. 107

క. ప్రతిదినకనకవసంతా, గతకృతికాంతునకుఁ దురగరేవంతునకున్
గ్రతుపురనారాయణకృప, వితతప్రాకారఘటనవిఖ్యాతునకున్. 108

క. అరుణారుణకరుణారస, పరిణామసమగ్రనయనపద్మాభునకున్
శరణాగతభరణాపర, నరసింహున కోబళారినరసింహునకున్. 109

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పం బూనినయిమ్మహాలంకారప్రబంధం
బునకు నాదికారణం బగునాయకగుణవ్రాతం బభివర్ణించెద. 110

నాయకగుణములు.

క. కులము మహాభాగ్యము ను, జ్జ్వలత యుదారత మహోవిశాలత ధర్మా
కలనయు వైదగ్ధ్యము నన, నిలనాయకగుణము లమరు నివి యేర్పడఁగన్. 111

క. వీనికి లక్ష్యములెల్లను, శ్రీనరసింహేంద్రు పేరఁ జెప్పెద నెలమి
న్నానావిభక్తిసూచిత, నానావిధపద్యగుంభనసమగ్రముగాన్. 112

కులీనత.—

సీ. ఏవంశమునఁ బుట్టెఁ బావనశ్రుతిధర్మమర్మకర్మఠుఁడైన మనునృపాలుఁ
డేవంశమునఁ బుట్టె నింద్రాదులరుదంద సత్యమాడినహరిశ్చంద్రనృపతి
యేవంశమునఁ బుట్టె నిలఁ జతుర్దశలోకరక్షణదక్షుఁడైన రావణారి
యేవంశమునఁ బుట్టె నిహపరాద్భుతపుణ్యచరితధుర్యుఁడు చోళచక్రవర్తి
తే. యట్టియిందుగ్రహారిసేనాధిపత్య
సత్యయశుఁడైన భానువంశమునఁ బుట్టె
బరఁగుభూపాలసింహు నోబయనృసింహుఁ
దలఁపఁ గలికాలదోషంబు దొలఁగుటరుదె. 113

మహాభాగ్యము.—

మ. ప్రకటాఖిలవిరోధిసైన్యముల ద్రుంపంజాలు నొక్కొక్కసే
వకుఁడే వారణవాజిశాలలు సమద్వైరిక్షితీంద్రార్పితా
ధికవేదండహయాన్వితంబులు ఘనాదీప్తాంగదం బుర్విభా
గ్యకళావైభవ మెన్న శక్యమె నృసింహక్ష్మాతలస్వామికిన్. 114

ఔజ్జ్వల్యము.—

మ. స్థిరసోమాన్వయదుగ్ధవార్ధి జనియించెన్ వేంకటాద్రీంద్రభూ
వరచంద్రుండు తదీయసోదరిమహామాన్యా లక్కాంబయున్
బరఁగెం దద్వనితాశిరోమణికి నోబక్షోణిపాలేంద్రుఁ డ్రీ
నరసింహాధిపుఁడై జనించె మరుఁ డౌన్నత్యంబు దీపింపఁగన్. 115

ఔదార్యము.—

సీ. అలబలీంద్రుని చేత నడుగు పెట్టఁగ నిచ్చి ధారాధరము చేత సిరువోసి
కానీను చేఁ గించుకము బూనఁగా నిచ్చి యొలమి దధీచిచే నెముక బలిసి
శిబిరాజునాఁ గ్రచ్చినవెన్న సిడేని సైరింపగని చన్నుపాలఁ బెంచి
కల్పపాదపఫలోత్కరములఁ దని గాంచి, వనజారి నెమ్మేన నవ్వి పెనఁచి
తే. ఘనతఁ బ్రోదివహించినదానకన్య, సకలయాచకబాంధవుఁ ల్పన్నలింప
నీకరగ్రహణాప్తి సెలసె నార, సరసగుణహార యోబయనరసధీర. 116

తేజస్విత.—
సీ. బహుతరాగారభ్రాంతి బయలు ప్రాఁకక యున్నఁ గువలయద్వేషంబు గోఁకున్న
మీటితన్ములవిరిపోటు సేయక యున్న వారుణీసక్తికిఁ బాఱకున్న
జగతి నందఱఁ దను బగ లొనర్పక యున్న దోషాభిభూతుఁడై తొలఁగకున్న
ద్విజరాజపరిభవోద్వృత్తి సేకొనకున్న పరసుల నింకింపఁ జాలకున్న
తే. సాటి యగునిశ్వవిమతశశ్వత్ప్రతాప, వైభవప్రద్యుమర్యారవైఁపికఁ
డైనయోబయనరసింహు నమితభువన, భవనభృతతేజమున కబ్బబాంధవుండు. 117

ధార్మికత్వము.—
చ. పలుకుట సత్యవాసన కపాఁవిరోధి జయోత్సవంబు దా
నలఘుయశోధనంబుకొఱ కంబుధివేష్టిత భూపరిగ్రహం
బరరు నగణ్యపుణ్యచరితాచరణంబున కాత్మజీవనం
బల సుజనావనంబుకొఱ కౌర నృసింహనృపాలమౌళికిన్. 118

వైదగ్ధ్యము.—
సీ. వనజారికళలచేఁ దనివి నొందించిన నిలఖేచరుఁడు ప్రాణమిత్తు నవిన
వనదంబు తనదుజీవన మెల్ల నొసఁగిన నెమ్మేను పదికోసికొమ్మటన్న
నీగి మ్రానే సొమ్ము లిచ్చినసురమణి మిన్నంది తలఁపుగా మెలఁగు చున్నఁ
జేరి పాదము బలి శిరసావహించినఁ బాథోధి దా నెంత భంగపడిన
తే. వారి నెవ్వారిఁ గాదని వసుధ నౌర, విక్రముగఁ గీర్తికామిని నీకుఁ దక్కె
నీదువైదగ్ధ్యగుణము వర్ణింపఁదరమె, నరనుతాటోప తొంగంటి నరసభూప. 119

క. అనయము నాయకసుగుణము, లనేకములు గలవు వాని నతివిస్తరతన్
వినిరూపింపఁగ లేనిఁక, ననుపమనేతృస్వరూప మభివర్ణింతున్. 120

నాయకస్వరూపము.

క. కీర్తిప్రతాపసుభగుం, డార్తావనుఁ డఖిలగుణగణాఢ్యుఁడు బాహా
వర్తితభూభరుఁ [illegible] పతి, కీర్తితుఁ డగు భర్త కావ్యగీతప్రియుఁడై. 121

కీర్తిప్రతాపసుభగత్వము.—
మ. అరినిర్భేదనధుర్యయోబయనృసింహా సింహసత్త్వాఢ్య నీ
వరసత్కీర్తిమరాళబాలిక భవద్వర్ధిష్ణుశౌర్యప్రభా
భరితారుణ్యముఖాగ్రయై పరఁగుచుం బాల్కీరు నేకంబుగా
ధరఁ గావించుచునుస్తరిస్మయకళాదానప్రవీణోన్నతిన్. 122

ఆర్తావనత్వము —
మ. ఒకప్రహ్లాదుని వార్తఁ గాచితి మదీయోత్సేక మేకావన
ప్రకటం బౌనె యటంచుఁ దా బహుతరార్తత్రాణపారాయణో

త్సుకత న్నీనరసింహుఁ డుర్వీధరపక్షోణీశుఁ డై పుట్టెఁ గా
లోకభూపాలున కిట్టి యూర్తధరణోద్యోగంబు వాటిల్లునే. 123

గుణాఢ్యత్వము.—

చ. అరయఁ బయోధిపాత్రమును నంజనశైలము కజ్జలంబుఁ ద
త్సురతరుశాఖ లేఖిని వసుంధర పత్త్రముఁ జేసి వేడ్కతోఁ
గొనలి విరించి గేహిని లిఖించినఁ బారము పొందదౌర! మా
నరసనృపాలమౌళిసుజనస్తుతసద్గుణసంప్రదాయముల్. 124

భూధరణము.—

చ. విపులఫణాసహస్రమున వీఁక ధరింపఁగ నేలి మేదిని
న్నిపుణత బాహుపీఠమున నిల్పె నృసింహుఁ డటంచుఁ బన్నగా
ధిపతి నిరంతరాద్భుతమతిం దల యూఁచ జరావిపాండురుం
డెపుడుఁ బురాణభోగి యని యెన్నుదు రార్యుజగేంద్రు నందఱున్. 125

కావ్యగీతప్రియత్వము.—

మ. నరసింహుం డతిధీరవీరరససన్నాహంబు వాటించియుం
గరుణాకోమలుఁ డై రమావిమలశృంగారార్ద్రుఁ డైపొల్పుచా
తురిసాహిత్యసమర్మకర్మకవినోదోద్యోగావృతుం డయ్యు నీ
నరసింహేంద్రుఁ డనూనగానరససంధానప్రియుం డెంతయున్. 126

మ. అమరక్ష్మాధరధీర ధీరచితకార్యారంభ రంభాసమ
ప్రమదాభవ్యమనోనురాగసుటనాపాంచాల పాంచాలగౌ
తమభూర్వీశకౌర్య కౌర్యవనలీలాలోల లోలాభవ
ద్రమణీయాగమధర్మధర్మతనయప్రఖ్యాతసత్యవ్రతా. 127

క. కుటిలారిభయదధాటీ, పటుపటహధ్వమన్నినాదపరిపాటితది
క్తటపటలచటులమేధా, పటిమపరాభూతభూతపతిమణిహారా. 128

మాలిని. అలఘునయవిహారా హారనీహారతారా
హలధరరుచిధారా హారికీర్తిప్రచారా
జలధివరగభీరా జైత్రకార్తేయధారా
లలితగుణవిచారా లక్ష్మమాంబాకుమారా. 129

గద్యము. ఇది శ్రీహనుమత్ప్రసాదలబ్ధకవితాసారసారస్వతాలంకారనిరంకుశప్రతిభాబంధుర ప్రబంధపఠనరచనాధురంధర ప్రబంధాంక వేంకటరాయభూషణ సుపుత్త్ర తిమ్మరాజపౌత్త్ర సకలభాషాశేషనిరుపమావధానశారదామూర్తి మూర్తిప్రణీతం బైనకావ్యాలంకారసంగ్రహం బనుమహాప్రబంధంబునందు నుపోద్ఘాతప్రకరణంబును నాయకగుణవర్ణనంబును నాయకస్వరూపకథనంబు నన్నది ప్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

నరసభూపాలీయము

కావ్యాలంకారసంగ్రహము - ద్వితీయాశ్వాసము.

రాజితసదనకలా
ధారనిరంతరతరార్థిదారిద్ర్యహరా
నారాయణచరణార్చన
నారీజనతారణీశ నరసాధీశా 1

తే. అవధరింపుము లక్ష్మలక్ష్యముల నెల్ల, ననఘ భవదీయనామధేయాంకితముగ
బహువిభక్తుల నొనరింతుఁ బద్యవితతి, నిచట నాయకభేదంబు లెట్టు లనిన. 2

క. ధీరోదాత్తప్రముఖులు, ధీరోద్ధతధీరశాంతధీరలలితు లీ
ధారుణి నలువురు నాయకు, లారయఁ దల్లక్షణంబు లభివర్ణింతున్. 3

శా. ధీరాత్ముం డవికత్థనుండు కరుణోద్వేలుండు సత్వాఢ్యుఁ డా
ధీరోదాత్తుఁడు శౌర్యదర్పకుహనాధీనుండు ధీరోద్ధతుం
డారూఢి న్సమధీప్రసన్నుఁడు ద్విజుం డౌ ధీరశాంతుండు వ్య
త్రారిం దోలినభోగిధీరలలితుం డై పొల్చు నిశ్చింతతన్. 4

ధీరోదాత్తుఁడు:—

సీ. చలిచీమ నేనియుఁ జాఁ ద్రొక్కఁగాఁ జాలఁ డేరీతి గెల్చెనో వైరివరులఁ
గల నైన నిజవర్ణనలు సేయ వినఁ జాలఁ డే ట్లందుకొనియెనో కృతిచయంబు
చెలు వందు నాకారచేష్ట లెయ్యడఁ గానఁ డెట్లు నవ్వునొ యాత్మహితులతోడఁ
బరుషాక్షరంబులు పలుకఁ డెక్కాలంబు నెట్లు భంజించెనో పిశునమతులఁ

తే. బరులఁ జేపట్టఁ డెలమిఁ జేపట్టి విడువఁ, డలయఁ డేమఱఁ డరి నైన నవగుణంబు
లెన్నఁ డోబయనరసధాత్రీశతిలక, మరయ నరలోకభాగధేయంబు గాదె. 5

ధీరోద్ధతుఁడు:—

మ. బలవద్వైరిభిదామదాభిరత మై భవ్యప్రతాపోజ్జ్వల
జ్వలనజ్వాలజటాల మై రణభయవ్యాసక్తతత్సన్నతో

జలజాంధంకరణప్రగల్భకృపాణాసంపాది యై పొల్చుఁ దా
నిలధీరోద్ధతవృత్తి యై నరసధాత్రీశోగ్రఖడ్గం బనిన్. 6

ధీరశాంతుఁడు:—

చ. ఇనకులధుర్యుఁ డై నరసేంద్రునిచేతఁ బ్రతిష్ఠితంబు లౌ
ననఘ మహాగ్రహారములయందలిభూసురకోటిమేటి యై
ఘనతరశాఖలం జెలఁగి కాంతశుకక్రమ మై మెలంగున
య్యనిమిషభూజవాటిక్రియ నాత్తశుచిప్రసవాభిరామ మై. 7

ధీరలలితుఁడు:—

ఉ. కుంతల గౌళ చోళ కురు ఘూర్జర హూణ శకాది మేదినీ
కాంతులు సంతతంబు నిజగాఢబలశ్రుతిమాత్రభీతు లై
యింతులరత్నహారముల నెల్ల ధనంబుల నిచ్చి కొల్వ ని
శ్చింతతఁ దాల్చె నోబయనృసింహుఁడు భోగకళాప్రవీణుఁ డై. 8

తే. మఱియు శృంగారలీలాసమగ్రయోగ్య, తానిశవిచక్షణులు దక్షిణానుకూల
ధృష్టశఠు లనఁ గాంతు లభీష్టమతులు, గలరు తల్లక్షణంబులు దెలిపెదను. 9

చ. చెలఁగుబహుప్రియాసదృశశీలుఁడు దక్షిణుఁ డొక్కకాంతకే
వలచి గుణాభిరాముఁ డగువాఁ డనుకూలుఁడు సాపరాధుఁ డై
యలుగనివాఁడు ధృష్టుఁడు ప్రియాశయమాత్రనివేద్యవిప్రియుం
డలశఠుఁ డండ్రు వీరల కుదాహరణంబులు నిర్ణయించెదన్. 10

దక్షిణుఁడు:—

ఉ. సాగరమేఖలాసతికిఁ జారుభుజాపరిరంభ మిచ్చె వా
ణీగగనావలగ్నకును నేర్పుమెయి న్మొగ మిచ్చె వీరల
క్ష్మీగజరాజగామిని కమేయభుజాంతర మిచ్చె సంతత
త్యాగినృసింహభూవిభుఁడె దక్షిణనాయకుఁ డెన్నిభంగులన్. 11

అనుకూలుఁడు:—

చ. కనకము లంబరంబులును గ్రామము లుజ్జ్వలదివ్యరత్నముం
దనములు వాజివారణఘటల్ ఘనసారసుగంధసారము
ల్దనివి దలిర్ప వేఁడినకొలంది నొసంగుచు నోబపభూవరుం
దను. దగునారసింహుఁ డిల దానరమాప్రియుఁ డయ్యె నెంతయున్. 12

ధృష్టుఁడు:—

చ. ఉరమున నున్నకుంకుమమునుజ్జ్వలకోమకషాయవీక్షణ
స్ఫురదరుణాంశుపుంజ మని బొంకితి కన్నవకెంపుభాగ్యబం

ధురవహజారుణత్వ మని సూల్కొన నాడితి వెట్టు దాఁచె దీ
పరిమళవాససాలవారిపర్వెడు మేన నృసింహభూవరా. 13

శఠుఁడు:—

చ. కనుఁగవఁ బొఱఁజూచెదవు గాని మనంబునఁ జూడ వుత్తులం
దనిపెదుగాని భారమునఁ దన్ప వొకప్పుడు నీప్రవీణత
ల్వానపడ వింక నీసటలు బచ్చెనచేతలు చాలుఁ జాలునా
కెనకకు కీర్తికాంతయె నృసింహప్రియాంగన నీ కెఱుంగుదున్. 14

క. ప్రకటీకృతు లగునీనా, యకులకు విటపీఠమర్దు లనఁ జేటవిదూ
షకు లనఁ గలరు ప్రియాకే, లికలాసంఘటనపటిమలీలాచార్యుల్. 15

చ. వసుమతి నేకవిద్య గలవాఁడు విటుం డనఁ బొల్చునాయకో
ల్లసనముకన్నఁ గొంతగుణలక్షణహీనుఁడు పీఠమర్దకుం
డసదృశబాలికాసుఘటనాదిరహస్యవిదుండు చేటకుం
డెనఁగ నజప్రహాస్యరసహేతువువాఁడు విదూషకుం డిలన్. 16

క. ఈమతమున స్వీయాన్యా, సామాన్య లనంగఁ గలరు సతులందుఁ ద్రపా
సామగ్రీశీలార్జవ, కోమలకమనీయస్వీయగుణములఁ జెలఁగున్. 17

క. అన్య యనఁగ నన్యోఢయుఁ, గన్యయుఁ సామాన్య యనఁగ గణికామణి యీ
మాన్యల కుదాహరణముల, నన్యాదృశవిశదఫణితి నాపాదింతున్. 18

స్వీయ:—

చ. అమృతమువంటిసద్గుణము నంచితచంద్రకలావిలాసభా
వము శివగోత్రభూతియు నవారణఁ దాల్చి యశఃపుం[illegible]రం
గమలవనీహితాన్వయశిఖామణి ప్రియునృసింహు మేదినీ
రమణున కేకపత్ని యన రంజిలు లోకములెల్ల మెచ్చఁగన్. 19

అన్యోఢ:—

సీ. పారసీకక్షమాపతులచో ప్పదఁగించి చేర్పు మీఱఁగ మోహనిద్రపుచ్చి
యవనసేనాధినాయకులదో స్తంభసంభరితప్రతాపదీపంబు లడఁచి
యభిభూతఖానమల్కాఫిష్కృతాయశోధ్వాంతసంతతి కాత్మ సంతసిల్లి
సమసముష్కతురుష్కప్రాప్తసీమల నడుగు మోపఁగనీక యరుగుదెంచి

తే. ప్రాజ్యసామ్రాజ్య యగువారిరాజ్యలక్ష్మి, కడనసంకేతమున [illegible] కాంత యగుచు
నంచితస్ఫూర్తి నిన్ను వరించె నౌర, వైరిగజసింహ రాఘవయనారసింహ. 20

కన్య:—

శా. ఆజానేయము నెక్కి రాఘవయనృసింహస్వామివాహ్యాళిరా
నోజం గాంచనసౌధవీథికఁ బదీయోల్లాసముం జూచి మ

తేజోవిభ్రమధన్యకన్యమదనార్తిం జెంది ప్రాసాదహ
శిఖాగ్రన్మణిపుత్రికానియతిఁ దాల్చెం దద్గతస్వాంత యై. 21

సామాన్య:—

క. ఏరీతి వారుచెందిన, నారీతిఁ దదీయరాగ మందెడినారా
వారాంగన యది సాక్షా, త్కారపుఁబటికంపుబొమ్మ గాఁబోలుఁ జుమీ. 22

క. ఈమగువల కాద్యయం ము, గ్ధామధ్యాప్రౌఢ లనఁగఁ దగునవ్వవయో
వ్యామిశ్రితయోగ్యము లగు, నామములు తదీయలక్షణము లేర్పఱుతున్. 23

చ. నవనవకామయౌవనసనాథయుం నల్పరతంబు గల్గు న
య్యువిదయె ముగ్ధమధ్యసదృశోదితయౌవనకామ యై రతాం
తవివశ యౌలతాంగి సతతప్రథితోల్బణకామయౌవనో
త్సవయు రతాదిమోహమును దాల్చుతలోదరి ప్రౌఢ దా నగున్. 24

ముగ్ధ:—

శా. ఆలాపంబున కుత్తరం బొసఁగ దాయాసంబునంగాని తా
నాలోకింపదు పాటలాధరమరందాస్వాదసమ్మర్దముం
దాళం జాలదు కౌఁగిలియ్యదు తనూతాపంబు చల్లాఱఁగా
నే లజ్జావలితవ్రతంబు దయితాభీష్టంబు గాకుండునే. 25

మధ్య:—

ఉ. మానితవైఖరిన్మణితమంత్రములం గబరీవినిర్గళ
త్సూనములం బ్రసూనశరపూరుని పూజ లొనర్చి తా రతి
స్థానిని యొప్ప నవ్వుడ సమానమనోంబుజవీథి నాతనిన్
ధ్యానము సేయుకై పడి రతాంతనితాంతనిమీలితాక్షి యై. 26

ప్రౌఢ:—

మ. నటదుత్తుంగపయోధరంబు జితమందాక్షక్రియోదారమ
స్ఫుటవాగంకుర మక్షికోణనివసత్పుష్పేషుదర్పంబు సం
ఘటితాలింగనవామనీకృతకుచాగ్రప్రౌఢరోమాంచ మై
నిటుఁ జొక్కించెఁ బ్రఫుల్లపద్మనయనావీరాయితం బెంతయున్. 27

క. ధీర యధీరయుం ధీరా, ధీరయు నగు నందు మధ్యధీరాధీరా
ధీరాధీరాహ్వయముల, ధారుణిఁ బ్రౌఢయుఁ జెలంగుఁ దల్లక్షణముల్. 28

తే. తప్పు గలభర్త మ్రోలసోత్ప్రాసఫణితిఁ, గేరడము లాడుసతిమధ్యధీరసాధ్వి
పరుషవచనయధీరసాధ్వికుటిల, వాఁకివచనధీరాధీర యనఁగఁ జెలఁగు. 29

తే. కాంతుఁ దపరాధి యైన నాకారగుప్తిఁ, బరఁగి రతివేళ సలయించుఁ బ్రౌఢధీర
తాడనోగ్రయధీరయుదగ్రకుటిల, ఫణితియుభయాఖ్యవీరి నేర్పఱుతువరుస. 30

మధ్యధీర:—

ఉ. మోమునఘర్మశీకరసమూహము గానఁగ నయ్యె నిద్ర డా
రామవిహారకేలిని భరంపడినాఁడవొ నన్నుఁ బాసి యీ
రేమదనాస్త్రఘాతముల వేఁగితొ నీయుర మెల్లఁ దద్వ్రణ
స్తోమము సోఁకి యున్నయది చొప్పడఁ గాంత నెఱుంగఁ జెప్పుమా. 31

మధ్యాధీర:—

శా. చాలుం జాలుఁ బిసాళిసేఁతలు పదాబ్జాతంబుపై మాటికిన్
వ్రాలం బోకు భవత్ప్రియానఖవిముక్తం బైననీవక్షమీ
నీలస్థాపితకుట్టిమం బొరసిన స్వేదించు లే లెమ్ము నీ
బాలాసంగమసౌఖ్యవైభవము సూప న్వచ్చితే యిచ్చటన్. 32

మధ్యధీరాధీర:—

చ. పలుక వటంచు నేమిటి బాముఁ బెట్టెదు కాంత నీపయిం
దోయగ దప్పు లేమిగని నిన్ననఁజాలక యూరకుండినం
బలుమఱు సాపరాధుగతిఁ బల్కెద వెన్నఁడు దప్పు నీయెడం
గలుగునె యంచు నించెఁ జెలిగన్నులనీరు లతాంగి యంతటన్. 33

ప్రౌఢధీర:—

చ. హితమతిధూర్తభర్త కెదురేఁగదు నేర్పున నేకతసం
గతి హరియించి పల్కుటయుఁ గ్రక్కున నెచ్చెలి తూడిగంబులం
జతురతనేర్పుచందమున జాఱఁగఁ ద్రోచి యతిప్రగల్భ యా
సతియుపచారగౌరవము సల్పెదునట్లు వహించుఁ గోపమున్. 34

ప్రౌఢాధీర:—

చ. పరునిఁ గృతాపరాధుని సవారణవారణయానయానునం
గెరలి భుజాగుణంబునను బిగించి వతంసితసారసంబునం
గరము దమింపఁగాఁ దొడఁగెఁ గాంతుఁడు సాంత్వనసూక్తులం
తరనిజకోపతప్తభృతధాకకాకణవారిధారగాన్. 35

ప్రౌఢధీరాధీర:—

చ. బొమముడిపాటు జంకెనయుఁ బూని పురంధ్రులు సాపరాధు లా
రమణులు వేడుకొన్న ననురాగము దాల్పుదు రట్లు గాదు మ

త్క్రియ మపరాధ లేశమును దాల్పనినీ విభు డెంత మ్రొక్కినం
దెమలదు శాంతిఁ బొందదు మదీయమనం బిఁకఁ జాలుఁ బ్రార్థనల్. 36

క. ధారుణిమధ్యయుఁ బ్రౌఢయుఁ, ధీరాధీరాదిభేదదీపిత లై వే
ర్వేరను జ్యేష్ఠ కనిష్ఠయు, నై రంజిలి ద్వాదశాఖ్య లగుదురు వరుసన్. 37

క. కావున స్వీయ త్రయోదశ, భావంబు వహించు నన్యపరఁగు ద్వివిధ యై
యీ వారాంగన యొకవి, ధావహ య ట్లెన్నఁగాఁ బదాఱ్వురు సుదతుల్. 38

తే. మఱియు శృంగారశంభుసంభావితాష్ట, తనువు లన నీమృగాక్షులు వినుతిఁ గాంతు
రష్టవిధభేదములవీరియాహ్వయములు, లక్షణము తేర్పరించెద లలితఫణితి. 39

సీ. వరుఁడు తనవశ మైనవనిత స్వాధీనభర్తృక ప్రియాగమవేళ గృహముఁ దనువు
సవరించునింతి వాసకసజ్జ పతిరాక తడవుండ నుత్కంఠఁ దాల్చునింతి
విరహోత్క సంకేత మరసి నాథుఁడు లేమి వెస నార్త యగుకాంత విప్రలబ్ధ
విభుఁ డన్యసతిఁ బొంది వేకువరాఁ గుందునబల ఖండితయల్క నధిపుఁ దెగడి

తే. యనుశయముఁ జెందుసతి కలహాంతరితని, జేశుఁడు విదేశగతుఁ డైన కృశతఁ దాల్చు
నతివ ప్రోషితపతిక కాంతాభిసరణ, నెలయభిసారికాఖ్య యై చెలువు మెఱయు. 40

క. ఈరీతిఁ జెలఁగు నతిశృం, గారకలాకలితనాయికామణులకు వే
ర్వేర నుదాహరణంబులు, భూరిమధురవచనరచనముల తేర్పఱుతున్. 41

స్వాధీనపతిక:—

ఉ. శ్రీనిధి యోబభూవరునృసింహుఁడు నావశ మై చెలంగఁగా
భూనుత వైభవస్ఫురణఁ బొల్చియశోకలతాక్షి నిత్యస
మ్మానిత లైన భవ్యని మన్నన నేవల యొక్కనట్టివై
మానికవాహిని న్నగు నమందనిజాతిశయంబు పేర్మికన్. 42

వాసకసజ్జిక:—

చ. యవనచమూసమూహముల నాశ మొనర్చి యుదగ్రదిగ్జయో
త్సవవిభవాభిరాముఁ డయి సారెకు నోబయనారసింహభూ
ధవుఁ డరుదెంచు లగ్నమునఁ దన్వరలక్ష్మి విభూషితోల్లస
ద్భవనశేష ముఖ్య ప్రియగమనప్రవాసనఁ దాల్చు నిచ్చలున్. 43

విరహోత్కంఠిత:—

ఉ. నెచ్చెలు లీనృసింహధరణీపతి వచ్చెద నందుఁ బోయి రా
రిచ్చట నీవునుం గరుణ యించుక లే కలరింపఁగుంపుఁగా
గ్రుచ్చెద నేల మన్ప్రియుఁడు గూర్పుము మన్మథ కీరుఁ దద్విభుం
దప్పుటకై యొసంగెద మదీయకటాక్షముల న్దయాస్త్రముల్. 44

విప్రలబ్ధ:—

చ. ఎనయఁగ నీనివాసమున కే నరుదెంచెద నంచు నాపయిం
గనుఁగొన నిక్కపుం బ్రియము గల్గినవాఁడునుబోలెఁ బల్కి యీ
మనికికి రాక తక్కినను మానెదుఁగాక మదీయదృష్టికిం
బనుపడి మ్రోల నున్నగతి మాయలు సేయఁగ నేల భర్తకున్. 45

ఖండిత:—

చ. నృపులకు బెల్లవారల భరించుట యోగ్యము గాన నేఁటికే
యపరిమితోత్సవంబునఁ బ్రియాసదనంబుల కేగి యేగి యా
నెపమున మద్గృహంబునకు నీ వరుదేరఁ బ్రభాత మయ్యెఁ గా
కిపుడు నృసింహ నీవయి నొకించుక వంచనలే దెఱుంగుదున్. 46

కలహాంతరిత:—

ఉ. ఆనఁగ రానికోపమున నప్పుడు కాంతుని ధిక్కరించుచో
మానదురాగ్రహాగ్రహము మానుపలే కపు డెందుఁ బోయెనో
యీనననింటిదంట యపు డేఁప దొడంగె భవిష్యదగ్ధము
గ్లాననినామసంబునకుఁ గావలె నిట్టి విషాదవేదనల్. 47

ప్రోషితభర్తృక:—

చ. చిరయశరోబభూవరునృసింహధవప్రిపుభామకానవాం
తరమున కేగి యందు నిజనాథునిఁ గానక మన్మథార్తయై
వరునిసరోజపత్త్రమున వ్రాయఁ దెడం గరము ల్వెమర్పఁగా
నరయు నిజాంగకంబె పగ యయ్యె నటంచుఁ దలంచు దైవమున్. 48

అభిసారిక:—

ఉ. నాతిమడిం బ్రియాభిసరణం బొనరింపఁ దలంచె దీవు చం
ద్రాతపసాంద్రదీధితు లజాండకటాహమునిండఁ బర్వఁగా
నీతలఁ బెట్లు గూడు రమణీవరె నే నొకవన్నెఁగాఁగ ము
క్తాతతులుం బ్రసూనములు దాల్పు మలందుము గంధసారమున్. 49

క. ఈయెనిమిది భేదంబులఁ, బ్రేయసులు పదాఱ్వురుం బ్రభిన్నాత్మక లై
యాయతగతి నిల నూటిరు, వైయెనిమిది భేదములను వఱలుదు రిలమిన్. 50

క. ఇల నీసంఖ్యలఁ దగుసకు, లల యుత్తమమధ్యమాధమాభిఖ్యలఁ జె
న్నలరఁగ మున్నూటెనుబది, నలువురు నాయిక లటంద్రు నవరసరసికుల్. 51

కా వ్య స్వ రూ ప ము.

తే. ఇంకఁ గావ్యస్వరూపంబు దేర్చెరింతు, విగతదోషంబులును గుణాన్వితము లధిక
లసదలంకారభావోపలక్షితములు, నైన శబ్దార్థములు కావ్య మనఁ జెలంగు. 52

క. తను వగుశబ్దార్థంబులు, ధ్వనిజీవ మలంక్రియావితానము సొమ్ముల్
తనరుగుణంబులు గుణములు, ఘనవృత్తులు వృత్తు లౌర కావ్యేందిరకున్. 53

తే. అందు వాచకలక్షకవ్యంజకంబు, లనఁగ శబ్దప్రపంచంబు వినుతి కెక్కుఁ
ద్రివిధమై యర్థజాతంబు తేజరిల్లు, నవనివాచ్యంబు లక్ష్యంబు వ్యంగ్య మనఁగ. 54

తే. శబ్దవృత్తులు నభిధలక్షణ యనంగ, వ్యంజనయనంగఁ బేరు పొందు నందు నభిధ
సతతసంకేతితార్థగోచరసుశబ్ద, ధామ మై యోగరూఢిభేదములఁ జెలఁగు. 55

యోగమూలాభిధ:—

ఉ. అలఘుబలాభిరాముఁ డగునౌబళ రాజనృసింహ మేదినీ
తలబలవైరిదానజలధారల నిచ్చలుఁ దేలి తేలి త
ద్దళితవిరోధిశోణితనదమ్ముల నిమ్ములఁ గూడి కూడి యా
జలధులు వాహినీశు లనఁ జాలఁ జెలంగుఁ బయోనిధానముల్. 56

రూఢిమూలాభిధ:—

క. కులమణియై బలవద్రిపు, కులగిరికులిశంబు నై యకుంఠితధర్మా
కలనకళాలోలుఁ డయి, వెలయు న్నరసింహవిభుఁడు సర్వోన్నతుఁ డై. 57

తే. ఇంక లక్షణవివరింతు నిందు గౌణ, వృత్తియును నభిన్న మై పొల్చు నెట్లటన్న
క్షోణిసురుఁ డగ్ని యను నెడ శుచిగుణంబు, వాచ్యనిభవాభిధానియై వఱలుకతన.

క. బంధుర యగులక్షణసం, బాధానుపపత్తిమూలభావన నది సం
బంధనిబంధనసామ్యని, బంధన యని రెండుగతులఁ బరఁగుచు నుండున్. 59

తే. అందు జహదభిధేయయు నజహదర్థ, యనఁగ సంబంధలక్షణ యలరు సామ్య
గుణనిబంధన తాను ద్వైగుణ్యమందు, జగతి సారోపసాధ్యవసాయ యనఁగ. 60

సీ. అలగంగలో ఘోష మగు నెడ గంగాపదంబు సంబంధి యౌతటము దెలుప
సంబంధలక్షణజహదర్థ యగు నందు మంచె క్రోశె నటన్న మంచగతులు
దోఁచుఁ గోదండపఙ్క్తులు వచ్చె నని యిందు నవరు యోధులుదోఁప నజహదర్థ
యవని పాలుఁడు సింహ మను వేళ నృపశతా గుణసిద్ధిసామ్యలక్షణ చెలంగు

తే. నందు నుపమాన ముపమేయ మప్రభిన్న, మైన సారోప యుపమాన మగదిలోప
మేయ మై యున్నసాధ్యవసాయయిట్టి, లక్షణల కన్నిటి కొనర్తు లక్ష్యములను. 61

జహల్లక్షణః—

చ. అగణితశౌర్యధైర్యవిభవాన్విత తోబయనారసింహ నీ
గగనచరామరాగశిబికర్ణజయోన్నతదానలక్ష్మికిన్
జగములు సంతసిల్లె నతిసాంద్రభవజ్జయభేరిభాంకృతి
ద్విగుణితసైన్యఘోషముల చే వడఁకె న్రిపుపట్టణావళుల్. 62

అజహల్లక్షణః—

క. అసమరణరంగమున నీ, యసినటి నటియింపఁ గరుల హరుల న్నరులన్
వెస నొసఁగు నార యెంతటి, రసికుఁడు నీవైరి తోబరాజనృసింహా. 63

సారోపలక్షణః—

మ. అమరద్వీపవతీపురాంతరములం దారూఢి నీలాంబుధా
రము సూర్యాత్మజగాఁ దలంపుదురసారాబ్ధిమైఁ గొంద ఱు
ద్యమతేజోధిక నారసింహ భవదుద్యత్కీర్తిసిద్ధూతసం
భ్రమ యాగంగయ కీర్తి దాల్చె నని నే భావింతుఁ జిత్తంబునన్. 64

సాధ్యవసాయలక్షణః—

క. నిరతముఁ బ్రహ్లాదా, దరకరుఁడు హిరణ్యకశిపు దానోన్నతుఁడై
ధరఁ బోచిరాజవంశ, స్థిరరత్నస్తంభమున నృసింహుఁడు పుట్టెన్. 65

క. సంగతము లగుపదార్థము, లం గలవాక్యార్థమున గలంకారం బై
రం గగు నర్థాంతర మర, యం గావ్యములందు వ్యంజనాఖ్య చెలంగున్. 66

క. ప్రకృతోపపన్న కభిధకుఁ, బ్రకృతానుపపత్తిగోచరకు లక్షణకున్
బ్రకటితవిభేదవ్యంజన, ప్రకృతాప్రకృతోపపత్తిఁ బరఁగెడుకతనన్. 67

ఆ. జగతి నదియుఁ శబ్దశక్తిమూలంబును, నర్థశక్తిమూల మరయ నుభయ
శక్తిమూల మనఁగ సన్నుతిఁ గాంచుఁ ద,దీయలక్ష్యములను దేటపఱతు. 68

శబ్దశక్తిమూలవ్యంజన—

క. ఘనతనృసింహునికరమునఁ, దనరెడునసి నిజసమగ్రధారాగ్ర నిపు
జ్జనతత్పరు లగునరులకు, ననిమిషభావం బొనర్చు ననవరతంబున్. 69

అర్థశక్తిమూలవ్యంజన—

చ. అలఘుపరాక్రమక్రమసమగ్రభుజాగ్రనృసింహభూప నీ
విలసదనూనదానగుణవిభ్రమ మెంతయుఁ నాలకించి తా
వెలవెలఁ బాఱె మేఘ మరవిందవిరోధియుఁ గందువాఱె నా
కులపడెఁ గల్పశాఖ తృణకోటి గ్రసించె సమస్తధేనువున్. 70

ఉభయశక్తిమూలవ్యంజన:—

క. అగదరకరుఁ డై సుమనో, వరభరణధురీణుఁ డై యవారితలక్ష్మీ
స్థిరవాసభాసురుం డై, నరసింహుఁడు వొల్చుఁ ద్రిభువనస్తుతమహిమన్. 71

తే. మఱియు రచనాశ్రయంబు లై మధురరసని, వేశయోగ్యతవృత్తులు కైశికియును
నారభటియును సాత్త్వతి భారతియును, నాఁగఁ బొగడొందుఁ దల్లక్షణము లొనర్తు.

మ. చెలఁగుం గైశికి కోమలార్థ రచనాశ్రీమద్ధతార్థక్రియా
చలితాడంబరముం గ్రి యారభటి యాపత్ప్రౌఢసందర్భని
ర్భల యౌ భారతి పొల్చు సాత్త్వతియు నీమత్కోమలార్థక్రమం
బుల నీవృత్తులకు న్యథోచితరసస్ఫూర్తు ల్నిరూపించెదన్. 73

తే. కైశికి చెలంగుఁ శృంగారకరుణలందు, నారభటి రౌద్రభీభత్సహారిణి యగు
నలరు భారతి హాస్యశాంతాద్భుతముల, నమరు సాత్త్వతి వీరభయానకముల. 74

కైశికి:—

ఉ. తిన్ననిమేను గన్నుఁగవ తేటలు దేనియ లొల్కుమాటలున్
సన్నపుఁగౌను గుందనపుఁజాయలు దేఱుమెఱుంగుఁజెక్కులుం
గ్రొన్నెలవంటినెన్నుదురు గుబ్బచనుంగవ తళ్కుఁజూపులున్
జె న్నలరారఁ గన్య నరసింహునిఁ జూచె విలాసధన్య యై. 75

ఆరభటి:—

మహాస్రగ్ధర. ప్రతిపక్షక్ష్మాపవక్షఃస్థలకవిదళనప్రౌఢగాఢప్రతాప
ప్రతిభాసంరంభసంభత్ప్రబలసుబలసంభన్నృసింహోగ్రరంహో
దయుత మై కల్పాంతదృప్యద్ద్యుమణిఘగఘగప్రోద్యతజ్వాలజాల
ప్రతికూలప్రక్రమం బై పరఁగు నరసభూపాలదోఃఖడ్గ మాజిన్. 76

భారతి:—

సీ. నీకీర్తి కెన యని నెగడినసురదంతి శిరము మధ్యే భిన్నతరము గాదె
నీకీర్తితోఁ బ్రతినెరసినయిందుమండలము పదాబ్జఖండములు గాదె
నీకీర్తి నొరసినకాకోదరస్వామి తల సహస్రచ్ఛిద్రాకులము గాదె
నీకీర్తిఁ బోలఁ బూనినధవళాంభోజతతి శతధా దళితంబు గాదె

తే. యహహ నీకీర్తికవనిలో నమర కరియు,గిరియు నిందుండు గిందుండు సురగపతియు
గిరియుఁ దెలిదామరలచాలు గీలు సెరయె, యౌబళేంద్రునినారసింహక్షితీంద్ర.

సాత్త్వతి:—

వ. ఉభయరగండ లావకరణోగ్రజయానకము ల్ఘుభుల్ఘుభు
ల్ఘుభు లని మ్రోయఁగా భవదకుంఠితవీరభటు ల్ప్రభుల్ప్రభు

ల్ప్రభు లని శత్రుభూపతులపైఁ జొరఁ బాఱ నెడ న్విభుల్విభు
ల్విభు లని సంభ్రమింపుదురు వేడ్క నఖర్వసుపర్వభామినుల్. 78

తే. ఇంక రీతులు వివరింతు వృత్తు లట్లు, సముచితార్థపదన్యాససౌష్ఠవములు
గాక సందర్భమాత్రసంగతము లైన, కతన రీతులు వృత్తి భిన్నతఁ జెలంగు. 79

తే. పరఁగురీతులు కోమలప్రౌఢపదవి, ధానవాసన నందు వైదర్భి యనఁగ
గౌడి పాంచాలి యనఁ బొల్చుఁ గ్రమముతోడ, వీనికిని లక్షణంబులు విస్తరింతు.

తే. అతిమృదులబంధయుతయనాయతసమాస, యెసఁగు వైదర్భిరూక్షబంధయును ఖరస
మాసయగుగౌడియుభయాత్మమహిమగల్గి, యలరు పాంచాలివీనిలక్ష్యము లొనర్తు.

వైదర్భి:—

శా. ఆలావణ్య మగణ్య మాగుణగణం బవ్యాజ మాతేజ ము
ద్వేలం బావినయం బమేయతర మావీర్యం బనిర్వాచ్య మా
యాలాపం బతిసత్య మావితరణం బాశాంతవిశ్రాంత మా
శీలం బార్జవమూల మెన్నఁ దరమే శ్రీనారసింహేంద్రునిన్. 82

గౌడి:—

శా. అంభోరాశిగభీర యోబయనృసింహా నీ రణోదస్తదో
స్తంభోత్తంభితజృంభితాసిలతికాసంరంభసంభావనా
దంభానర్గళదుర్గదుర్గమమదోద్యద్దుష్టధృష్టారిరా
ట్కుంభచ్ఛుంభనిశుంభసంభ్రమహరస్ఫూర్తి న్విజృంభించురా. 83

పాంచాలి:—

శా. ఆరూఢిం దప మాచరించెదవు చంద్రా యల్లమందాకినీ
తీరక్షోణితటిన్మహానటజటాదీర్ఘాటవీవాటికిఁ
బ్రారబ్ధం బగుమేనియంకము హరింపన్వేఁడి యింతేల నీ
కారాధింపఁగ రాదె యోబయనృసింహాధ్యక్షుసత్కీర్తులన్. 84

ఉ. పాక మదీరితార్థపరిపాక మనం దగు నందు గోస్తనీ
పాకము నారికేళఫలపాక మనన్ ద్వివిధంబు గోస్తనీ
పాకము సంవృతార్థ పరిపాకనివేద్యము నారికేళపా
కాకలనంబు గూడి నిబిడార్థవిచార్యము వీనిలక్ష్యముల్. 85

ద్రాక్షాపాకము:—

క. వాలిక లై వెలిదమ్ముల, పోలిక లై చందమామ పులుఁగులకును దా
మేలిక లై ననిరీక్షణ, మాలికల నృసింహుఁ జూచె మదవతి వేడ్కన్. 86

నారికేళపాకము:—

మ. పరభూపాదులపై మనం బిడక దృగ్వ్యాపార మెంతేఁ బరా
పరసందర్శనసాతిభిన్న మయి చూపట్టంగఁ గార్యాంతర
స్మరణం బేమియుం లేక నిశ్చలత నీసాంగత్యముం గోరి మా
హారిణీలోచన యాత్మయందు నరసింహా నిన్నె భావించెరా. 87

క. కదిసి పదంబులు ముందఱి, పదములలోఁ బరమమైత్రిఁ బఱఁగి పరపదా
స్పద మన నుండినఁ గృతులం, దదిశయ్య తదీయలక్ష్య మాపాదింతున్. 88

క. రతిపతివో చెలువున భా, రతిపతివో నుతగుణాభిరామత రామ
క్షితిపతివో ధర నోబ, క్షితిపతినరసింహ శౌర్యజితనరసింహా. 89

కా వ్య వి శే ష ము లు.

తే. ఇట్టు కావ్యస్వరూపంబు నేర్పరించి, యింకఁ గావ్యవిశేషము లొప్పంకపఱుతు
నటనపటుధూర్జటిజటాగ్రచటులసింధు, ఘుమఘుమారంభగంభీరగుంభనముల. 90

తే. వ్యంగ్యము ప్రధాన మైనను నప్రధాన, మైన నస్ఫుట మైనఁ గావ్యము త్రిసంఖ్య
నమరు నుత్తమమధ్యమాధమతఁ ధ్వనిగు, ణీకృతవ్యంగ్యమును జిత్రమై కడంగి. 91

ధ్వని:—

సీ. తల యెత్తుకొనఁ గల్గెఁ గులమువారలలోనఁ బదినూఱుశిరములపాఁప తేని
కనుపచ్ఛాయావిహార మందఁగఁ గల్గెఁ జిమ్మచీఁకటి మ్రింగుచెమ్మె కాని
కమృతాబ్ధిలో నిద్ర యవధరింపఁగఁ గల్గె వెలిదమ్మిపొక్కిటివేల్పుసామి
కలమహానటజటావలభి నుండఁగఁ గల్గె నెలకొన్న చల్లనివెలుఁగువాని

తే. కవుర భువనాతిశాయివైభవవిభూతిఁ, బూని జగదేకభోగియమానుఁ డైన
యోబభూపాలునరసింహుఁ డుర్వియందు, నవతరించి శుభస్ఫూర్తి నతిశయిల్ల. 92

తే. ఇందుఁ దలయెత్తుకొనఁ గల్గె దందశూక, పతికి నన నారసింహభూపాలుఁ డుర్వి
కాల్చెననువ్యంగ్యమాదియౌధ్వనులుదోఁపఁ, దనరు నుత్తమకావ్యమైధ్వనియనంగ.

గుణీకృతవ్యంగ్యము:—

క. కోలు వాస యొసఁగి సురగవి, వెలికిఁ గబడుఁ గల్పతరువు వేఁడిన మఱి యా
కులపడి పండ్లిగిలించును, నలువుగ నినుఁ బోలఁగలవె నరసింహనృపా. 94

క. నినుఁ బోలఁగలదె సురతరు, వను చెల లేదనెడివ్యంగ్య మరయఁగ వాచ్యం
బు నతిక్రమించి మించమిఁ, దనరు న్ధర నిది గుణీకృతవ్యంగ్యం బై. 95

క. చిత్రము శబ్దార్థోభయము, చిత్రము, లనఁ ద్రివిధగతులఁ జెలఁగునదియు సం
సూత్రితమగుముందఱ నా, చిత్రాలంకారతతులు చెప్పెడిచోటన్. 96

క. ద్వివిధం బగుధ్వనికృతులం, దవిరళగతిలక్షణాభిధాయోజిత మై
యవివక్షితవాచ్యంబును, వివక్షితాన్యపరవాచ్యవృత్తియు ననఁగన్. 97

క. చను నత్యంతతిరస్కృత, మన నర్థాంతరసమేత మన ద్వివిధతఁ గై
కొనియ వివక్షితవాచ్యం, బినుమడి యగువాక్యపదము లెనసిన నదియున్. 98

చ. ననువుగ వీనిలక్షణ మొనర్తు ధృతిం దిరుఁ డన్న ధృష్టుఁ డ
ధ్వని యభిభూతవాచ్యముగఁ దత్ప్రథమంబు చెలంగు యూవను
ల్మనమునఁ గ్రొవ్వుమానుఁ డనఁ దద్యవనాళిని ద్రుంచు నితఁ డ
ధ్వని యితరార్థసంక్రమితవాచ్యము గాఁగ ద్వితీయ మిం పగున్. 99

తే. అరయ మఱియు వివక్షితాన్యపరవాచ్య, మవనిలక్ష్యక్రమవ్యంగ్యమననలక్షి
తక్రమవ్యంగ్య మన ద్వివిధంబు వీని, లక్షణము తేర్పరించెద లలితఫణితి. 100

తే. ఇతఁడునరసింహుఁడను నెడనిదియవ్యంజ
కంబగుచుధృష్టుఁడనెడువ్యంగముసువరుసఁ
దెలుప లక్ష్యక్రమవ్యంగ్య మిల నలక్షి
తక్రమవ్యంగ్య మిట్లు వేద్యక్రమంబు. 101

తే. అందు లక్ష్యక్రమవ్యంగ్య మమరు శబ్ద, శక్తిమూలం బనఁగ నర్థశక్తిమూల
మన నుభయశక్తిమూలంబు ననఁ ద్రిసంఖ్య, దాల్చు వేర్వేఱ వీనిభేదము లొనర్తు.

క. తనరారు వస్తురూపం, బనఁగ నలంకారరూప మనఁగ ద్వివిధ మై
ఘనవాక్యపదగతత్వం, బున నా ల్గగు శబ్దశక్తిమూలము ధరణిన్. 103

సీ. సమధికం బగునర్థశక్తిమూలము స్వతఃప్రతిపన్నమును గవిప్రౌఢవచన
సిద్ధంబు సుకవినిబద్ధోక్తి సిద్ధంబు ననఁ ద్రిరూపం బగు నవియుం వస్తు
కలిత వస్తుధ్వని యలవస్తుభవదలంకృతిమయధ్వని యలంకృతినిరూఢ
వస్తుధ్వని యలంకృతిస్తుతాలంకృతిధ్వని యన నాల్గుభేదములు వరుస

తే. నొక్కొకటి దాల్ప రతిసంఖ్య నొనరునవియుఁ, దనరుముప్పదియాఱైపదప్రబంధ
వాక్యగతభేదముల నిట్లు వఱలు నుభయ, శక్తిమూలంబు నేక మై జగతియందు.

క. నలువదియొకరూపంబులఁ, బొలు పగునీరీతిభేదముల కాస్పద మై
యలసంలక్ష్యక్రమమున, నలరెడువ్యంగ్యం బశేష మాపాదింతున్. 105

క. అసమవిభావాదులచే, రసధ్వని జనించువేళఁ గ్రమ మొదవమిఁ జెం
పొసఁగు నలక్ష్యక్రమ మై, యొసఁగినవ్యంగ్యంబు దీని కిల భేదంబుల్. 106

క. పదవాక్యవర్ణరచనా, ప్రబంధైకదేశములఁ గృతులఁ బరగుచు నారా
యిది గూడ నలువదే డగుఁ, బదిలముగ వివక్షితాన్యపరవాచ్య మిలన్. 107

క. మును పవివక్షితవాచ్యం, బునఁ గలిగిన నాల్గుభేదములు నివి గూడం
దనరుఁ గృతిజీవశుద్ధ,ధ్వని యేకశతార్థభేదవంతం బగుచున్. 108

క. ప్రకృతంబు లైనయీధ్వను, లొకటొకటిం గూడ నేఁబదొకభేదములం
బ్రకటిత మగుఁ బ్రాగ్భవం, బకట ద్వితీయంబు నేఁబ దగు నీరీతిన్. 109

క. కృతి నన్నియుం నేకైకో, న్నతసముచితసంఖ్య లైకొనఁగ మిశ్రంబుల్
క్షితిషడ్వింశత్యుత్తర, శతత్రయాన్వితసహస్రసంఖ్యఁ జెలంగున్. 110

తే. త్రివిధ మగుసంకరమున సంసృష్టిచేత, నొకటొకటి నాలుగై యివి యొప్పమీఱు
నవనిఁ జతురుత్తరశతత్రయాభిరామ, పంచదశశతభేదప్రపంచగరిమ. 111

క. ఎన్నిక వీనిని లక్ష్యము, లన్నిటికి నొనర్పఁజాల యగు ననుభీతిం
గొన్నిటి కొనర్తు వినుఁడు ప్ర, సన్నులసన్నవవచోవిచారధురీణుల్. 112

అత్యంతతిరస్కృతావివక్షితవాచ్యధ్వని:—

క. ఖరఖురకుట్టనఘట్టిత, ధరణిరజస్థగితసదృశతామదవిచల
త్తరకరతురగోత్కర మై, కర మమరు నృసింహధాటికావాయ మవనిన్. 113

క. ఖరఖురకుట్టనఘట్టిత, ధరణిరజస్థగితసదృశతామదవిచల
త్తరకరతురగం బనునెడఁ, దిరస్కృతస్వార్థ మగునది బహుప్రహిన్. 114

అర్థాంతరసంక్రమితావివక్షితవాచ్యధ్వని:—

ఉ. ఇంద్రసుతుం జయించి నరసేంద్రుఁ డొకమ్మున మత్స్యయంత్రముం
సాంద్రనిరూఢి జేసె నని సంతతము న్వని తత్తఱించి మ
త్స్యేంద్రుఁడు యోగముద్ర ధరియించి చరింపఁ దొడంగె నార ని
స్తంద్రజవంబున న్వివిధశైలగుహాగహనాంతరంబులన్. 115

తే. నరపభూభర్తమత్స్యయంత్రంబు నేయ, నలుకమత్స్యేంద్రుఁడను పెనసాత్మమత్స్య
శబ్దసామ్యంబుచేఁ గల్గుశంకఁ దనరు, వ్యంగ్య మర్థాంతరసమేతవాచ్య మగుచు.

శబ్దశక్తిమూలాలంకారధ్వని.—

క. తమ్మోమలి పద్మిని యఁట, యేకాలముఁ బ్రోచునినుఁడ వీ వఁట నలిదా
నీకరసంస్పర్శనహాన, గాక చెలంగునె నృసింహ ఘనబలసింహా. 117

తే. ఇందుఁ బ్రకృతంబు లగువసుంధరాపతివాచ, కంబు లల పద్మినీనశబ్దంబు లెలమిఁ
గమలినీభాస్కరులఁ జెల్లఁగలుగునుపమ, వ్యంగ్యముగ నీయలంకృతిధ్వని చెలంగు.

శబ్దశక్తిమూలవస్తుకృతవస్తుధ్వని:—

క. ఆపన్నులార చెప్పెద, మీపాలిటికిని హితంబు మెఱయు నృసింహ
శ్రీపాదకమలసేవా, వ్యాపారము మఱపకుండుఁ డాత్మలలోనన్. 119

తే. ఇచ్చట నృసింహపదసేవ నెనయుఁడనెడు, శబ్దశక్తిని బ్రకృతుఁ డౌజనవరేంద్రుఁ
గొలువుఁడతఁ డాపదలు మాన్పుఁ గొలుచువారి, కనెడు వస్తువు వ్యంగ్యమై యొప్పె నిచట.

స్వతస్సిద్ధార్థశక్తిమూలవస్తుకృతవస్తుధ్వని:—

ఉ. చల్లనివాఁడు మానెలవు చందురుమామకు దండి వేఁడుమున్
చల్లనివాఁడు మా యచటి చందనశైలసమీరుఁ డంచుఁ ద
ద్భిల్లవధూమతల్లికలఁ జేరొకని పల్కు నృసింహ మేదినీ
వల్లభ నీవిరోధినృపవల్లభ దుర్గభశైలవాసలై. 121

ఉ. చల్లనివాఁడు మానెలవు చందురుమామ యటన్నఁ దద్వివ
ద్వల్లభమార్గవైభవము వ్యంగ్యము తద్ధ్వనిచేత నాయకా
యల్లకమగ్న యౌ ననుట వ్యంగ్యము తద్ధ్వనిచేత వ్యంగ్యమౌ
నెల్లవిరోధిరాజుల జయించె విభుం డనువస్తు వెంతయున్. 122

వస్తుకృతాలంకారధ్వని:—

మ. సలిలచ్ఛాయఁ గుఱించి యంత్రకృతమత్స్యం బీనృసింహక్షమా
తలనాథాగ్రణి యేసె నంచు విని తద్వంశాధిపుం బట్టినన్
సలిలచ్ఛాయఁ గుఱించి యేయుం డని యంచద్దీప్తిమార్తాండునిన్
బలిమిం బట్టెడు వేగ రాహు విధునిం బైకొన్న చందంబునన్. 123

తే. యంత్రమీనంబు దునుమాడి నట్లు దనుము, ననియు కాఁబోలు రాహువు పుక్కిసిగ్రహింపఁ
దనెడు నుత్ప్రేక్షవాచకం బెనయ లేమి, వ్యంగ్య మగునిట్టి వాక్యార్థవైభవమున.

అలంకారకృతవస్తుధ్వని:—

ఉ. భూరిభుజాప్రతాపగుణభూషణ యోబయనారసింహ నీ
చారుయశోవధూమణికి సారసవైరిముఖంబు తారక
స్మేరనఖాంకురంబు లల శంకరశైలహిమాద్రు లాత్మవ
క్షోరుహము ల్సితాబ్జములు సొంపగులోచనపంకజాతముల్. 125

తే. తనరుసత్కీర్తికాంతకుఁ దారకాదు, లరయ నంగంబులై పేర్కొఁ బరిణమింపఁ
గలుగుపరిణామమునఁ ద్రిలోకములు నిండు, నరసవిభుకీర్తి వ్యంగ్య మనం జెలంగు.

అలంకారకృతాలంకారధ్వని:—

చ. అరిపురభంజనోజ్జ్వలబలాధిక శ్రీనరసింహరాజశే
ఖర భవదీయకీర్తిరుచి గంగ యనంగఁ జెలంగుఁ బొంగుచున్

హారిపవనసంగసంకలిత లై భువనత్రయపూర్ణ లై నిరం
తరతరహంసజాంశుసముదాయ సమన్విత లై వసుంధరన్. 127

తే. రాజశేఖర భవదీయరమ్యకీర్తి, యొసఁగు నలగంగవలె ననుపమచేతఁ
బరఁగుదు నృసింహ నీవు శంకరునికరణి, ననుపమవ్యంగ్య మా నిందు నరసిచూడ.

కవిప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలవస్తుకృతవస్తుధ్వని:—

సీ. ఒంటిగా మడికాసు గుంటిపైఁ గూర్చుండి సంజకెంజాయపెన్జడలు దాల్చి
సొరిది నేకాలంబు సురనదీస్నాతుఁ డై నిద్దంపుబూది మైనిండ నలఁది
యచ్చుగాఁ బులితోలుకచ్చడంబు ఘటించి యొడలఁబాములు వ్రేఁక నోర్పుగలిగి
హాలాహలానలాభీలధూమము గ్రోలి యఱచేత హవ్యవాహనము బూని

తే. నీయశోలక్ష్మిఁ బోలు పూనికలఁ దపము, నేడు నొనరించుచున్నాఁడు నీలగళుఁడు
కానియెడ నేల యతని కీగతిఁ జెలంగ, సరసగుణహార యోబయనరసధీర. 129

క. నరసవిభుకీర్తిఁ బోలఁగ, హరుఁడు దపము సేయుచుండుననువస్తువుచే
సరిగా దాతనికీర్తికి, హరుఁడును ననువస్తు వలరు వ్యంగ్యంబగుచున్. 130

కవిప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలవస్తుకృతాలంకారధ్వని:—

క. మేలిమి నృసింహధరణీ, పాలు ప్రతాపాగ్ని దిశలఁ బ్రబలినఁ గీలా
భీలదవానలమడవుల, పాలయ్యె జలధిఁ బడియె బడబానలమున్. 131

క. జనపతి ప్రతాప మమరఁగ, వనవాటికి నరిగె దావవహ్ని యనెడిచో
మనమునఁ గలఁగియుండుం బలె, ననియెడునుత్ప్రేక్ష వ్యంగ్య మగువస్తువుచేన్. 132

ఉ. అంచితవిక్రమంబున మహాసమరవ్రతదీక్షచేనొ పో
షించినకారణంబుననొ శ్రీనరసింహనృపాల మాజులం
దొంచి మదించి మించు నరిభూభృదకుంఠితకంఠపీఠముల్
ద్రుంచియుఁ వాఁత నంట దలదుక్కిలిపక్షతజప్రవాహముల్. 133

క. అలఘుగతిని బోషించియుఁ, బలె నంటదు రక్త మతనిపటుఖడ్గ మనం
గలిగినయుత్ప్రేక్షవలన, నలఘాండన వేగవస్తు వలరున్ ధ్వని యై. 134

కవిప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలాలంకారకృతాలంకారధ్వని:—

శా. ఆమోదంబున శ్రీనృసింహవిభు దానాంభోనదుల్ సాగర
స్వామిం జెంద యశంబు మేఘములఁ బర్వం గల్గువర్షాశర
త్సామానాధికరణ్యశంక నచట ద్దామోదరుం డొందుని
ద్రాముద్రానుగతప్రబోధములఁ జిత్రం బేకకాలంబునన్. 135

తే. హారికివర్షాశరద్భ్రాంతి యడరున నెడి, భ్రాంతిమదలంక్రియారూఢిఁ బ్రబలునిద్ర
దెలివినున్నట్టులయోగనిద్రలువహించు, ననెడియుత్ప్రేక్షవ్యంగ్యమైయతిశయిల్లు.

కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలవస్తుకృతవస్తుధ్వని:—

మ. అనురాగాంబుధి యుబ్బి వెల్వడినయట్టాపూర్ణఘూర్ణాంబువుల్
దనువల్లిం దిగజాఱఁ గన్నుఁగవ లేఁదళ్కుల్విసాళించుచున్
ననవిల్కానిపురప్రవేశకలనానాళీకదామంబులై
తనరం గోమలి నిన్నుఁ జూచె నరసేంద్రా సాంద్రతేజోనిధీ. 137

క. ఈవాక్యార్థముచేతను, భూవల్లభ నిన్నుఁ గోరి పొలఁతి విరహతా
పావృత్తి నున్న దిపు డను, నావస్తువు వ్యంగ్య మగుచు నతిశయ మొందున్. 138

కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలవస్తుకృతాలంకారధ్వని:—

చ. సురగిరిచుట్టునుం బవరిచుట్టెద వేల దినేశరత్నసం
భరితము దేవతాధనముఁ బాయక కాచెద నంచు నేఁటికిన్
సురతరులం గరాంగుళులఁ జొప్పడఁ దాల్చి యశోభ్రగంగచేఁ
బరఁగి నృసింహుఁడే సుకవిపంక్తులఁ బ్రోవ నిదేల యేరికిన్. 139

క. తనరెడు నీవాక్యార్థం, బున శ్రీనరసింహుఁ డఖిలమును బ్రోవఁగ నా
యనిమిషగిరివలెఁ దగు నను, ననుపమ మగునుపమ వ్యంగ్యమై పొగ డొందున్.

కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలాలంకారకృతవస్తుధ్వని:—

చ. ధరణి ననంతకీర్తియుఁ బ్రతాపముఁ గల్గినరాజ నౌట నిక్
దరణి మనోరవింపమునఁ దాల్చినచుట్టఱికంబు పేర్మినో
కరివరయానకు న్విశదకాంతియుఁ గాఁకయు నై కడంగి బి
త్తర మగు మేనఁ గీర్తియుఁ బ్రతాపము నిల్చె నృసింహభూవరా. 141

తే. నెఱియుఁ గీర్తిప్రతాపాఢ్యు నిన్నుఁ దలఁప, యశముశౌర్యంబుగలిగిన ట్లలరువెలరు
గాఁకయునునను త్ప్రేక్షఁ గాంత నేలు, విరహమునకోర్వదనువ్యంగ్యవిభవమలరు.

కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలాలంకారకృతాలంకారధ్వని:—

చ. చెలువ యదేమి యామగువ చిత్రమునందు నృసింహభూవరుం
గలయ లిఖించువేళఁ బులకంబులు గ్రొంజెమరుం దలిర్పఁగా
నొలవు వడంకు చున్నది సముజ్జ్వలమై నృపాలరూపమున్
వలపులు రేఁచు చున్నరతివల్లభురూపనిభీతిఁ జెందెనో. 143

క. వరుని లిఖించుచు వడఁకెడి, సరోజశరుఁ డనియె యనెడిసందేహమున
న్నరసింహుఁడు మరుకైవడిఁ, బరఁగు ననెడియుపమ వ్యంగ్యభావము నొందున్.

క. ఈవరుసఁ బ్రబంధాదిక, తావేలధ్వనులు బుద్ధి ననుమేయము లౌ
నావల రసధ్వనులు రస, భావప్రకరణములం బ్రపంచితము లగున్. 145

తే. ఇచట మధ్యమకావ్య మై రుచిర మగును, ణీకృతవ్యంగ్యవిభవంబు నిశ్చయింతు
నిదియు నెనిమిదిభేదంబు లెనయు వీని, భవ్యనామంబు లెఱిఁగింతుఁ బ్రక్రమమున.

క. అమరు నగూఢము నపరాం, గము వాచ్యాంగంబు నప్రకాశము సంది
గ్ధము నల తుల్యప్రాధా, న్యముగా కాక్వాక్షిప్తమరుచిరాఖ్యము ననఁగన్. 147

క. వరితాకుచకుంభము గతి, ధ్వని గూఢం బైనఁ గాని వైదగ్ధ్యము లే
మినిఁ దగుమధ్యమకావ్యం, బెనిమిదివగలకు నొనర్తు నిల లక్ష్యంబుల్. 148

అగూఢము:—

క. పరపతితకవాటము లై, పరిపాటితకనకకూటపటవాటము లై
యరినికరపురప్రకరము, లరుదుగ నరసింహుశౌర్య మంతయుఁ దెలుపున్. 149

క. పరిపతితకవాటము లై, యరిపురములు దెలుపుశౌర్య మంతయు ననుచో
నరివరులఁ గెలిచె విభుఁ డని, పరఁగెడివ్యంగ్యంబు గూఢభావము చెందున్. 150

అపరాంగము:—

క. మెడ గ్రుచ్చి కౌఁగిలించును, నొడ లెల్లం బారవశ్య మొందించు నరీ
వడి మోహనిద్రపుచ్చును, బుడమి నృసింహేంద్రు ఖడ్గపుత్రిక యారా. 151

క. రంగుగ నీయెడ ధ్వని యగు, శృంగారము రౌద్రరసవిశేషమునకుఁ దా
నంగం బై పిలసిల్లుచు, సంగతి నపరాంగ మనఁగ సన్నుతి కెక్కున్. 152

వాచ్యసిద్ధ్యంగము:—

క. ధారుణి శ్రీనరసింహుని, నీరంధ్రఘనుగ్వనీలనీరప మమరున్
దారుణతరశరధారా, వారితరిపుశౌర్యసూర్యవైభవ మగుచున్. 153

క. శరధార యనఁగ ధ్వని యై, పరిణత మగుసలిలధారపార్థివునిధను
శ్శరన మనువాచ్యమునకు, ద్వరలో నంగంబు గాఁగ వాచ్యాంగ మగున్. 154

అస్ఫుటము:—

క. శ్రీనరసింహునిభుజప, ద్మానితకౌక్షేయకంబు మహిమండలిలో
నానారిపుభూనాథని, తానార్తకీర్తిదుగ్ధధారలు గ్రోలున్. 155

క. అరికీర్తిదుగ్ధ మానును, ధరణీశ్వరుఖడ్గ నునుసు పర్యాకరశే
ఖగముగలిఁ బోల్చ ననియెడి, సరసోపమకృతులయందుఁ జను నస్ఫుట మై. 156

సందిగ్ధము:—

క. నరసింహు నఖంగురసం, గరమున నెకరించువిప్రులు గడు ముందరగా
నరుగుదు రాయిఁకపడుదురు, శరములు విడుతురు సమగ్రసంభ్రమపరు లై. 157

క. అరివరు లాయితపడుదురు, శరజాలము విడుతు రనిన సమరంబున కో
గిరిగుహాల కరుగనో యన, సరి వ్యంగ్యము లలరుచుండు సందిగ్ధము లై. 158

తుల్యప్రాధాన్యము:—

క. నరసింహేంద్రునిచరణం, బరుణంబుగ సంఘటింపుఁ డరులార భవ
ద్వరమకుటస్ఫురణంబుల, నరుణం బగునతనినయన మటు గాకున్నన్. 159

క. నరసింహేంద్రునకు నమ, స్కారిణం బొనరింప కున్నఁ గాంతారం బే
శరణం బగు ననువ్యంగ్యము, నిర వగువాచ్యంబు సమము లిచ్చటఁ దలఁపన్. 160

కాక్వాక్షిప్తము:—

క. ఒసఁగు నెడఁ గసరు గర్జిలు, నొసఁగి యొసఁగి వెల్లఁబాఱు నొగి నీకరణిన్
విసువక యొసఁగఁగ నేర్చునె, యసదృశగతి నంబువాహ మాబళినరసా. 161

క. ఒసఁగు నెడఁ గసరు గర్జిలు, నెసఁగఁగ నీలాంబువాహ మిల నీవలెఁ దా
నొసఁగఁగ నేర్చునె యనవుడు, నొసఁగఁగ లేదనెడివ్యంగ్యమొగిఁ గాకువగున్. 162

అరుచిరము:—

మ. బలితం బైనమనోజబాణహతిచేఁ బల్మాఱు నిట్టూర్పువలె
కలినీలాలక ప్రాణము ల్వెడలి నేత్రాంభోజమార్గంబునం
గలయం బ్రాఁకుచు వచ్చి యున్నెడఁ ఘనం గన్నీటిచే నడ్డమై
నిలువ న్నిల్చె నృసింహభూరమణ మన్నింపంగఁ బాడింతటన్. 163

క. వీణాక్షి రాకయున్నను, బ్రాణంబులు విడుచు ననెడివ్యంగ్యంబునకున్
క్షోణి న్వాచ్యముకన్నఁ బ్ర, వీణత్వము లేమిఁ దనరు వెస నరుచిర మై. 164

తే. ఇంకఁ గావ్యప్రభేదంబు లేర్పరింతు, వరుస నష్టాదశవిశిష్టవర్ణనములు
గలుగవలయు మహాకావ్యతిలకమునకు, నెలమిఁ బన్నామధేయంబు లెట్టి వసిన.

క. పురసింధునగర్తువనశశి, సరసీవనమధుకరప్రసంగవిహారముల్
పరిణయతనయోదయనయ, విరచనయాత్రాజిదౌత్యాభ్యుపవర్ణనముల్. 166

తే. ఇందు నొకకొన్ని కడమైన నెందిచూడ, నదియు నవని మహాకావ్య మనఁగఁ బరఁగు
మఱియు క్షుద్రప్రబంధనిర్మాణమర్మ, లక్షణము లేర్పరించెద లలితఫణితి. 167

క్షుద్రప్రబంధము:—

క. కలికోత్కలికలు పద్యము, లలరారు విభక్తులుం బదాభాసయుతో
త్కలికలు సరియగుపద మా, నల మాలిని మొదలఁ దగ నుదాహరణ మగున్. 168

క. అందు విభక్త్యాభాసము, లందుఁ జగద్రీతిని దెనుఁ గుదాహరణము పెం
పొందం గలికోత్కలికల, సందీప్తవిభక్తికాలసంప్రాసం బై. 169

క. ముక్తపదగ్రస్తంబై, సక్తాదిమపద్యమై ససంబోధనమై
ప్రోక్తమగుఁ జక్రవాళము, ముక్తమహాధీరశబ్దమోహన మగుచున్. 170

క. ఆచక్రవాళలక్షణ, సూచితమై బిరుదధరితశుభవాఙ్మయమై
యాచక్రవాళవిపుల, క్ష్మాచక్రము నందు బిరుద గద్యము వొల్చున్. 171

క. తరుణీమణిశృంగారము, విరహము మధుమదనగర్వవిభవంబు సరో
వరవనఖేలనములు గల, దరయ న్మంజరి యనంగ నభినుతి కెక్కున్. 172

క. తారక లిరువదియేడును, నారయ నొక్కొక్కపద్యమందుఁ జెలంగం
గూరిచినపద్యమాలిక, తారావళి యనఁగ నభినుతంబై పొల్చున్. 173

మ. ఫణిశుంభద్భుజసారసారసముఖీపంచాయుధాకారకా
రణసంతత్యవతారతారగిరిధైర్యస్థేమదుర్వారవా
రణసమ్రాడ్బలభారభారవికవిప్రస్తోక్తిసంచారచా
రణసంస్తుత్యవిహారహారహారవిభ్రాజద్యశోవైభవా. 174

ఓష్ఠ్యము:—

క. భూమిసుమనోమగద్రుమ, వామాప్రద్యుమ్నభానువంశోద్భవపా
లామీవిభుశుభవైభవ, భీమోపమభీమభీమపృథుదోర్వైభవా. 175

పంచచామరము. ఘనాఘనాఘనాశదాధికప్రగానరంజనా
జనావనాదినాగకల్పసత్కవిప్రసాధనా
ధనాధినాథనందనాబ్జదర్పకాంగవాసనా
సనాతనాఘనాతనాలికార్యధుర్యలంఘనా. 176

గద్యము. ఇది శ్రీహనుమత్ప్రసాదలబ్ధ కవితాసారసారస్వతాలంకార నిరంకుశప్రతిభా బంధుర ప్రబంధపఠనరచనాధురంధర ప్రబంధాంక వేంకటరాయభూషణసుపుత్త్ర తిమ్మరాజపౌత్త్ర సకలభాషావిశేషనిరుపమావధాన శారదామూర్తి మూర్తిప్రణీతంబైన కావ్యాలంకారసంగ్రహం బను మహాప్రబంధంబునందు సర్వరససాధారణనాయకవర్ణనంబును శృంగారనాయికాఖ్యానంబును రీతివృత్తిప్రశంసయుఁ బాకశయ్యాప్రపంచనంబును గావ్యభేదప్రకరణంబును మహాకావ్యప్రకటనంబు క్షుద్రప్రబంధమార్గదర్శనంబు నన్నది ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

నరసభూపాలీయము

కావ్యాలంకారసంగ్రహము - తృతీయాశ్వాసము.

రమణచరణసేవా
పారాయణ యుభయవంశపావన లక్ష్మీ
దారచితభాగధేయ య
పారకృపాసరస రోబపార్థివనరసా. 1

తే. అవధరింపుము లక్ష్మలక్ష్యముల నెల్ల, ననఘ భవదీయ నామధేయాంకితముగ
బహువిభక్తుల నొనరింతుఁ బద్యవితతి, నిచ్చటఁ బ్రబంధజీవితం బెట్టులన్న. 2

తే. మహితకవితావిలాసినీమధురతరవి, లాసవిన్యాసములలీలవాసి కెక్క
నవరసంబుల నెఱిఁగింతు నవరసార్థ, గుంభగంభీరతరవచోజృంభణముల. 3

క. పులకండంబులు గలిపిన, నలు వగుసలిలము రసాయనం బగుపగిదిన్
లలితవిభావాదులచే, నలఘు[1]తరస్థాయిభావ మమరున్ రసమై. 4

స్థాయిభావలక్షణము:—

తే. గరిమ నదులెన్ని గలిసినఁ గప్పుకొనుచు, జలధి గనుపట్టురీతి[2]సంచారిభావ
సంచయము లెన్ని గలిపిన మించనీక, తాన కనుపట్టుభావంబు స్థాయి దలఁప 5

క. ధర శృంగారము హాస్యము, కరుణ[3]యుం వీరము భయానకము బీభత్సం
బురరౌద్ర మద్భుతము, శాంతరసంబును రసము లనఁగఁ దనరుం గృతులన్. 6

క. రతిహాస[4]శోకయత్నము, లతిభీతి జుగుప్స రోష మచ్చెరువు శమం
బతులక్రమమున నివి సాంద్రతము రసస్థాయిభావభావనఁ జెందున్. 7

క. రసములకుఁ దొమ్మిదింటికిఁ, దొసఁగిన యీస్థాయిభావములకు నొనర్తున్
రసికతలక్షణలక్ష్యము, లసదృశరసశాస్త్రవేత్త లౌనౌ ననఁగన్. 8

రతి:—

క. తరుణమణులకుఁ [5]బురుషుల, కరయఁగ సంభోగవిషయ మగునభిలాష
స్ఫురణము మనములఁ బొడమిన, ధరలో నది రతి యనంగఁ దగు నెట్లన్నన్. 9

---

1 వయిన. 2 నిజగతి. 3 ము. 4 కుత్సాహ. 5 దరుణుల.

ఉ. చల్లఁదనంబె చంద్రునకుఁ జక్కఁదనంబె ప్రసూనధన్వికిన్
సల్లలితోరుసౌరభమె చైత్రున కొక్కని కొక్క మేలిమే
యెల్లను గాక నాపతి యదీర్ణగుణాఢ్యుఁడు నారసింహభూ
వల్లభుఁ డట్లు సర్వగుణవైభవ మెవ్వరికైనఁ గల్గునే. 10

హాసము:—

క. వేషాసి [1]యక్రూరము లగు, సాకారవికారచేష్ట లాలోకింపన్
వైకానుమనోవికాస, స్వీకారము హాస మయ్యె వినుమె ట్లన్నన్. 11

చ. అదె యిదె వచ్చె వచ్చె నరసాధిపుఁడాడి యటంచుఁ బాళెము
ల్బెదరి బరీదు దేఁగుచెడఁ జెంపటి ఖానులు వెన్కముందుగాఁ
గదిసి హయాళి నెక్కి హయకంధరము ల్పొడగాన కప్పుడే
చది[illegible] వాజిమస్తముల శత్రు లటంచు భ్రమింతు రెంతయున్. 12

శోకము:—

క. హితజనవిర[2]హవ్యథచే, నతిశయ మై జనులమానసాంభోజమునన్
బ్రతిదినముఁ బొడవుదుఃఖం, బతిభూమి వహింప శోక మగు నె ట్లన్నన్. 13

. . పతుల నృసింహశౌర్యశిఖిపాలుగఁ జేసిన యట్టి పాపపు
న్మతభృతి కంతటం జలము జాలదు నమ్మను దావపావక
ప్రతతులపాలు సేసె నని పల్మఱు రోదన మందువిద్విష
త్సతులకు బాష్పపూరములె చాలు వనానలముల్ హరింపఁగన్. 14

ఉత్సాహము:—

క. అత్యున్నతలోకోత్తర, కృత్యంబులు సేయ వేడి కృతకృత్యు లిలన్
నిత్యము నిల్చు ప్రయత్నం, బత్యంతోత్సాహ మయ్యె నది యె ట్లన్నన్. 15

మ. అసిఁ జెండాడి విపక్షభూమిపుల శౌర్యాగ్రచ్ఛటం గాల్చి శ
త్రుసనస్సారముల్ రణోత్సవములున్ సంక్షుణ్ణముం జేసి వై
ర్యస్పృగాద్రిం బొనరించి ప్రోది గొన యుష్యత్కీర్తి సస్యమ్ము
ల్వెన సిద్ధించునె యంచుఁ బల్కు నరసార్వభౌమయోధావళుల్. 16

భయము:—

క. క్రూరాకారము చూచిన, నారయ నే జనుని హృదయమందు ననర్థాం
కూరాళించిన మగు నది, దారుణతరభయ మనంగఁ దగు నె ట్లన్నన్. 17

చ. అనఘ నృసింహ సేయురి వనాంతర [illegible] గుహాగ్రసుప్తుఁడై
యని మదిలం [illegible] భయయంకుఁడై పాయుచు నా [illegible]

1 యతివికృతము లగు, సాకారాలాపచేష్టితాదులు చూడన్. 2 [illegible].
3 రాజికమున. 4 ఁగా.

దని సతి దెల్పినం దెలియఁ డౌర నిషాదులఁ జూచిహాస్తులం
గని విపినేభపంక్తిఁ గని క్రమ్మఱ నాజియకాఁ దలంచుచున్. 18

జుగుప్స:—

క. పలలాస్థిశోణితాదులఁ, బలుమాఱును జూడ నరుచిభావము లోనం
దళుకొత్తు నిగర్హణ మది, తలపోయ జుగుప్స యనఁగఁ దగు నెట్లన్నన్. 19

చ. తలలు సరోజములై దడు తండము క్రొన్నురు వంత్రజాలముల్
జలఘటు లస్థిఖండములు శంఖములై తగు నెత్తురేర్లలోఁ
గలధకపాలసౌచయము గ్రక్కున నెక్కి చరించు సంగర
స్థలుల నృసింహానిర్దళితశత్రుపసారసమస్తభూతముల్. 20

క్రోధము:—

క. అపకారకారు లగునరు, లపరాధ మొన[1]నే మహోమహానిమనం
బు పరిజ్వలితం బగు నది, యపరిమితక్రోధ మయ్యె నది యెట్లన్నన్. 21

చ. స్థిరభుజవిక్రమక్రమనృసింహ నృసింహ భవత్కరాగ్రధీ
కరకరవాలసిద్ధుఁ డతిగాఢయశోరససిద్ధిఁ గోరి బం
ధురహయసింధురావళుల శోణదుర్గకనర్గళోన్నతి
న్నరబలి వెట్టు దుర్మదసనాంగరిపుక్షితినాథయూథమున్. 22

విస్మయము:—

క. వివిధాపూర్వము లగువ, స్తువులు గనుంగొనినయెడల సుజనునిమది [2]లో
దవిలిన [3]ప్రమోదవిస్తర, మవిరళవిస్మయ మనంగ నగు నెట్లన్నన్. 23

చ. ధరణి నృసింహభూవరుప్రతాపమహాతప మబ్జజాండక
ర్పరములు నిండి తీవ్రగతి బర్వ నఖర్వసగర్వవైరిభూ
వరులు వడంక సాగుడు రవార్యనవవ్యజనాతపత్రవై
ఖరులు దొలంగఁ జేయరుదురు కన్నులఁ జీకటి కప్పుచుండఁగన్. 24

శమము:—

క. నిరుపమవైరాగ్యాదుల, ధిర వై నిశ్చలత పూని హృదయము తిర సై
నరులకుఁ బరిణామిఁ జెందిన, ధర్మలో నది శమ మనంగఁ దగు నెట్లన్నన్. 25

ఉ. ఘోరభవాదిదుఃఖములఁ గుందఁగ నీక నృసింహుఁ డౌర దు
ర్వారఫలప్రదం బగువిరక్తిసుఖం బొసఁగెచె నంచు నీ
వైరులు మౌను లై వినవాటిని సీవ గురుండ వంచు నీ
పేరిటి యక్షరంబులె జపింతురు శ్రీనృసింహభూవరా. 26

1 గా. 2 గం. 3 విస్తారంబది, యు.

స్థాయిభావకారణము:—

క. ఈరసముల కుత్పాదన, కారణము విభావ మనఁగ గల దది ద్వివిధం
బై రంజిలు నాలంబన, మారయ నుద్దీపనంబు నన [1]గ ధరిత్రిన్. 27

విభావస్వరూపము:—

క. వనితయుఁ [2]బతియును నాలం, బన మగు నుద్దీపనంబు ప్రాయంబును సొ
మ్మును జేష్టయు మదనాదులు, నన దగు నేర్పఱతు వీని కగులక్ష్యంబుల్. 28

ఆలంబనవిభావము:—

ఉ. అలరులతిన్ రతీశు దమయంతి నలు న్నలు వొంద ముందుగా
నలువ సృజించి యందుకతనం దనచేయుట కెల్లఁ దీటి నే
ర్పలవడ నీలతాంగి నరసాధిప నిన్నును గూర్చి ప్రేమసం
కలితముగాఁగ దంపతులు గా నొనరింపఁగఁ బోలు నెంతయున్. 29

ఉద్దీపనవిభావము:—ప్రాయము.

మ. వరవక్త్రేందుసులాసకృన్నవవయోవర్షావసానంబునం
దరుణీశైశవసింధు లింకునెడఁ దత్తత్కాలలక్ష్యంబు లా
వరపాంతస్థితగండశైలము లనం జందోయి యంతంతకుం
బరఁగుం దత్క్రమశోభ రేఖ లనఁ గన్పట్టు న్వళీపుంజముల్. 30

సొమ్ము:—

క. వెలఁదికి మణితాటంకము, లలరున్ దిగ్విజయకాంక్ష నతనుఁడు చూపుం
జిలుకులు నిశాతములుగా, నలవడ పడెఁ దీముశాణ యంత్రము లనఁగన్. 31

చేష్ట:—

చ. సుదతి నృసింహుని న్మరల చూచె విలాసవివర్తితాస్యయై
వదలని ప్రేమ వెన్తవిలి వచ్చె ముఖేందుఁ డటంచు భీతిచేఁ
జెదరి గిరీంద్రదుర్గములు సేరిన ఏకటి వోలె వాసనా
స్పద మగువాలుఁగొప్పు వలిచన్నులపై నసియాడుచుండఁగన్. 32

కటక్షములు:—

చ. చిగురుఁగటారితోఁ జెఱకుసింగిణితో నలరంపగుంపుతో
నిగనిగమించుచెంగలువ సేజముతో వడిఁ జిల్కతేజిపై
మగఁటిమి నిక్కి నూరుఁ దయి యూరుఁడు కోకిలకంఠకాహళుల్
సొగద లతాంగిపై నెదరె నేఁడు నృసింహ యొఱుంగఁ జెప్పితిన్. 33

---

1 గారతికి. 2 పురుషుఁడు.

క. కారణ మైనవిభావము, చే రస ముత్పన్న మైనఁ దెలుఁగెడిదానం
బ్రారూఢకటాక్షాదిక, మారయ ననుభావ మయ్యె నది యెట్లన్నన్. 34

మ. అలసాలోలము లై యచంచలము లై యాకేకరాగ్రంబు లై
యలఘుప్రీదము లై యనిందితము లై యానందపూర్ణంబు లై
సులభాసాయము లై సుతీక్ష్ణరుచు లై సువ్యక్తరాగంబు లై
చెలువం బొందెడుచూపు లింతి కెఱపెన్ శ్రీనారసింహేంద్రుపైన్. 35

క. పరగతసుఖదుఃఖాదుల, నరయఁగ భావించి యట్ల యలరుట సత్త్వ
స్ఫురణము తద్భవభావము, లరయఁగ సాత్త్వికము లయ్యె నవి యెట్లన్నన్. 36

ఉ. స్తంభ మచంచలత్వ మవశత్వ మగున్ బ్రళయంబు దృగ్జలో
జ్జృంభణ మశ్రు వౌఁ జెమట స్వేదము గద్గదవాక్యవైఖరీ
గుంభము నిస్స్వరత్వము తగుం బులకం బన రోమహర్షణా
రంభము కంప మా వడఁకు రామకుఁ బాండురుచుల్ వివర్ణతల్. 37

క. తలఁపఁగ రసకార్యము లై, జలజాక్షులయందుఁ బొడము సాత్త్వికభావం
బుల కెనిమిదింటి కేర్పడ, నలరింతుం గడఁకతో నుదాహరణంబుల్. 38

స్తంభము:—

చ. కలికి నృసింహభూవరునిఁ గన్గొని నిశ్చలగాత్రవల్లి యై
యలరు విలాసచేష్ట లొలయం గలయంగ నటింపఁ జేయునా
వలపులసూత్రధారుఁ డనవద్యనృపాకృతిఁ జూచి తాను ని
శ్చలత వహింపఁగాఁ గదలఁ జాలనిజంత్రపుబొమ్మయో యనన్. 39

ప్రళయము:—

ఉ. ఇత్తఱి నీతలోదరి వహించె నచేతనవృత్తి శారదా
చిత్తముఁ జూఱగొన్న నరసింహుఁడు నేఁడు నియోగపాంసునా
గుత్తపుగుబ్బలాఁడి పలుకుంజవరాలివలెం జెలంగఁగా
నిత్తరళాక్షిచిత్తము నహీనరసోన్నతిఁ జూఱవెట్టెనో. 40

చ. మగువకు నంగజానలసమగ్రము లౌనులివేఁడి యూరుపుం
బొగ లెగయ న్జనించుగతి ముత్తెపుఁజిప్పలఁ బోలు తెప్పల
న్నిగడు నుదశ్రుపూరములు నేత్రసరోరుహనాళచాతురిం
డిగియె నృసింహ యింకఁ దరుణీమణిఁ గౌఁగిట నాదరింపుమీ. 41

స్వేదము:—

చ. పలికిఁ జెమర్చె మేను జలజాతదళాక్షి పయస్సముద్రము
ద్రితవసుధాధురంధరుని శ్రీనరసింహుని భావవీథిలోఁ

ప్రతిదినము న్వహించు నతిభారము వంకనొ కాక సంతతా
యతదయమాత్రశస్త్రభవపావకకీలలవేఁడివంకనో. 42

చ. అమరఁ బరాంగనానఖముఖాంకితుఁ డైననృసింహభూవరుం
గమలదళాక్షి చూచి తమకమ్మున దూఱెద నన్న గద్గద
త్వముచేఁ బొసంగ వయ్యొ నతివాక్యము లాంతర మై చెలంగునె
య్యము హృదయేశు దూఱవల దంచు నిరోధ మొనర్చెనో యనన్. 43

రోమాంచము:—

చ. కలికి నృసింహునిం దలఁచఁగా నెలమిం బులకప్రకాండము
ల్మొలచె మనోజకేళికుఁడు మోద మెసంగఁ గురంగనాభపం
కిల మగునింతిగాత్ర మను క్షేత్రమున న్వెలయంగఁ జేయఁగన
స్ఫలితమనోమనోజ్ఞనికాయము లీక్ష లెత్తెనో యనన్. 44

కంపము:—

చ. చెన్నగు శ్రీనృసింహవిభుఁ జిత్రపటంబున వ్రాసి బింకపుం
జన్నులమీఁద జేర్చుకొని చాల వడంకఁ దొడంగె బాల దాఁ
గన్నులవింటివాఁడు త్రిజగంబు జయించెద నంచుఁ గోరి చే
నున్నకృపాణవల్లిక మహోజ్జ్వలత న్జళిపించెనో యనన్. 45

వైవర్ణ్యము:—

ఉ. మానవతీలలామ యసమానసముజ్జ్వలగాత్రవల్లి పైఁ
గానఁగ నయ్యెఁ బాండుతరకాంతి నిరంతర మై మనంబునన్
శ్రీనరసింహభూవరు ధరింపఁగఁ దద్వదనేందుమండలీ
మానితచంద్రికారసనమాజము పైపయిఁ బర్వెనో యనన్. 46

క. అహారహము రసోత్పత్తికి, సహాయభావంబు నెలమి సంచారు లగున్
మహి నవి ముప్పదిమూఁడై, మహితము లగు వీనికిం గ్రమం బేర్పఱతున్. 47

శా. నిర్వేదశ్రమదైన్యశాద్యములు గ్లానిత్రాసశంకాత్రిరు
గ్గర్వావేగధృతిస్మృతు ల్చపలతోగ్రత్వావహిత్థాత్రపాం
తర్వైక్లబ్యమదోత్సుకత్వమతినిద్రామోహబోధాంతము
ల్సర్వాలస్యవితర్కసుప్త్యసహకాధ్యానశ్రమాపస్మృతుల్. 48

క. ఈపరుసఁ ద్రయస్త్రింశ, ద్భావములకు లక్షణము లుదాహరణంబుల్
వావిరి నొనర్తు నీయెడఁ, గేవలశృంగారసూత్రకీలితఫణితిన్. 49

క. నిరుపమదుఃఖేర్ష్యాదుల, నిరతము జనియించు నరతి నిర్వేద మగున్
సురతగమనాదిసంభవ, సరసస్వేదాంబులహరి శ్రమ మెట్లన్నన్. 50

నిర్వేదము:—

క. శిలలు మణిభూషణంబులు, చెలువగు హారములు జలధిఁ జిందినచినుకుల్
తలిరాకుఁబోఁడి నా కగు, సులభదయానిధి నృసింహుఁ జూడక యున్నన్. 51

శ్రమము:—

క. నరసేంద్రుఁ జూడ రయమున, నరుదెంచి లతాంగి శ్రమజలాపూరిత యై
సరసేందుకిరణపరిణతిఁ, గరఁగిన నెలచట్టుబొమ్మకై వడి నమరెన్. 52

క. బల మఱి యరికిఁ దయ రాఁ, బలుకుట దైన్యం బనంగఁ బరఁగు న్మదిలోఁ
గలకోరిక చేకూఱమిన, నల వెఱుఁగక యునికి జాడ్య మగు నె ట్లన్నన్. 53

దైన్యము:—

క. మదన మదిరాక్షి లక్ష్మి మె, మొదలఁ బురాంతకుని నీట్లు మోయించిన నీ
కిది మొదలు కరుణఁ జూడుము, సుదతి న్నరసింహుఁ గూర్పు సుకృతము గల్గున్.

క. కదు శక్తి యెడలి బడలిక, నడలుట యది గ్లాని యయ్యె నాకస్మికమై
పొడము భయంబునఁ జిత్తము, తడఁబడు టది త్రాస మనఁగఁ నగు నె ట్లన్నన్.

గ్లాని:—

క. నిండదె బడలిక మును చను, కుండలబరు వాఁగలేని కోమలి మేనం
గొండంతవలపు పుట్టిన, గండరగండాంక యోబఘననరసింహా. 56

త్రాసము:—

క. మరుఁ జిత్రలిఖితుఁ గని బి, త్తరి వెఱవఁ బరాగభూతిఁ దగ సిడి చిగురా
కరయ దిగఁ దుడిచి యలులకు, విరిబోనము వోయఁ దెలిసె వెఱపు నృసింహా. 57

క. తనకు ననిష్టం బగునో, యని గొందుకుట శంక హృదయమందలితాపం
బినుమడి యై వెలిఁ బర్విన, ననయముఁ దనుపెద యార్తి యగు నె ట్లన్నన్. 58

శంక:—

క. చిలుకలపలుకో యని విన, గలుకుం జెలికలుకుఁ దలఁకు నద్దము చూడం
గలువలచెలికాఁడో యని, చెలువ వియోగంబుకతన శ్రీనరసింహా. 59

ఆర్తి:—

క. వెడిదపుమదనజ్వరమున, మిడిసి పడుఁ హారలతలు మృగలోచనకున్
వెడపిలుకువింటిజోలల, వడువున నలి నింక నేఁచ వలదు నృసింహా. 60

క. ఎందును గృతాపరాధుల, యందు మనం బెరియ రోష మగు నది యొరుల్
నిందించి తన్నుఁ బొగడుచ, మందోన్నతి గర్వ మయ్యె మహి నె ట్లన్నన్. 61

రోషము:—

క. నిలునిలు మనంగ నెచటికిఁ, బోలఁగాదు నరసింహుఁ డింతితోఁ గూడినఁ జా
లలరు భవదీయచాపము, కలంగానుగఁ ద్రిప్పి పిప్పిగాఁ గావింతున్. 62

గర్వము:—

క. ప్రతియె కలంకాంకితునకు, సతి యగురోహిణియుం నతనుసతి యగురతియుం
జతురన్నృసింహునిఁ జెందిన, యతిధన్యకు సాటి ననుచు నంగన నవ్వెన్. 63

క. క్రమమున నిష్టానిష్టా, గమజమనస్సంభ్రమంబు గన నావేగం
బమరఁగ మనము కృతార్థ, త్వముఁ జెందిన ధృతి యనంగఁ దగు నె ట్లన్నన్. 64

ఆవేగము:—

క. పతి హారము నిడ జారలే, కతనుసితనుసిద్ధిఁ గోరి యల రతివ్రతసం
గతి వతువరము గైకొను, గతిఁ గేలన దాల్చి నృపతిఁ గనుఁగొన నరిగెన్. 65

ధృతి:—

క. నరసేంద్రుఁడు రా కుండినఁ, బరువడి భావింపఁ గలుగుభాగ్యమె చాలుం
జరితార్థనైతి మరునకు, గిరునరుఁ బ్రియ మేల పల్కఁ గీడ్పడి నాకున్. 66

క. స్మృతి యగుఁ బూర్వానుభవ, స్మృతి రాగద్వేషజనిత చేష్టాద్యనవ
స్థితిచాపల మెగ్గొదవిన, నతిచండత యుగ్రభావ మగు నె ట్లన్నన్. 67

స్మృతి:—

క. నాఁటిపరిరంభసౌఖ్యము, నేటికలెం బాయ దాత్మ నిండి తొలఁకుచున్
బోటి నృసింహునిఁ బాయని, పాటలసుమగంధులెంత భాగ్యాధికలో. 68

చాపలము:—

క. వనిత నృసింహునిఁ గనుఁగొని, చనుగుబ్బలమీఁదివలువ చక్కఁగ దిద్దున్
జనఁ జూచు మరలుఁ జెలితోఁ, బనిలేమియుఁ బలుకు నురముపయిఁ జెయి సేర్చున్.

ఉగ్రత:—

క. వలదు వల దేఁచఁ గలువల, చెలికాఁడ నృసింహుఁ గూర్పుచెలిఁ గాకున్నన్
బోలఁతుక నిట్టూర్పుఁబోగ, ల్వెలువడి నీబింబ మెల్ల వెస మాయించున్. 70

క. భువిలో నాకృతిగోపన, మవహిత్థ మనంగ ముదుఁగు టది త్రపమతికిన్
వివిధోపాయాభావా, ద్యవిరతభంగము విషాద మగు నె ట్లన్నన్, 71

అవహిత్థ:—

క. హారములు గంగఁ నరస, త్సారమణుని జూడి యొక్కసతి పులకలు పై
నీక తెత్తిన దాఁచును, సారెకు హారాంబుజనితశైత్యం బనుచున్. 72

క. వనిత నృసింహేంద్రుఁ బరాకునఁ జేర్కని శిరము వంచుకొనుఁ జెలియెదుటన్
గనిపించె భావ మని హా, మనయమముఁ గుచదుర్గపసతి నాఁగిపభంగిన్. 73

విషాదము:—

క. అలరులు మరునమ్ములు హిమ, జల మిందుకరోదితంబు శత్రువు దలఁపం
జలిగాడ్పు శ్రీనృసింహుం, దలఁగినవాఁ డెట్లు మాను నతివకుఁ గాఁకల్. 74

క. మదము మదిరాదికృతన, మ్మదమోహవ్యతికరంబు మఱి యౌత్సుక్యం
బదన సమయాక్షమత్వము, మది నర్థవినిర్ణయంబు మతి యె ట్లన్నన్. 75

మదము:—

క. అమరునృసింహునివనమున, నమితాసవరసము లాని యలియావతముల్
భ్రమియించు నాఁడు బాడును, రమణులతోఁ గూడి సాంద్రరాగస్ఫూర్తిన్. 76

ఔత్సుక్యము:—

క. పరుఁ బిలువఁబనిచి యెప్పుడెప్పు డరుదెంచునో యనుచుఁ దలఁచి యభిముఖయగుచిం
తరి యింతపరాకైనను, నరయఁ దదాలోకవిఘ్న మగు ననుభీతిన్. 77

మతి:—

క. చెలువరో శ్రీనరసింహుం, దలనాఁటి నృసింహమూర్తి యగుఁ గాకున్నన్
దలఁచినతావులనెల్లను, నెలకొని సాన్నిధ్యమొందునిపుణత గలదే. 78

క. జగతిం జిత్తనిమీలన, మగు నిద్ర యనంగ మూర్ఛ నందుట మోహం
బగు బోధ మెఱుకఁ జెందుట, యగణితస్మృతియత్న మంత మగు నె ట్లన్నన్. 79

నిద్ర:—

క. కలనైన శ్రీనృసింహునిఁ, గలయంగల నంచుఁ గలికి కన్నులు మొగిచెం
జెలి బాహ్యేంద్రియపక్షమున, నలరు మనం బరుగ కుండ నాఁగినభంగిన్. 80

మోహము:—

క. అతనుశరహతుల సొరిగెను, సతి విరహతపస్సమాధిజనితవ్రత యై
ధృతి శ్రీనృసింహుఁ దలఁపఁగ, మతి తన్మయ మగుచు మేనుమఱచినభంగిన్. 81

బోధము:—

క. తరణికులాధిపయశ, స్తరుణి జడత్వంబు మాని సంఫుల్లసితాం
బురుహాక్షియయి జృంభిత యై, చిరగతి మేల్కనియె శ్రీనృసింహుఁడు గలుగన్. 82

స్మృతి:—

క. వల పెటికి రాఁడు కోఁగిట, నలమఁడు నరసావనీంద్రుఁ డని పగవఁజూమీ
చెలులును జిలుకయుఁ జెప్పరె, వల నగునో యనుచుఁ గొంత వగచెద నాత్మన్. 83

క. ముద మిష్టలాభభవము, మ్ముద మగుఁ గర్తవ్యకార్యమందోద్యోగం
బది యలసత సందేహా, భ్యుదయబహుత్వము వితర్క మొగి నె ట్లన్నన్. 84

మదము:—

క. అలుకై కింశుకశిఖలోఁ, బెలుఁగుచు మున్నెంతతపముఁ జేసెనొ చెలి నే
నలి నరసింహునియురమునఁ, జెలువగు చెంగల్వదండ చేరువ గలిగెన్. 85

ఆలస్యము:—

క. చెలు లాహారాదులకుం, బిలిచిన నరగంటఁ జూచుఁ బ్రియుఁడు నృసింహుం
డలఘున్నృపకుంజరుం డని, యలినంతల కుంభినీత్వ మందెనొ తానున్. 86

వితర్కము:—

క. చెలు లెఱుఁగ రాదు భావము, చెలు లెఱుఁగక యున్న మరునిచే రాయిడి యౌఁ
జెలులును మన సౌకటైనను, వల పెఱిఁగి నృసింహవిభుఁడు వచ్చునొ రాఁడో. 87

క. అతినిద్ర సుప్తి యితరుల, యతిశయము సహింప కుండు టది యీర్ష్య యగున్
హితవస్తువు చేకూడమి, నతులాధ్యానంబు చింత యగు నెట్లన్నన్. 88

సుప్తి:—

క. లలన నృసింహునికౌఁగిట, నలసియొ పవ లెల్ల నిద్ర నందెడి నెలమిన్
గలపొందున రే ముద్దులు, గులికి పగ ల్నిద్రవోవు కుముదినివోలెన్. 89

అసూయ:—

క. ఈవిభుఁ డెందంబె తనమే, లేవేళను బొందుశోభ యొనయ నాకున్
వావిరిఁ గీర్త్యంగన యని, శ్రీ వెలయు నృసింహునొద్దఁ జిరతరలీలన్. 90

క. నలి చెక్కుటఁ జెయి సేర్పఁగ, నతులకరాంగుళులు పొంజనాశ్రుయుతము లై
దలిపలి బొనట మించిన, శతపంచశరమ్ము లనఁగఁ జెలఁగు నృసింహా. 91

క. అనయంబుఁ జేతనాచే, తనవృకమనోభ్రమంబు ధర నున్మాదం
బనఁ బొల్చు ధాతుచలనము, దనర నపస్మార మనఁగఁ దగు నెట్లన్నన్. 92

ఉన్మాదము:—

క. నినుఁ బ్రార్థించెద భ్రమరమ, చని నరసింహేంద్రుఁ దెమ్ము చన వల దోహో
చనిన నృపాలుముఖాంబుజ, ఘనవాసనఁ దగిలి నీవు గ్రమ్మఱవు గదా. 93

అపస్మృతి:—

కి. మదనగ్రహంబు సోఁకెను, సుదతీమణి దీర్ఘదృష్టిఁ జూచెనుఁ జెలులన్
ము న్మొదిప కఠఁ గట్టుఁడు, మదపతికి నృసింహనామమంత్రముకతనన్. 94

క. థరవగు నీభావంబులు, పరఁగెను ననుభావములు విభావంబులు న
న్యరసంబులకుం గల వని, విరచింపఁగ నొల్ల నింక విస్తరభీతిన్. 95

తే. ఇంక శృంగారచేష్టల నేర్పరింతు, నవియు నష్టాదశాఖ్యలై యలరుచుండు
లలితగతి వీనినామముల్ లక్షణములు, క్రమముతోఁ దెల్పి వీనిలక్ష్యము లొనర్తు.

క. ఇల భావహావహేలా, విలాసమాధుర్యధైర్యవిభ్రమలీలా
కిలికించితమోట్టాయిత, లలితాదులు చేష్ట లగుఁ దలంపఁగ మఱియున్. 97

తే. వెలయు బిబ్బోకవిచ్ఛిత్తి విహృతచకిత
హసితకుట్టమితకుతూహలాదు లనఁగఁ
గలవు మఱి యందు భావంబు వెలయుచుండు
మహి రసజ్ఞానయోగ్యతామాత్ర మగుచు. 98

క. అది యీషద్వ్యక్తముగా, సుదతులయెడ హావ మయ్యె సువ్యక్తం బై
పొదలిన ననవరతంబును, నది మిక్కిలి హేల యయ్యె నది యెట్లన్నన్. 99

భావము:—

చ. వరుఁ డని పేర్కొన న్నరము వాంచుఁ దళోదరి సాలభంజికా
పరిణయ వేళ నెచ్చెలులఁ బాయక యెప్పటియట్ల కేళికాం
తర మొనరింపఁ బోదు చనెనా యెదఁ బయ్యెదఁ జేర్చి సిగ్గునం
బరఁగుఁ బ్రియాంగనానుకృతి భావన కేలికిఁ గాఁగ నిచ్చలున్. 100

హావము:—

చ. పడఁతి నృసింహుగీతములు పాడెడువేళ నృసింహునామము
న్నుడువదు సిగ్గుతో గురుజను ల్నరనాథుగుణప్రశంస లే
ర్పడ నొనరించుచో నుచితభక్తిమెయి న్గురు సేవ సేయునై
వడి వడి నాలకించుఁ దల వాంచుఁ బరాకగుఁ గొంత వింతగన్. 101

హేల:—

ఉ. మేలము లాడుచుం గడు నమేలము లై చెలులెల్లఁ గూడి యో
బాలిక శ్రీనృసింహనరపాలు వరించెదవే యటన్న నీ
లాలక యంగవల్లిఁ బులకాంకురము ల్నన లొత్తె నే మనం
జాలక యూర కుండె ననిశంబు త్రపావృత యై [1]నక్కైపడిన్. 102

క. పతిఁ గనఁ దాత్కాలిక మగు, నతులవికారము విలాస మగు సొమ్ములు లే
కతిరమ్యత్వము దలఁపఁగ, నతివలకు న్మధురభావ మగు నె ట్లన్నన్. 103

విలాసము:—

క. ఇరుగడల వెదలి సుడిగొని, తరళము లై వెలికి బెళికి తళతళ మనుచున్
బరఁగునుదారపుఁజూపులు, హరిణాక్షి నృసింహవిభుని కారతి సేసెన్. 104

[1] చెలంగుచున్.

మాధుర్యము:—

చ. కనుఁగవ కెంపు సాంద్రనఖగౌరతయుం జెలువొందు నొక్కయం
గన రతివేగశీర్ణమణికంకణనూపురహారవల్లి యై
మునుపటికన్నఁ బొల్పగు సముజ్జ్వలతం దగెఁ బాంసుపత్త్ర యై
కొనల నిగిర్చియున్న యలికోమలవల్లి మతల్లియో యనన్. 105

క. కులశైలాద్యవిలంఘన, మిల ధైర్యం బొడలఁ దొడవు లిడఁ దడఁబడినన్
దెలియఁగ విభ్రమ మధిపుని, యలఘుగుణానుకృతి లీల యగు నె ట్లన్నన్. 106

ధైర్యము:—

మ. అతులైశ్వర్యసమగ్రుఁ డైన నరసింహాధీశ్వరుం డేడ నీ
పితృవాచాపరతంత్ర నైప్రతతలిం జెం పొందు నేనేడ నా
క్షితిపాలాగ్రణిపైఁ బ్రసక్తముగ నాదిత్తంబు సంధించినాఁ
డతనుం డక్కట నేఁటనుండి విషమాస్త్రాభిఖ్యుఁ డౌ నెంతయున్. 107

విభ్రమము:—

చ. అదన నృసింహభూమిరమణాగ్రణి వచ్చినసంభ్రమంబులో
సుదతి నభోవలగ్నమునఁ జుక్కలపేరిటికంఠమాలయుం
బొదలుకుచాచలంబుల సముజ్జ్వలమేఖలయున్ ధరింపఁగా
నది క్రమ మయ్యెఁ దొయ్యలికి నక్రమ మయ్యె విలాసవైఖరిన్. 108

లీల:—

చ. ధర నకలంకభావమునఁ దామరసాహితునిన్ జయించు నా
హరిపదసక్తయై వెలుఁగు నారయఁ బ్రాజ్ఞులకు న్వసుంధరా
సురతరుజాతనాభ్యుదయశోభ యొనర్చు యశఃపురంధ్రి యా
వరుఁ డగు శ్రీనృసింహుగుణవాసనఁ దానుఁ జెలంగు నైపడిన్. 109

క. అరు కలుక ముదము నశ్రుఘ, గలిసినఁ గిలికించితంబు గదు నిష్ట కథా
దుల నింగిత మెఱిఁగించుట, దలఁపఁగ మోట్టాయితంబు దగు నె ట్లన్నన్. 110

కిలికించితము:—

చ. పతి రచితాగసుం డదిరిపాటున వచ్చి దృఢోపగూహన
స్థిర నధరప్రవాళము గ్రసింప ససంభ్రమలోలహస్త యై
మతకరి చాలుఁ జాలు నిఁక మానెన రాకు మటంచు నల్కతో
నలిన లోమ ల్నుడించె నయనాంబువు తెప్పల నవ్వొలించుచున్. 111

మోట్టాయితము:—

చ. చెలులు నృసింహుగీతమును జేరఁగా నవరంజిపీఠిలోఁ
పలఁ బలికింప నూర్చుచును బాలిక యూర్పులచేత దీపికా
కలిక చలింప నెచ్చెలులు గంటిరె మీమృదుగానలక్ష్మికిం
దెలియఁగ మెచ్చుచున్నయది దీపియ యంచు హసించు నెంతయున్. 112

క. భాసురతనువల్లివి, న్యాసము లలితమ్ము సొమ్ము లల్పము లయ్యున్
భాసిల్లెదు శృంగారివి, కాసము విచ్ఛిత్తి యయ్యె గన నెట్లన్నన్. 113

లలితము:—

చ. వడియుం గ్రమంబుతోడి భుజవల్లి మృదంగముమీఁదఁ జేర్చి కీ
లెడలిననూపురంబు ఘటియింపఁగ దూతికరారవిందముం
దడు గిడి కంపితస్తనయంబున నూర్పరదోఁప నింతి య
య్యెడ నటియించి నిల్చె సభ యెల్ల ననంగునిపాలు సేయుచున్. 114

విచ్ఛిత్తి:—

చ. పరిమితభూషణంబులును ఫాలముపై నెలవంక నామముం
బరఁగ నొయారియై నయనపర్వ మొనర్చె వధూలలామ తా
విరళగణేయతారలు నవీనతరేందుకళావిలాసము
న్వరుస వెలుంగఁగా విదియనాఁటివిభావరి పొల్చుకైవడిన్. 115

క. వరునికరయం దనాదర, పరయఁగ బిబ్బోక మయ్యె ననుమతిఁ బలుగం
దర మగు తగువేళల ను, త్తర మొసఁగమి విహృత మనఁగఁ దగు నెట్లన్నన్. 116

బిబ్బోకము:—

చ. అతఁడు గుణాభిరాముఁ డతఁ డంగజసన్నిభుఁ డంచు నెచ్చెలు
ల్పతి యగు శ్రీనృసింహనరపాలు నుతింప లతాంగి నీటుతో
శ్రుతులఁ గరాంగుళు ల్సొనిపె శోభనతచ్చరితాభిపూర్ణ మై
యతిశయ మందుకర్ణయుగమం దవకాశ మొనర్చుకైవడిన్. 117

విహృతము:—

ఉ. బాలిక యల్కతో మరలి పల్కక యుండియుఁ బ్రాణనాథుఁ డ
వ్వేళ తుమ్మునం బొనర్పఁ గడువేగ చిరాయు వటంచుఁ బల్కఁగాఁ
బాలిక రోషముం బ్రణయసంభ్రమము న్మది దొమ్ములాడ నీ
లాలకకుండలద్వయ ముదగ్రగతిం ఘటియించె వీనులన్. 118

క. అలుకుట చకితము నవ్వుచు, నలరుట హసితంబు రతుల నలిసమ్మర్దో
జ్జ్వలసౌఖ్యము కుట్టమితము, లలనకుఁ జపలత కుతూహలం బెట్లన్నన్. 119

చకితము:—

చ. అడుగిడి నిల్చునిల్చి చెలి కానుక వెట్టు నదల్చి సిగ్గునం
దడఁబడుఁ గాంతుఁ డున్నమణిధామ మొగిం జొరఁ జాల కెంతయు
న్వడఁకు గృహంబు సొచ్చియుఁ గవాటము దాపున నిల్చి నెచ్చెలు
ల్వడిఁ బిలఁ జూచినం బెనఁగు వారిజలోచన మౌగ్ధ్యసంపదన్. 120

హసితము:—

చ. వదనసరోజవాసనకు వచ్చినతేఁటి నదల్చి చూడఁగా
నది యసితోత్పలంబు లని యక్షుల వ్రాలఁగఁ జే విదుర్పఁగా
నది మరలం బయోజ మని హస్తయుగంబున వ్రాలె నవ్వె న
మ్మదవతి యేమి సేసినను మాన దిదేమి యటంచు నెంతయున్. 121

చ. కెరలి ప్రియుండు మోవిపయిఁ గెంపులు నింపుటఁ బారవశ్యత
న్వెత నెఱుంగ లేక పిదప న్నిలువద్దము చూచి సిగ్గునం
దరుణి చెలు ల్గనుంగొనిరొ దా రిక నే మని యాడుకొందురో
వెరసి నటంచుఁ జిల్కకు నవారణ ముద్దులు వెట్టు సారెకున్. 122

కుతూహలము:—

చ. కలికి నృసింహభూవిభునిఁ గాంచి నవప్రణయాభిరామ యై
కలితకరాబ్జకేళికమలంబు భ్రమింపఁగఁ జేసె విభ్రమం
బలవడఁ బ్రాణనాథు హృదయాబ్జము ని న్నెడఁబాయ లేక యి
ట్లెలమి భ్రమించుచున్న దని యేర్పడఁ జెప్పెడిచంద మందఁగన్. 123

తే. మఱియు శృంగార మంగనామణులయందు, నంకురితపల్లవితపుష్పితాదిభేద
వర్ణితాకృతి యై దశావస్థ[1] లయ్యె, వీనినామక్రమంబులు విస్తరింతు. 124

క. ఇలఁ జూచుట చింతించుట, తలఁచుట గుణవినుతి యరతి తాపము లజ్జా
స్ఖలనము గమనము మూర్ఛయు, నల ధన్యత యన నవస్థ లగు నె ట్లన్నన్. 125

చక్షుఃప్రీతి:—

మ. అనురాగాంబుధి యుబ్బి వెల్వడినయ ట్లాఘూర్ణఘర్మాంబువుల్
దనువల్లిం డిగజాఱఁ గన్నుఁగవ లేఁదమ్ము ల్విపాళించుచున్
దనవిల్కానిపురప్రవేశకలనానాళీకదామంబు లై
తనరం గోమలి నిన్నుఁ జూచె నరసేంద్రా సాంద్రతేజోనిధీ. 126

చింత:—

మ. అరవిందంబు విలాసమందిరము నీహారాంశుఁ డేలోదరుం
దరయ న్గోత్రవిరోధ మేటికి ననర్హ్యం బంచు నూహించి యి

1 మయ్యె.

ర్వారఁ బొందించుపరయోధికన్యక్రియఁ జేర్చుం గేలు గండస్థలిం
దరుణీరత్నము చింతచేత నరసేంద్రా సాంద్రతేజోనిధీ. 127

సంస్మృతి:—

మ. వరభూషాదులపై మనం బిడక దృగ్వ్యాపార మెంతేఁ బర
స్వరసంవర్ణనాలిభిన్న మయి చూపట్టంగఁ గార్యాంతర
స్మరణం బేమియు లేక నిశ్చలత నీసాంగత్యముం గోరి మా
హరిణీలోచన యాత్మయందు నరసేంద్రా నిన్ను భావించెరా. 128

గుణకీర్తనము:—

మ. పలుకుం దోడగువీణలోఁ జెలియ నీపై గీతముల్ మీటఁ దొ
య్యలిమైనీడ మెఱుంగుఁగాయ నిరవై యవ్వీణలో వాణియో
లలితాంగీ మనచిత్తముం బ్రియముఁ డుంకొల్ల ల్వెట్టెఁగా యందు వె
ల్వలికిం దాను బ్రసాద వచ్చె ననఁ గన్పట్టు నృసింహాధిపా. 129

అరతి:—

మ. నిరతం బాత్మకరాంఘ్రిభావనఖకాంతిస్ఫూర్తికిం దిగ్గి డై
శరణం బొందు ప్రవాళపద్మబిసపుష్పశ్రేణికిం గ్రమ్మఱ
శరణం బందుట హీన మంచుసో మది శైత్యోపచారక్రియా
గరిమం బొల్లదు మానినీమణి కదంకన్ శ్రీనృసింహాధిపా. 130

తాపము:—

మ. ధవళాక్షీమణి మేను హేమలతయ న్తత్త్వంబు మున్నెల్లఁ ద
త్కృవిలోకోత్కియటంచు నుంటి నది తథ్యం బయ్యె నెట్లన్న భ
వ్యవియోగానలతప్తమై నిబిడబాష్పాసిక్తమై దన్నియం
న్నవశోభాతిశయంబుఁ జెందె నరసేంద్రా సాంద్రతేజోనిధీ. 131

లజ్జాత్యాగము:—

మ. చెలి నీమూర్తి లిఖించి చిత్రఫలకం జేర్చ్కొందు బాష్పాంబుపి
చ్ఛిల మౌపయ్యెదమీఁదఁ జేర్చుకొన నాచిత్రం బలక్ష్యంబుగా
బళిరే కట్టినచీరయుం బగయ తాఁ బాటించె దైవం బటం
చటనీజాలక యూర్తిఁ జెందు నరసింహా యింకఁ బాలింపుమీ. 132

గమనము:—

మ. చెలిల న్వంచనచేసి యొక్కతయ తాఁ జెన్నొంద నీయొద్దకు
న్నలినాక్షీమణి రాఁ దలంచి నవరత్నప్రోతసౌధాంగణ

స్థలుల నెవ్వ న్వని వచ్చునిర్మలతనుచ్ఛాయ న్నిరీక్షించి నె
చ్చెలి యేతెంచె నెఱుంగఁ బోలు నని నిల్చెన్ శ్రీనృసింహాధిపా. 133

మూర్ఛ:—

మ. జలితం బైనయనంగ వేదనలచేఁ బల్మాఱు నిల్వోప లే
కలనీలాలక ప్రాణము ల్వెడలి నేత్రాంభోజమార్గంబునం
గలయం బ్రాఁకుచు వచ్చియస్నెలవునం గన్నీటియై అడ్డమై
నిలుప న్నిల్చె నృసింహభూరమణ మన్నింపంగఁ బా డింతటన్. 134

ధన్యత:—

మ. శుకవర్గం బోకమాటలో మెలఁగెః నాసూనాయుధుం డాంతరం
గిఱఁ డై యుండె మరాళ మొక్కనడకం గ్రేళ్లుబ్బి వర్తించెఁ బా
యక వేడ్క న్సముఖత్వ మొందె శశి మాయబ్జాక్షి సేమంబులో
నకలంకస్థితి నీవు గూడ నరసింహా రాజకంఠీరవా. 135

తే. తెలియ శృంగారమిదియును ద్వివిధ మగుచుఁ
బరఁగు సంభోగవిప్రలంభంబు లనఁగ
నందు బహుభేదముల నగణ్యంబు గాక
యేకవిధ మయ్యె సంభోగ మెట్లటన్న. 136

సంభోగము:—

ఉ. మరుఁ డాచార్యుఁడు గా విశీర్ణకబరీమాల్యాళి పుష్పాంజలి
స్ఫురణ ల్గాఁ దదుపేతభృంగనినదస్తోమంబు గానంబు గా
పరమంజీరరవంబు తాళగతి గా వర్ధిల్లుశాతోదరీ
సురతవ్యత్యయవేగతాండవ మొనర్చెం జింతితాభీష్టముల్. 137

క. పురుషులకుఁ దలోదరులకు, నరయంగా విప్రలంభ మభిలాషేర్ష్యా
విరహప్రవాసకారణ, పరిణతిచే నాల్గుగతులఁ బరఁగుచు నుండున్. 138

క. కలయుటకు మున్ను కోరిక, యిల నభిలాషంబు మాన మీర్ష్య విరహ మాఁ
గలసి యెడఁబాయ వ్యధయో, తక్కీక ప్రవాసము విదేశగతి యె ట్లన్నన్. 139

అభిలాషము:—

ఉ. ఆనయము శ్రీనృసింహులలితాంకతలంబున నుండ వచ్చునా
యనఘునఖాంకసంగతుల నందఁగ వచ్చు నృపాలమౌళితోఁ
దనువునఁ గుల్క వచ్చు గుణసంగతి మెచ్చులు చూప వచ్చునో
వనజదళాక్షి యాకనకవల్లిక కైనను ధన్య గాదు గా. 140

ఈర్ష్య:—

మ. వదనాగ్రంబున వాణి యున్నది మము న్వాత్రువ్వ నీ దిందిరా
మదిరాక్షీమణి యున్నదక్షుల మము న్మన్నించి వీక్షింప నీ
దదియుంగాక నృసింహ నీవిపులబాహాశ్లేష మే నొంద నో
ర్వదు భూదేవి బహుప్రియారత నినుం బ్రార్థింప నిం కేటికిన్. 111

విరహము:—

ఉ. నెచ్చెలు లీనృసింహధరణీవరుఁ దెచ్చెద మంచుఁ బోయి రా
రిచ్చట నీవునుం గరుణ యించుక లే కలరంపుగుంపులం
గ్రుచ్చెద వేల మత్ప్రియునిఁ గూర్పుము మన్మథ నీకుఁ దద్విభుం
దెచ్చుటకై యొసంగెద మదీయకటాక్షము లన్దశాస్త్రముల్. 112

ప్రవాసము:—

చ. చిరయశ యోబభూవరనృసింహ భవద్రిపుకాంత కాననాం
తరమునఁ గేఁగి యందు నిజనాథునిఁ గానక మన్మథార్తయై
వరుని సరోజపత్త్రమున వ్రాయుచు నెడం గరము ల్సెమర్పఁగా
నరయ నిజాంగకంబె పగ యయ్యె నటంచుఁ దలంచు దైవమున్. 113

క. పలువుర కొకభామినిపైఁ, దలఁపును నొకవారసతికిఁ దగఁ బలువురపై
వలపును మృగవిహగాదుల, కెలనఁ రసాభాస మయ్యె క్షితి నె ట్లన్నన్. 114

రసాభాసము:—

చ. అలఘువికీర్ణపక్షయుగ మై యమితోన్నమితోర్ధ్వకాయ మై
గళరవము ల్దలిర్పఁ బ్రియకాంతకు ముద్దులు వెట్టి యుబ్బునం
బలుమఱు మేదపై నెగసి పక్షము ద్రిప్పుచుఁ గుంచితాస్య మై
పొలఁతుకఁ బిల్చువిభ్రమకపోతము హుంకృతనాదమాధురిన్. 115

క. భావింప భావశాంతియు, భావోదయభావసంధిభావశబలతల్
భావం బడఁగుట పుట్టుట, ద్వైవిధ్యము బహుళత యనఁగఁ దగు నె ట్లన్నన్. 116

భావశాంతి:—

చ. తలఁపఁగ రాజశేఖరుఁ దతండు తలోదరి సర్వమంగళా
కలితవు నీవు మీర లొకగాత్రము లై పడిఁ గూడి మాడుచుం
జెలఁగుట యొప్పఁగా కలుగఁ జెల్లునె మీ కని బోటి యొక్కఁగా
లలనకుఁ దోఁచె బాష్పసలిలంబు నివారితమానపంక మై. 117

భావోదయము:—

ఉ. మేలము లాడువేళల సమేలము లై చెలు లెల్లఁ గూడి యో
బాలిక శ్రీనృసింహనరపాలు వరించెదవే యటన్న నీ

బాలికయంగవల్లిఁ బులకాంకురము ల్మొన లొత్తె నే మనం
బాలిక యూరక యుండె ననిశంబు [1]వినమ్రముఖాంబుజాత యై. 148

భావసంధి:—

మ. హరి కానంగ శరాళి యై యతికవేలాఖేలదివ్యాశుగో
త్కర మై గౌరిఁ బాటలాబ్జకలికాదామంబు లై వైరికి
న్నిరతాగ్నిప్రభ లై వెలుంగునరకానీకాధికోల్లాసభా
సురసత్యాగవణీకటాక్షములు ప్రోచున్ శ్రీనృసింహాధిపున్. 149

భావశబలత:—

మ. చెలు లేమందురొ భావవీథి నకటా శ్రీనారసింహేంద్రుఁ గౌఁ
గిలి నా కెన్నఁడు గల్గునో నృపతితోఁ గ్రీడింపఁగాఁ బోవుచం
చలపుంజిత్తము నేమి సేయుందు గురు స్సద్భక్తిఁ బ్రార్థింతునో
యల ప్రాణేశ్వరుఁ జూడ కున్నఁ బరితాపాటోపము ల్మానునే. 150

నవరససంకరము:—

మ. జయలక్ష్మీగత మై ప్రతాపయుత మై శత్రుచ్ఛిదాధుర్య మై
ప్రయతార్తావన మై కపీంద్రగతి యై రక్తార్ద్ర మై నిర్ఘృణో
దయవిద్యున్నిభ మై సకంప మయి వందారుస్పృహాశూన్య మై
నయ మొప్పు న్నరసింహుఖడ్గ మమరు న్నానారసప్రక్రియన్. 151

రసాధిదేవతలు:—

సీ. హరికి శృంగారలీలాధిపత్య మొనర్చి గణనాథు హాస్యసంగతునిఁ జేయు
నలికలోచనునిపై నధికరౌద్రము నిల్పు శక్రుపై వీరరసంబు నెఱపు
యమునిపైని దయామయత్వంబు ఘటియించు జగతి మహాకాలు సభయుఁ జేయు
శర్వరీంద్రుని జుగుప్సారసాన్వితుఁ జేయు శతధృతి నద్భుతాన్వితు నొనర్చు
తే. శాంతి బ్రహ్మంబు కూర్చు నిచ్చలు నృసింహు
భువనభరణంబు వరవిష్ణుశివహరణ
మీశతయు భోగము నసేతునృపతిప్రాప్తియు
ననిశము యశమును మఱియు బోధాతిశయము. 152

సీ. మరకతానీకబంధమున శృంగారంబు హాస్యంబు ముక్తాఫలాంకురములఁ
గరుణ [3]విద్రుమవర్ణగౌరవచ్ఛలమున రౌద్రంబు కురువిందరత్నకలన

1 ప్రావృత యైనదై వశిక్. 2 శోకము. 3 విద్రుమంబు.

వీరంబు గోమేధికారోపితస్ఫూర్తి భయము వైదూర్యశోభావిభవమున
బీభత్స మింద్రనీలాభాగుణంబున శాంతి నిర్మలహీరకాంతిగతుల
తే. నద్భుతము పుష్యరాగరాగప్రదేశ, విలసితంబున సాకారవృత్తిఁ గాంచి
నవరసంబులు వొల్చు నీభవనవీథిఁ, బ్రబల సుబలనృసింహ రాయబయ్యన్నసింహ. 153
క. [1]కరుణాభయబీభత్సము, ఖరసంబులు శోకభీతిగాఢజుగుప్సా
కరములుగాన రసము లై, తిర మగు నె ట్లన్న దీనిఁ దెలిపెద వరుసన్. 154
ఉ. భావ మలంక్రియాగుణవిభాసిత మై వికసద్రసోదయ
శ్రీ వినివారితేతరవిశేషనివేదన మై యెలర్ప నీ
వావిరి ముఖ్య మైన సుఖవైభవ మైన విటీవిటాలియం
దావలఁ బూర్ణమై సహృదయాత్మలఁ గేవలహర్ష మై తగున్. 155
తే. అలపదార్థంబు లగువిభావానుభావ, సాత్త్వికాదులఁ గూడి రసత్వ మొందు
నవనిభావంబు వాక్యార్థ మనఁగ నెగడి, తంతువులుగూడి పట మనఁ దనరుకరణి.
మ. రమణీయోల్బణతాసమేత మగు నీరత్యాదిభావాబ్ధిలో
నమరం బుట్టుచు మున్గుచుం దగుఁ దరంగారూఢి సంచారిసం
ఘము లేతత్ప్రతిపన్న మారసము తత్కాలంబునం దైన స
త్యము రామాదులయందు నాట్యమున సభ్యావాప్త మై భాసిలున్. 157
శా. లేఖేశప్రతిమానవైభవ భవాశ్లిష్టప్రవంతీమరు
చ్ఛాఖిస్పర్ధియశఃపరంపరపరత్నోపాలక ప్రాజ్యరా
జ్యాఖర్వస్మయపుంజభంజనకృపాణాకల్పకల్పాంతవే
లాఖేలత్ప్రబలార్కకర్కశమహోలంఘిప్రతాపోదయా. 158

అచలజిహ్వము:—

క. భోగాంబువాహవాహవి, భాగేహాభాప్రకాంగభావభవమహా
భాగమహీభాగమహా, భోగావహబాహుభోగిపుంగవభోగా. 159

కవిరాజవిరాజితము.

నిరుపమరూప దిలీపమనూపమనీతికలాపకలాపధర
స్మరణభవానుభవానిశమానితమానసపద్మసపద్మరట

1 కరుణభయానకబీభ, త్సరసంబులు శోకభీతి సారజుగుప్సా.

శృంగిపరఘోటకకోటికరంభితకాంతనిశాంతనిశాంతమహా
హరిహయదిక్తరణిస్ఫురణైకవిభాధికలాభకలాభవనా. 160

గద్యము. ఇది శ్రీహనుమత్ప్రసాదలబ్ధ కవితాసారసారస్వతాలంకార నిరంకుశప్రతిభా భాసుర ప్రబంధపఠనరచనాధురంధర ప్రబంధాంక వేంకటరాయభూషణసుపుత్త్ర తిమ్మరాజపౌత్త్ర సకలభాషావిశేషనిరుపమావధాన శారదామూర్తి మూర్తిప్రణీతంబైన కావ్యాలంకారసంగ్రహం బనుమహాప్రబంధంబునందు రసస్థాయి సామాన్య లక్షణంబును దశ్యహూశకరణంబును విభావానుభావ సంచారిభావప్రపంచంబును శృంగారచేష్టాప్రకరణంబును నవస్థానిర్ణయంబును సంభోగ విప్రలంభభేదంబును రసాభాసభావశాంతిభావోదయభావసంధిభావశబలతాసంకరతలునురసవర్ణాధిదేవతా విశేషంబును నన్నది తృతీయాశ్వాసము.

*

శ్రీ ర స్తు.

న ర స భూ పా లీ య ము

కావ్యాలంకారసంగ్రహము - చతుర్థాశ్వాసము.

శ్రీకరగభీరగుణర
త్నాకరకటకాధిరాజహయపతిసేనా
భీకరభుజప్రతాప
స్వీకృతజయసాంద్ర నారసింహనరేంద్రా. 1

తే. అవధరింపుము దోషంబులను వచింతు, నవియు శబ్దార్థగతములై ద్వివిధము లగు
నందుఁ బదవాక్యగతము లై నరయ శబ్ద, దోషములు వీనిలోఁ బదదోషతతులు. 2

సీ. అప్రయుక్తం బపుష్టార్థంబు నేయార్థ మసమర్థకంబు నిరర్థకంబు
గ్రామ్యంబు విగతసంస్కారంబు గూఢార్థ మన్యార్థ మశ్లీల మప్రతీత
మప్రయోజనము క్లిష్టార్థబంధంబు సందిగ్ధంబు విపరీతధీప్రదాయి
యవిమృష్టతరవిధేయాంశంబు పరుషంబు ననఁగఁ గావ్యంబులం దరసి చూడ
తే. పదగతంబులు వెలయు సప్తదశసంఖ్య, గదలుకొన వీనిలక్ష్యలక్షణములెల్ల
విస్తరించెదఁ గవితాప్రవీణసుకవి, నివహనిగరోపకారానిద్రఫణితి. 3

క. ఈకవితాదోషోత్కర, మేకద నీ వొసఁగుమాడ్కి నియ్యక ఖలు లా
నాకుటకుటదాతలను మ,హాకుకవు లొనర్చుకృతులయందు వసించున్. 4

అప్రయుక్తము:—

క. కవులు ప్రయోగింపనిపద, మవనిం దగ నప్రయుక్త మగు నె ట్లన్నన్
ద్రవిణశైలబిలుం డల ము, శ్చ్యవనమహాభోగిఖేటసంస్తుతుఁ డనఁగన్. 5

అపుష్టార్థము:—

క. ఎనయఁ బ్రకృతోపయోగం, బునఁ జెందక యున్నపద మపుష్టార్థం బౌఁ
దనిమెఱు వింశత్యర్థా, ననువింశత్యర్థరథునినందనుఁ డనఁగన్. 6

నేయార్థము:—

క. ఇలఁ దనసంకేతంబున, నిలిపినపద మెంచి చూడ నేయార్థం బౌ
బలుతేనెదిండిగమి నగు, నలసాగరకన్యయాన యాలక లనంగన్. 7

అసమర్థము:—

క. ధర నప్రసిద్ధయోగం, బరసి ప్రయోగించుపదమ యసమర్థం బౌ
శరధరరాజనికేతను, గురుపంకజచక్రహస్తుఁ గొలుతు న టన్నన్. 8

నిరర్థకము:—

క. ఇలఁ బదపూరణమాత్రం, బలవడినపదంబు కృతి నిరర్థక మయ్యెన్
దలఁపఁగ వెలయుంచు లలి ను, జ్జ్వల మగునీతనివిలాససౌష్ఠవ మనఁగన్. 9

గ్రామ్యము:—

క. పామరులభాష గ్రామ్యము, భామినికటిగల్లములు విభాసిల్లు ననన్
గోమలిచన్నులుగన్నులు, గామునిపండువు లొనర్చెఁ గడువడి ననఁగన్. 10

చ్యుతసంస్కారము:—

క. వ్యాకరణదుష్ట మగుపద, మేకడఁ జ్యుతసంస్కృతాఖ్యమిది యె ట్లన్నన్
శ్రీకమలాకాంతపదసే, వాకర్మఠుః డనఁగఁ గరుణవారిధి యనఁగన్. 11

గూఢార్థము, అన్యార్థము:—

క. కృతి నఖ్యాతము గూఢం, బతికయరూఢివ్యపేత మన్యార్థం బై
క్షితిఁ దగుశోశికనయనుం, డితఁ డనఁగ సమానుఁ డితఁ డహిధ్వజుఁ డనఁగన్. 12

అశ్లీలము:—

క. వ్రీడ జుగుప్సా మంగళ, శీలము లగుపదము లొకటఁ జేర్చిన నవి య
శ్లీలము లగుఁ గృతి నేత, న్మూలము లగుత్రివిధభేదముల నెఱిఁగింతున్. 13

క. వసుదేవయోనిగోపీ, విసరముఖపీనకుచనవీనాశ్లేషో
ల్లసితుం డనఁ గాలిందీ, రసవిహారణకరణనిత్యరసికుం డనఁగన్. 14

అప్రతీతము:—

క. అల శాస్త్రపురాణములనె, కలశబ్దం బప్రతీతకం బగుఁ గృతులం
దలఁతు వృషాకపిఁ ద్రిజగము, నెలమి నజావృతముఁ జేయు నీశ్వరు ననఁగన్. 15

అప్రయోజనము:—

క. అవిశేషవిధాయక మై, కవిసినపద మప్రయోజకము భూతివిభా
ధవళితహరినుతుఁ గొలుతును, నవనలినవారద్విపాస్యు నయముగ ననఁగన్. 16

క్లిష్టము:—

క. దూరార్థము క్లిష్టం బగు, ధారుణిఁ బవనాశనేంద్రధరమకుటాలం
కారమణిజనకవరవు, శ్రీరమణకుమారరూపదీపితుఁ డనఁగన్. 17

సందిగ్ధము:—

క. సందిగ్ధ మనఁగఁ జెలఁగుచు, సందేహాస్పదపదంబు సమరధరిత్రీ
సందీపితజయశాలిపు, రందరనుతవిక్రముండు రాముఁ డనంగన్. 18

విపరీతధీప్రదము:—

క. జగతి న్విరుద్ధ మతికర, మగునది విపరీతధీప్రదాఖ్యం బనఁగాఁ
తగుఁ గృతు లన కులహీనుం, డగు నితఁ డన నంబికావిటాసక్తుఁ డనన్. 19

అవిమృష్టవిధేయము:—

క. అవిమృష్టవిధేయం బగుఁ, దవిలినవర్ణ్యాంశ మప్రధానం బైనన్
నవనవసంఫుల్లలతాం, తవసంతము వచ్చె నిపుడు ధరణి కనంగన్. 20

పరుషము:—

క. శ్రుతికటువు లైనపదములు, కృతిఁ బరుషము లనఁగఁ దెలుఁగు నిలఁ గుత్రేడ్ఢా
పతిమూర్ధధృతార్ధోద్వధి, పతి గొల్తు నభీష్టసిద్ధి ఫలమున కనఁగన్. 21

వాక్యదోషములు:—

సీ. అక్రమంబువిసంధిప్రక్రమభంగంబు పునరుక్తియుంత మసంపూర్ణతరము
వాక్యసంకీర్ణంబు వ్యాకీర్ణ మధికపదంబు వాచ్యవివర్జితం బరీతి
న్యూనోపమం బధికోపమంబు సమాప్త పునరాత్తమస్థానఘనసమాస
మనియతచ్ఛందంబు యతిభంగము పతత్ప్రకర్షంబు భిన్నలింగంబు భిన్న
తే. వచన మక్రియసంబంధవర్జితములు, వాక్యగర్భితముసు నన వాక్యదోష
వితతు లిరువదిరెం డయి వినుతిఁ గాంచు, వీనిలక్షణలక్ష్యము ల్విస్తరింతు. 22

అక్రమము:—

క. క్రమహీన మక్రమం బగు, సమధిక మగు నిశసకీర్తి శౌర్యచ్ఛాయా
సముదయమున నరుణ్ దినకర, హిమకరకిరణోత్కరంబు లెనయు యనఁగన్. 23

విసంధి:—

క. అపగతలక్షణముసు గ్రా, మ్యపుసంధియుఁ దగ విసంధి యనఁ దగు నాగా
న్నపరగిరి కినుఁ డనంగా, నృపు లొప్పుదు రధికగుణవినిద్ర తనంగన్. 24

ప్రక్రమభంగము:—

ఆ. ప్రక్రమంబు విడువఁ బ్రక్రమభంగంబు, శౌరి దానవారిఁ జక్రధారి
నభవు నమితవిభవు ననవద్యచారిత్రు, విష్ణుఁ గొల్తు జిష్ణుఁ గృష్ణు ననఁగ. 25

పునరుక్తియుంతము:—

క. ఎనయఁగ శబ్దార్థంబులు, పునరుక్తము లైన నదియు పునరుక్తియుతం
బనఁదగుఁ జక్రాంచలమున, దనుజాళిఁ ద్రుంచు చక్రధరుఁ డితఁ డనఁగన్. 26

అపూర్ణమ:—

క. ధరలోఁ గ్రియాన్వయంబుల, పరిపోని దపూర్ణ మనఁగ సన్నుతి కెక్కున్
నరపతి యొసఁగును ద్రవ్యము, పరఁగఁగ నాదాన్యశాలి బహుళము ననఁగన్. 27

వాక్యసంకీర్ణము:—

క. ఏకడ వాక్యాంతరితప, దాకీర్ణము వాక్యకీర్ణ మగుఁ బొగడుదు రీ
భూకాంతుఁడు జను లెల్ల న, నేకగుణాన్వితుఁ డటంచు నిలలో ననఁగన్. 28

వ్యాకీర్ణము:—

క. భ్రాంతికరం బగు నన్వయ, మెంతయు వ్యాకీర్ణ మయ్యె నిదుఁడు తిలకముం
గుంతనములఁ గాంతకును ల, తాంతంబులు సెరువుఁ డిచ్చె దంగన లనఁగన్. 29

అధికపదము:—

క. తలఁపఁగ మిక్కిలిపదములు, గలిసినయది యధికపదము కమలారికళా
కలితవిలాసనముల్లస, దలఘుయశోవిభవశాలి యగు నితఁ డనఁగన్. 30

వాచ్యవివర్జితము:—

ఆ. వాచ్య ముజ్జగింప వాచ్యవివర్జితం, బనఁగ నెగడు నాజి నభవు డైనఁ
దగడు నితని బాహుదీప్తాసి యనునెడ, నాజి నభవుఁ దగడు ననుచుఁ బలుక. 31

అరీతి:—

క. రసమున కనుచితమగుపద, విసర మరీతి యనఁ బొల్చు విటజనహృదయ
గ్రసనాగ్రహగ్రహిళదృ, ష్టిసమగ్రోదగ్ర మతివశృంగార మనన్. 32

న్యూనోపమము, అధికోపమము:—

తే. ఉపమ చాల కున్న న్యూనోపమం బది, కోపమాఖ్య మధిక ముపమ యైన
హేమవసనుఁ డైన హరి మేఘునిభుఁ డన, నతివ పల్లవితలతాభ యనఁగ. 33

సమాప్తపునరాత్తము:—

క. క్రమ ముడిగి మగుడఁ బూనిన, సమాప్తపునరాత్త మయ్యె శాశ్వతు నభవుం
గమలాక్షుఁ గమలనాభుం, గమలాపతిఁ గొల్తు ముక్తికై విభు ననఁగన్. 34

అస్థానసమాసము:—

క. అపదసమాసం బస్థా, నపటుసమాసంబు రిపుల ననిఁ దునిమెద నే
నిపు డని వికటభ్రుకుటీ, విపులక్రోధాంధుఁ డయ్యె వీరుం డనఁగన్. 35

ఛందోభంగము, యతిభంగము:—

క. ఛందము యతియుం దప్పిన, ఛందోయతిభంగము లగుసంగతి నితఁడుర్
కుందేందువిశదయశుఁ డై, ముందుగఁ బూజించినాఁడు నరహరి ననఁగన్. 36

పతత్ప్రకర్షము:—

క. ఉతి నుత్కర్షము దక్కినఁ, బతత్ప్రకర్షంబు గవయ భల్లూకమృగీ
వితతివిభేదనగర్వా, యతసింహాభీల మీమహాటవి యనఁగన్. 37

భిన్నలింగము, భిన్నవచనము:—

ఆ. ఈవిడఁ బురుషుఁ బోల్ప నొకని బల్వురఁ బోల్ప, భిన్నలింగమనఁగభిన్నవచన
మనఁగ జెలఁగు నింతివనజారివలె నన, ఖడ్గ మురగవరులకరణి ననఁగ. 38

అక్రియము లేక అశరీరము:—

క. తుదలఁ గ్రియాశూన్యము లగు, పదంబు లశరీర మనఁగఁ బరఁగు న్విభవా
స్పద మగుమధుమాసంబునఁ, బొదలు తరూత్కరము కుసుమపూర్ణం బనఁగన్. 39

సంబంధవర్జితము:—

క. సంబంధవర్జితం బగు, సంబంధము విడువఁ గరులు శైలములు తురం
గంబులు భంగంబులు సమ, రాంబుధివరతరణి యతనియసిలత యనఁగన్. 40

వాక్యగర్భితము:—

క. నడుమ నొకవాక్యపద్ధతి, తొడరిన నది వాక్యగర్భదోషము బలు లో
వెడమతులతోడిసంగతి, కడుహిత మిది నీ కొనర్పఁ గా వల దనఁగన్. 41

అర్థదోషములు:—

క. క్రమమున నిఁక నర్థజదో, షముల నెఱింగింతు సుకవిజనులకు హీనో
పమ మధికోపమ మసమో, పమ మఖ్యాతోపమంబు పరుషము మఱియున్. 42

తే. వ్యర్థ మేకార్థము ససంశయం బపక్ర, మము విరుద్ధంబు విరసాతిమాత్ర హేతు
రహితనిరలంకృతాశ్లీలసహచరచ్యు, తములు భిన్నంబు నన వీనిక్రమ మొనర్తు. 43

హీనోపమము, అధికోపమము:—

తే. ఉర్వీశును నల్పుఁ బోల్ప హీనోపమంబు,శ్వానముకుబోలె నితఁడు విశ్వాసియనఁగ
నరయ నధికోపమం బల్పు నధికుఁ బోల్పఁ, బురుకవట్టినపే నీశుఁ బోలు ననఁగ.

అసమోపమము, అఖ్యాతోపమము:—

తే. ఉపమ సరిపోని దిల నసమోపమంబు, హలధరుఁడు మేరుగిరిపోలె నలరు ననఁగ
వినుప్రసిద్ధంబు గాని దవిశ్రుతోప,మంబు వదనంబు కుముదంబుమాడ్కి యనఁగ.

పరుషము:—

క. పరుషార్థంబులు గలయది, పరుషం బనుదోష మయ్యెఁ బరఁగనునీభూ
వరుసౌందర్యమునకు వే, మఱు సరి యూ మంటఁ బడ మదనుం డనఁగన్. 46

వ్యర్థము, ఏకార్థము:—

తే. అప్రయోజనంబు వ్యర్థ మూ ఫేనిలం,జైనజలధి దాఁటె ననిలతనయుఁ
డన నభిన్నవాక్య మరయ నేకార్థ మూ, సుగుణఖనిచరిత్రశోభి యనఁగ. 47

ససంశయము:—

క. క్రమమతిపదములు సంది, గ్ధము లైన ససంశయంబు ధరణీవరుధై
ర్యము నజము గెల్చె ననఁగా, నమరెడు సతిమేను మించు పసియించు ననన్. 48

విరుద్ధము —

క. క్రమ మెడలి దేశకాలా, సముచితము విరుద్ధ మయ్యె సమదవిలోల
భ్రమరము చంపకవన మన, సముదంచితకైతకంబు చైత్రం బనఁగన్. 49

విరసము:—

క. ధర ననుచితరసభావము, విరసం బగు నితనిసమదవిద్వేషితతో
దరులు దరులందుఁ గుందఁగ, సరసము లాడుదురు ప్రేమ శబరు లఁటన్నన్. 50

అతిమాత్రము, హేతురహితము:—

క. క్షితిలో లోకాతీతం, బతిమాత్రము సింగి నిండె నబ్జాక్షికుచ
ద్వితయ మన హేతుశూన్యము, సతి గనుఁగొనె భృంగపంక్తి చనుదెంచె ననన్. 51

నిరలంకృతి, అశ్లీలము:—

క. శరదాతిమాత్రశూన్యము, నిరలంకృతిబాహుయుతుఁడు నృపుఁ డన లజ్జా
కర మశ్లీలము పద్మిని, నరసాంగగృహమ్ము పద్మసౌరభ మనఁగన్. 52

సహచరచ్యుతము:—

క. సరిగా సరిగా నిది యగు, ర్వరపైఁ బొందింప సహచరభ్రష్టం బౌఁ
బరఁగు నెలచేత గగనం, బరుదుగ ఫేనంబుచేత నంబుధి యనఁగన్. 53

భిన్నము:—

క. భిన్నం బగుసంబంధని, భిన్నం బితనిరో పృథివీశ్వరుఁ డా
పన్నం బైతనమురున, నన్నలినజువా శూన్య మని పల్కు ననన్. 54

క. రసములు వాచ్యము లైనను, వెస నదియును దోష మయ్యె విపులోగ్రరణం
బసదృశబీభత్సరసో, ల్లసితము శృంగారరసహితలలన యనంగన్. 55

గుణములు:—

తే. ఇంక గుణములు వివరింతు నివియుఁ గృతుల, దొరసి శ్లేషప్రసాదమాధుర్యసౌకు
మార్యసమతార్థదీపనౌదార్యకాంతు, లనఁగ నోజస్సమాధులు ననఁ జెలంగు. 56

క. పలు సంధి గూడి పదములు, నెలకొని యొకపదముఁరీతి నిలిచిన శ్లేషం
బలరుఁ బ్రసిద్ధపదంబుల, నలఘూక్తిప్రసాద మయ్యె నది యెట్లన్నన్. 57

శ్లేషము:—

శా. ఆలావణ్య మగణ్య మాగుణగణం బవ్వార మాలేశ ము
ద్వేలం బావినయం బమేయతర మావీర్యం బనిర్వాచ్య మా

యాలాపం బలిసత్య మావితరణం బాశాంతవిశ్రాంత మా
శీలం బార్జవమూల మెన్నఁ దరమే శ్రీనారసింహాధిపున్. 58

ప్రసాదము:—

ఉ. ముంగిటిపెన్నిధాన మిలుముందటికల్పక మర్థికోటి ముం
గొంగుపసిండి చెంగటన కూడినబంగరుకొండ దొడ్డిలో
నం గలకామధేనువఁటనం బెర యీఁగలు లేనిచొక్కపు
న్దంగెటిజున్ను నీవితరణంబు నృసింహనృపాలశేఖరా. 59

క. సరసము లగువాక్యంబులు, పరుసను వేర్వేఱ మించునగ మాధుర్యం
బరయఁగ బొట్లు పిఱుందుల, నరు దగునది సౌకుమార్య మది యెట్లన్నన్. 60

మాధుర్యము:—

చ. అనయము యంత్రమత్స్యము నొకమ్మున శ్రీనరసింహుఁ డేయఁగా
వెనుకకుఁ బాఱి పుల్గఱచి వేషము మార్చి బిలంబు దూఱి కా
ననమున కేఁగి సిగ్గున నణంగి భరంపడి వీఁగి తావిషం
బెనసి నతి న్భజించి నదు లీఁది భ్రమించెను రాసు లన్నియున్. 61

సౌకుమార్యము:—

ఉ. చెందొవవిందుమందువలెఁ జిందురుచిం దగఁ జందనంబు వె
చ్చందన మొందు నిందుముఖచందము డెందమునం దలంప నీ
యందమునందె నందనమునందు మిళిందము పొందుపొందికం
జెందె నృసింహ కౌఁగిటను జేర్పుము ముందుగ మందగామినిన్. 62

క. లలితార్థభంగిఁ బాదం, బులు నాల్గిట నేకసరణిఁ బొదువ సమత యా
నిల నర్థము వ్యక్తం బై, నలు వొందిన నర్థదీపనం బె ట్లన్నన్. 63

సమత:—

సీ. శరవేగములు లేవె చలయంత్రపాఠీనపాటనక్రియకు జేర్పడవు గాక
చాతుర్యములు లేవె శారదాభండారచోరకారశ్రీకిఁ జొరవు గాక
వితరణంబులు లేవె వివిధయాచకనృపాలకకంఠదఘ్నము లాక్రవు గాక
సామర్థ్యములు లేవె సరిదన్యకుధయానశాసనప్రౌఢికిఁ జనవు గాక

తే. తొలుత గడిదుర్గముల నున్న దొరలు లేరె, మహిమ నీమాడ్కిఁ గదనదుర్మదసపాద
సారసప్తాంగహరణులు లేరు గాక, నరనుతాటోప యోబయనరసభూప. 64

అర్థవ్యక్తి:—

సీ. నలు వొందునమరేంద్రునాగంబుసాటిగా సామజంబుల నెల్ల సంతరించి
విఖ్యాతి కెక్కినవెలిమావుసాటిగా సైంధవముల నెల్ల సవరించి

మహిమ మించినమింటిమ్రాకులపాటిగాఁ బాదపంబుల నెల్ల బాదుకొల్చి
వన్నె కెక్కినదేవవాహినిపాటిగా నిల నెల్లయేఱుల నిరవుకొల్పి
తే. స్వర్గసృష్టికిఁ బ్రతిసృష్టి సలుపుకీర్తి, వసుధఁ గౌశికగోత్రపావనుఁడవైన
నీకు దగుఁగాక మఱి యన్యనృపులకగునె, సరసగుణహార యోబయనరసధీర. 65

క. కతిపయసంయుక్తాక్షర, వితతం బౌదార్య మయ్యె విమలవిచిత్రా
యతవర్ణావృత్తులు గల, యతిమృదుబంధంబు కాంతి యగు నెట్లన్నన్. 66

ఔదార్యము:—

చ. ఎదిరినయోబశౌరి నరసేంద్రునికీర్తినిశాంశుపంక్తికిన్
మదనవిరోధి భీతుఁడయి మార్కొనఁ గేఁగిన దద్రథంబు ద
త్పదనము నాక్రమించి రథసంబున నావృషభాధిపధ్వజున్
వెదకఁ జుమీ యజాండముల వే వెదలెం గడిలేనియీసునన్. 67

కాంతి:—

సీ. వెలవంక తోడివెన్నెలవంక గలమేటి వెలవంక రహితాంశునియతిఁ దెగడి
ననయమ్ము వానిఁ గన్ననయమ్ము గలయింతి ననయమ్ము దాల్చువానన్నఁ జెనకి
కదలేక తరఁగొంద కదలేకదలఁ ద్రోయు కడ లేక మైనమిఁగడల గెల్చి
కపురాలవన్నె చొక్కపురాల నగుమేని కపురాలపోతు బింకంబు నణఁచి
తే. తనరుచులు లోకములు నిండఁ దనరుచుండు, లాటకరహాటలలనాలలాటఫలక
మలయజము లైననీదునిర్మలయశంబు, లమితగుణసాంద్ర నారసింహక్షితీంద్ర. 68

క. విలసితసమానభరితో, జ్జ్వలబంధం బోజ మయ్యె సరియున్యగుణం
బులు మఱి వేఱొక్కటివై, నలరింప సమాధి యయ్యె నది యెట్లన్నన్. 69

ఓజము:—

సీ. మందారబిసకుందకుందాదినిధిబృందబృందారకాస్తశోభితయశుండు
హేలావిజితహాలహాలాశనోత్తాలశైలాంకభుజదండతాండవుండు
దీనావనవిధానదానాంబుజనగీనదీనాథపరిణయస్థితివిధాయి
శ్రీమానురవిరామరామాలికయధామధామాంబకనిభాసిదానితారి
తే. రాజమాత్రుండె వసుధాధిరాజమకుట, నికటవికటమహానీలనికరమకర
మధుకరీకరంభితాంఘ్రిపద్మద్వయుండు, సరసగుణహారి యోబయనరసశౌరి. 70

సమాధి:—

సీ. అలబలీంద్రునిచేత నడుగు వెట్టఁగ నేర్చె ధారాధరముచేత నీరు మోచి
కానీనుచేఁ గందుకముఁ బూనఁగా నేర్చె యొలమి దధీచిచే నెమ్ము బలిసి

క్షీరాంబురాశి ద్రచ్చినవెన్న నీడేరి నైలింపగవిచన్నుఁబాలఁ బెరిఁగి
కల్పపాదపఫలోత్కరములఁ జవి గాంచి వనజారి నెమ్మేన ననఁగి పెనఁగి

తే. ధరణిఁ బ్రోది వహించినదానకన్య, సకలయాచకబాంధవు ల్పంతసిల్ల
నీకరగ్రహణావాప్తి నెరసె నౌర, వైరిగజసింహ యోబయనారసింహ. 71

శబ్దాలంకారములు:—

తే. ఇఁక నలంకారనికరంబు లేర్పరింతు, నవియుఁ గవితాలతాంగికి హారకటక
కంకణాదులక్రియ నలంకరణకరణ, పరిణతులచే నలంకారభావ మొందు. 72

క. ఇవియును శబ్దార్థంబుల, ద్వివిధములై క్రమముతోడ వెలయు ననుప్రా
సవిశేషంబుల నుపమా, దివిశేషమ్ములను గావ్యదీపితపరణిన్. 73

తే. అం దనుప్రాసభేదంబు లైన శబ్ద, భవదలంకారమును మున్ను ప్రస్తుతింతు
నడర నెడ లేక రెండు రెం డక్షరంబు, లెనయు నియమంబు ఛేకమా నె ట్లటన్న.

పంచచామరము. స్ఫురత్కృపాబలప్రతాపభూతిధైర్యభూధరా
ర్చిరంగదానబుద్ధివైఖరి న్హరి న్హరి న్సుధా
హరు న్హరు న్గిరి న్గిరి న్సమానలు న్నలు న్రమా
గురు న్గురు న్జయింతు నౌఁ దగు న్నృసింహభూవరా. 75

తే. ఒక్కవర్ణంబు కడదాఁక నుద్ధరింపఁ
బరఁగు జృంభణవృత్త్యనుప్రాస మయ్యెఁ
దలఁపఁ బునరుక్తి యయ్యుఁ దాత్పర్యభేద
మెనయు నియమంబు లాట మా నె ట్లఁటన్న. 76

వృత్త్యనుప్రాసము:—

చ. సమదవిపక్షశిక్షణవిచక్షణదక్షిణదోరనుక్షణ
భ్రమదసిముష్టిరీక్షసక్షరక్షపితక్షితిపక్షతక్షర
త్సరుధికశోణితక్షరకృతక్షణరక్షితపక్షిలోక నీ
గమలదళాక్షుఁ డేలు బలగౌరవసింహ నృసింహభూవరా. 77

లాటానుప్రాసము:—

చ. ఘనతనృసింహుఁ జూడఁ గలకన్నులు కన్నులు వానికౌఁగిటం
బెనుపున నేవు చూపఁ గలచన్నులఁ చన్నులు వాని మోవికిం
జొనిపిన పాటలాధరము జున్నులు జున్నులు వాని మేనఁ జే
ర్చినసరసాంగవల్లి కలచెన్నులు చెన్నులువో కలోదరీ. 78

క. సమవర్ణయుగాధిక మై, యమరినినియమంబు యమక మగుఁ గృతులం దా
యమకం బనేకవిధ మగుఁ, గ్రమమున నొకరెండుమూఁడుగతు లెఱిఁగింతున్. 79

క. మేలిమి రెండవపాదము, నాలవపాదంబు నొక్కయనువునఁ దనరం
జాలినయమకము కృతులం, దాలింపఁగఁ బాదయమక మగు నె ట్లన్నన్. 80

పాదయమకము:—

క. ఔరా యోబనృపాలకు, మారా మనుమదనసమరమాధుర్యుఁడ వై
ధీరానృసింహకూడితి, మారా మనుమదనసమరమాధుర్యుఁడ వై. 81

క. ప్రస్తుత మగుముక్తపద, గ్రస్తం బన నదియుఁ గృతులఁ బరఁగు బదాంతో
దస్తము పాదాద్యంతను, విస్తృతము పదాంతసింహవీక్షణ మనఁగన్. 82

పాదాంతపాదాదిముక్తపదగ్రస్తము:—

క. సుదతీనూతనమదనా, మదనాగతురంగపూర్ణమణిమయసదనా
సదనామయగజరదనా, రదనాగేంద్రనిభకీర్తిరసనరసింహా. 83

సింహావలోకనముక్తపదగ్రస్తము:—

క. మన వేటికి నూతనమా, తన మాయెడఁ బ్రేమ దనరుఁ దక్కలి ననుమా
ననుమానక దయ దనరం,దనరంతులు మానినరసధవు ర మ్మనవే. 84

పద్మబంధము:—

చ. కనుఁగొన రేకు లెన్మిదియుఁ గర్ణిక చుట్టిడి స్రగ్ధరాంఘ్రుల
న్ననుపటియేడువర్ణములునుం గడయేడుఁ బ్రవేశనిర్గతు
ల్పనుపడ నాల్గుదిగ్దళముల న్లిఖియించి విదిగ్దళంబులం
దెనయఁగఁ బాదమధ్యగము లేసుదు వ్రాయఁగఁ బద్మబంధ మా. 85

స్రగ్ధర. రామాకశ్రీసమగ్రాంగణకృతభయముద్రాసక్తారమారా
రామారక్షాసద్రావభరణపటిమాత్రాసకుస్తీకుమారా
రామాకుస్తీకుసత్రప్రకటతరవిచిత్రాపవిత్రాసమారా
రామాసత్రావిపత్రాశ్రయనరసరుచిగ్రామసశ్రీకమారా. 86

చక్రబంధము:—

క. పదిచుట్లు నాఱురేకులు, పదిలపఱిచి సుకవిపేరు పతిపేరును లోఁ
గొదలంగ నేవంవిధగుణ, విదితం బగుచక్రబంధవిధ మా నె ట్లనన్. 87

శా. రక్షానాకపమూర్తిభాసురగభీరావిక్రమోహాస్పదా
దక్షారమ్యమతిస్థిరాభరణవిద్యాకృత్యశక్యస్వరా
పక్షస్సింధుపకన్యకానరపభవ్యాలిగ్నధీతంత్రదా
దాక్షిణ్యార్యరతవాదవైభవవినోదాహేమనాగాశ్వదా. 88

వృత్తకందగర్భసీసము.

సా హితవిద్వజ్జనమండలీవినుతసా హిత్యప్రియంభావుకాత్యుదార
వి తతక్షీమాహవవిక్రమక్రమసము ద్యద్ద్వైరినిర్భేదనా భిరామ
వి నుతవిశ్రాణనవిభ్రమాపహసితా నూనామర క్ష్మారుహా నృపేంద్ర
వి నతభూపాలకవిస్ఫురన్మకుటర త్నద్యోతితాంచత్పదా మహాత్మ
తే. 'నిరుపమదయాపయోనిధినిరతభరిత, చారుచరితనిర్మలతరసత్యరుచిర
తరణికులమణీనరసింహధరణిరమణ, ఘనతరగుణనిధీ' యనుచు జనులు వొగడ. 89

ఓష్ఠ్యనిరోష్ఠ్యసంకరము:—

శా. భూనాథోత్తమ జంభభంజనమహాభోగాభిరామక్రియా
దానోజ్జృంభితవారిపూరభరితోద్యద్వార్ధివీచిప్రజా
మానామేయసుధాబ్ధినిర్మలగుణా మాద్యన్మహాయోధప
శ్రీనూత్నప్రథమానభాగ్యవరవైరివ్రాతభేదిప్రతా. 90

క. నీహారశిఖరిశిఖర, వ్యూహామితతుహినకణమహామహిమమహా
మోహాపహావిమతవరా, రోహామణిహారనయన రూఢవిహారా. 91

లయగ్రాహి. మిత్రకులభూషణయమిత్రకులభీషణవిచిత్రమృదుభాషణచరిత్రమణిహారా
చైత్రవిశిఖాసన బలిత్రిపురశాసన పవిత్రగుణభాసన సగోత్రభృతిధీరా
క్షాత్రశుభలక్షణ సుపాత్రజనరక్షణ కుశాత్రయవిచక్షణ యకృత్రిమవిహారా
గోత్రసమసింధుర కళత్రితవసుంధర పతత్రిరథబంధుర కనత్రభుజసారా. 92

గద్యము. ఇది శ్రీహనుమత్ప్రసాదలబ్ధ కవితాసారసారస్వతాలంకార నిరంకుశప్రతిభా
బంధుర ప్రబంధపతనరచనాధురంధర ప్రబంధాంక వేంకటరాయభూషణసుపుత్త్ర
తిమ్మరాజపౌత్ర సకలభాషావిశేషనిరుపమావధాన శారదామూర్తి మూర్తిప్రణీతం
బైన కావ్యాలంకారసంగ్రహం బనుమహాప్రబంధంబునందుఁ ద్రివిధదోష నిర్ణయం
బును గుణప్రకరణంబును శబ్దాలంకారసంగ్రహంబునన్నది చతుర్థాశ్వాసము.

శ్రీరస్తు.

నరసభూపాలీయము

కావ్యాలంకారసంగ్రహము - పంచమాశ్వాసము.

శ్రీనందనసౌందర్యభు
జానందనకీర్తివిజితవారిచందనమే
ధానయనిధానదానే
దానీంతనకర్ణ నరసధరణీశమణీ. 1

తే. అవధరింపుము లక్ష్మలక్ష్యముల నెల్ల, ననఘ భవదీయ నామధేయాంకితముగ
బహువిధత్తుల నొనరింతుఁ బద్యవితతి, నింకఁ జతురార్థపదలంకృతులు వరుస. 2

వ. ఉపమానన్వయోపమేయోపమా స్మరణ రూపక పరిణామ సందేహ భ్రాంతిమదపహ్నవోల్లేఖోత్ప్రేక్షాతిశయోక్తి సహోక్తి వినోక్తి సమాసోక్తి వక్రోక్తి స్వభావోక్తి వ్యాజోక్తి మీలన సామాన్య తద్గుణాతద్గుణ విరోధాభాస విశేషాధిక విభావనా విశేషోక్త్యసంగతి విచిత్రాన్యోన్య విషమ సమ తుల్యయోగితాదీపక ప్రతివస్తూపమా దృష్టాంత నిదర్శనా వ్యతిరేక శ్లేష పరికరాక్షేప వ్యాజస్తుత్యప్రస్తుతప్రశంసా పర్యాయోక్తి ప్రతీపానుమాన కావ్యలింగార్థాంతరన్యాస యథాసంఖ్యార్థాపత్తి పరిసంఖ్యోత్తర వికల్ప సముచ్చయ సమాధి భావిక ప్రత్యనీక వ్యాఘాత పర్యాయ సూక్ష్మోదాత్త పరివృత్తి కారణమాలైకావళీ మాలాదీపక సార రసవత్ప్రేయ ఊర్జస్వి సమాహితంబు లన నెబ్బదియలంకారంబులు. అందు రూపక పరిణామ సందేహ భ్రాంతిమదుల్లేఖాపహ్నవోత్ప్రేక్షా స్మరణ తుల్యయోగితా దీపక ప్రతివస్తూపమా దృష్టాంత సహోక్తివ్యతిరేక నిదర్శనాశ్లేషంబులు పదియాఱును ప్రతీయమానౌపమ్యంబులు, సమాసోక్తి పర్యాయోక్త్యాక్షేప వ్యాజస్తుత్యుపమేయోపమానన్వయాతిశయోక్తి పరికరాప్రస్తుత ప్రశంసానుక్తనిమిత్తవిశేషోక్తులు పదియును ప్రతీయమానవస్తుకంబులు, రసవత్ప్రేయఊర్జస్వి సమాహితభావికంబు లేనును ప్రతీయమానరసభావంబు లగు కడమయుక్తనిమిత్తవిశేషోక్తిసహితంబు లగు నుపమాద్యలంకారంబులు నలుపదియును నస్ఫుటప్రతీయమానౌపమ్యరసభావంబు లగు నందు. 3

సీ. అవని సాధర్మ్యంబు త్రివిధ మాభేదప్రధాన మభేదప్రధాన మరయ
నుభయప్రధాన మై యొగి దీపకము తుల్యయోగితయుఁ బ్రతివస్తూపమయును

దృష్టాంతమును సహోక్తియు నిదర్శన ప్రతీపము వ్యతిరేకంబు ప్రబలు భిన్న
సామ్యము ల్రూపక సందేహ పరిణామములు భ్రాంతిమదపహ్నుతులు నభిన్న
తే. సామ్యధర్మంబు లుల్లేఖసంగతముగ, నుపమయుపమేయకోపమయును ననన్వ
యంబు స్మరణంబుఁదలఁపభేదావిభేద, సహితసాధర్మ్యగుణవిశిష్టములు మఱియు. 4

సీ. అతిశయోక్త్యుత్ప్రేక్ష లధ్యవసితమూల లౌగి విభావనవిశేషోక్తివిషమ
ములు ససంగతిచిత్రముల తద్గుణాన్యోన్యములు భావికవిశేషములు విరోధ
జన్యము ల్వ్యాఘాతసహితంబు గాఁగ స ముచ్చయంబు వికల్పముఁ బరిసంఖ్య
మలయథాసంఖ్య మర్థాపత్తిపర్యాయభవములు పావృత్తి ప్రత్యనీక
తే. తద్గుణసమాధులు వినోక్త్యుదాత్తసమము, లను స్వభావోక్తి లోకవర్తనభవములు
గరిమ ననుమానకావ్యలింగములు తర్క, జంబు లర్థాంతరన్యాససంగతముగ. 5

సీ. కారణమాలికైకావళీసారమా లాదీపకంబు లుల్లసితశృంఖ
లావిచిత్రత్వమూలములు వ్యాజోక్తివక్రోక్తి మీలన మపహ్నుతిభవములు
పరఁగు సమాసోక్తిపరికరంబులు విశేషణజాతచాతుర్యసంభవములు
కదమ శ్లేషాద్యలంకారము లుప్పరోర్వదితన్యాయనిరపేక్షతాయుతంబు
తే. లీయలంకారముల కెల్ల నిలఁ బ్రధాన,మైనయుపమయ ముందుగా ననువు కొల్పి
యొకటి కొకటికి భేదము ల్ప్రకటములుగ, నవి నెఱిఁగింతు లక్ష్యలక్ష్యము లెలమి. 6

సీ. ఉత్ప్రేక్షవలె నసిద్ధోపమ కాకనన్వయముకైవడి నభిన్నంబు గాక
హీనోపమయుఁబోలె నిల నహృద్యము గాక యుపమాన మనఘ మైయుండెనేని
శ్లేషంబువలెఁ బదశ్లిష్టమాత్రము గాక సార్థ మై యలరూపకాదులక్రియ
వ్యంగ్యంబు గాక సామ్యమువాచ్య మగునేని యౌపమ్యము ప్రతీప మట్లుతలఁపఁ
తే. క్రమవిపర్యాసహితంబుగాక యున్న, నలరు నుపమేయకోపమ యట్లు సామ్య
ధర్మమిరుమాఱువరుసలఁ దడవకున్న, నుపమ యగు దీని భేదంబు లుగ్గడింతు. 7

తే. ఒనరునది పూర్ణయును లుప్తయును ననంగ
నందు నుపమాన ముపమేయ మలరు సమత
సామ్యవాచకమును గూర్పఁ జాలుఁ బూర్ణ
కొన్నికడ మైనలుప్త యై కొమరుమిగులు. 8

తే. అందు నుభయాఖ్య యగుఁ బూర్ణ యార్థి శ్రౌతి
యనఁగ రఘురామసన్నిభుఁ డనెడిచోట
నార్థి కందర్పుఁడునుబోలె నలరుచుండు
నధిపుఁ డనుచోట శ్రౌతి యై యతిశయిల్లు. 9

క. ధరయం దార్థియుఁ ద్రివిధాం, తర మయ్యె సమాసవాక్యతద్ధితగత యై
తిరముగ వాక్యసమాసా, చరణంబుల ద్వివిధ యగుచు శ్రౌతియుఁ దనరున్. 10

క. అల తద్ధితములయందుం, దెలియ వతిప్రత్యయంబు తెలుఁగున లేమిం
గలిగినకల్పప్రత్యయ, మలరుచు నయ్యర్థ మందు నది గనుపట్టున్. 11

ఉ. కావునఁ బూర్ణ పంచవిధ కల్గిన లుప్తయు సామ్యధర్మ మీ
త్రావిధిఁ బూర్చ కున్నయెడ శ్రౌతియు నార్థియునై యథోక్తసం
భావనవాక్యయుక్తయు సమస్తయు వాక్యసమాసతద్ధిత
శ్రీవిశదాత్మయై ధరణిఁ జెన్నగుసాయకసంఖ్య నెట్లనన్. 12

సమాసగతపూర్ణార్థి:—

క. ఈవిధముఁ జల్లఁదనంబును, గేవలసౌందర్యగుణము గిఱికొనఁగఁ గళా
భావుకుఁ డైననృసింహ, క్ష్మావల్లభుఁ డమరుఁ బూర్ణ చంద్రోపముఁడై. 13

వాక్యగతపూర్ణార్థి:—

క. వెలయుంజవరాండ్రుఁ దలఁపుల, వలపును నిలుపంగఁ జాలు వరరూపమునం
జెలఁగుచు నృసింహుఁ డలరుల, విలుకానికి సాటి యయ్యె విశ్రుతలీలన్. 14

తద్ధితగతపూర్ణార్థి:—

క. ఏయెడల నియ్యనియ్యం, గాయలు గాచిన నృసింహుకర మర్థులకుం
బాయని వేడ్కఁ ఫలించుచు, నాయతగతిఁ గల్పకల్ప మై విలసిల్లున్. 15

వాక్యగతపూర్ణశ్రౌతి:—

క. దివియందు భువియుం భుజంగమ, భువనంబును నిండి విమలభూరిప్రభతో
దివిజేంద్రతటినిరీతి యనఁ, నవిరళగతిఁ బొల్చు నీదుయశము నృసింహా. 16

సమాసగతపూర్ణశ్రౌతి:—

క. కరముల శంఖము చక్రము, నిరవుగ నురమందుఁ జెంది యిందిర దనరన్
హరివలె వెలసెదు వౌరా, నరసాహసయోబరాజు నరసింహనృపా. 17

పంచవిధానుపాత్తధర్మలుప్తోపములు:—

శా. నీదోఃఖడ్గమహీంద్రుఁడో యనఁ దగు న్నీదివ్యతేజోభరం
బాదిత్యుండునుబోలెఁ బొల్చు భవదీయాలాపము ల్వల్లకీ
నాదబ్రహ్మముసాటి నీకరము మందారోపమానంబు నీ
ప్రాదుర్భావము మాధవాభ్యుదయకల్పం బౌ నృసింహాధిపా. 18

అనుపాత్తోపమానలుప్త:—

సీ. జలదంబుగతి నిచ్చి వెలవెలఁ బోక కలశాంబునిధిరీతిఁ గసరుకొనక
యామ్రాన్వలె ఫలం బిడి జిగి దప్పక సురభికైవడిఁ గొలు వరసి యాక
కమలాప్తువలె నిచ్చి క్రమ్మఱఁ గైకొక బలిమాడ్కి నర్థిచే భంగపడక
చండాంశుసుతుపోల్కిఁ గుందమూర్ఖులు గాక వాసవమణిభాతిఁ ద్రాసమంద

తే. కానఁగ దేర్తువు యాచకవ్యూహమునకు, భూతలానూనదానవిద్యానిరూఢిఁ
బొదగ నీతోడ సవ్వానిఁ బోల్ప వచ్చు, సరసగుణహార యోబయనరసధీర. 19

అనుపాత్తవాచకలుప్త:—

సీ. దర్పితాహితనృపోత్తములు నిన్నెదిరింపఁ గలరె ధీరోత్తమగండబిరుద
విమతకీర్తిప్రతాపములు నీచే సమకట్టునే యుభయరగండబిరుద
యరివధూతాటంకగరిమంబు నీచేతఁ గలుగునే గండభేరుండబిరుద
పరిపంథిగంధసింధురపంక్తి నీమ్రోల నుండునే గండభేరుండబిరుద
తే. యరుణపరిణతధామ రామాభిరామ, రామణీయకనిర్జితప్రసవబాణ
బాణసాహిత్యపరిపాకపాకవైరి, విభవసౌభాగ్య యోబళభూవిభునృసింహ. 20

తే. అరుణపరిణతధామ రామాభిరామ, యనెడిచో భానుకైవడి నలరుకాంతి
పంక్తి గలవాఁడు రామునిపగిదిఁ బొల్చు, వాఁడు ననువాచకం బవివక్షితంబు. 21

అనుపాత్తవాచకధర్మోపాదానలుప్త:—

సీ. ఇటు జేసితేజీల నెనయం మిన్నులతేరిజోకు పుట్టినకొండఁ జూచినాఁడ
నిటు నేల తేజేల కెఱుకైనచెంగావి సువసంజఁ దగుకొండఁ జూచినాఁడ
నిటు కోడెరాతు మైనిద్ద సొమ్ములమేఁత సొంపు లీనెడుకొండఁ జూచినాఁడ
నిటు నల్లదేవరయింట నంటినతెల్లజోటివా యనకొండఁ జూచినాఁడ
తే. నిందు నందును నీతోడియీడువానిఁ, గడకతోఁ గానఁగానను గాన ననుచు
నిక్క మేబాస కైనను నిల్చువాఁడ, నరసుతాటోప యోబయనరసభూప. 22

అనుపాత్తవాచకధర్మోపమానలుప్త:—

మ. మహితప్రాభవమానధుర్యమితవాఙ్మర్యాదమీనాంకవి
గ్రహాముఖ్యాన్వయమూర్తిశౌర్యరసమేఘత్యాగమైత్రీరఘూ
ద్వహమేధాన్వితమూర్తికాభరణముత్రప్రౌఢమస్తాగ్రస
క్తహరిశ్రీచరణాబ్జ వర్ధిలు గుణాధారా నృసింహాధిపా. 23

తే. అలర మీనాంకవిగ్రహుం డనెడిచోట, నిందు మీనాంకుమైపరె నింపు మీఱు
విగ్రహము గల్గువాఁడన వెలయుం సామ్య, వాచకోపమానంబు లసూచితములు. 24

క. ద్వివిధం బగుసాధర్మ్యము, భువి నుపమానోపమేయముల కొక్కటి యై
తవుటయుం రెంటికి ద్వివిధం, బవుట యన ద్వితీయగతియు నలరు ద్వివిధమై. 25

క. క్షితి నేకార్థము శబ్ద, ద్వితయంబున సంఘటించు వెలయును వస్తు
ప్రతివస్తుత యగుబింబ, ప్రతిబింబత యర్థశబ్దపార్థక్యముగన్. 26

వస్తుప్రతివస్తూపమ:—

క. అవనిఁ బరిష్కృత మయ్యెన్, రవివంశం బోబళాగినరసింహునిచే
దివిచరతరుభూషిత మై, నవనవగతిఁ బొల్చు నందనవనం బనఁగన్. 27

బింబప్రతిబింబోపమ:—

క. గురుకార్యయంత్రము నాయత, కరవాలము నగున్నృసింహుఘనభుజ మలరున్
దరళఫణామణికిరణ, స్ఫురణము జిహ్వాల మైనభోగియుం బోలెన్. 28

అనన్వయము:—

క. పరసం బగు నొక్కటికే, ధర నుపమానోపమేయధర్మము దిర మై
పరగిన ననన్వయం బగు, నరయంగా దీనిలక్ష్య మాపాదింతున్. 29

క. నీదయకు నీదు జోడగు, నీదయ నీజయముసాటి నీజయ మిలలో
నీదానమునకు నెన యగు, నీదానము నీకు సాటి నీవె నృసింహా. 30

ఉపమేయోపమ:—

క. నిపుణస్థితి నుపమేయం, బుపమానముఁ బోల మఱియు నుపమానం బా
యుపమేయముఁ బోలఁగఁ దగు, నుపమేయోపమ యనంగ నొగి నెట్లన్నన్. 31

క. శరణాగతభరణంబున, నరసింహునిసాటి వచ్చు నరసాహసుఁ డీ
నరసింహుఁ డితని కెన యా, నరసింహుఁడె కాక యితరనరులకు వశమే. 32

స్మరణము:—

క. ధర నొకవస్తువుఁ గనుఁగొని, పరుసం దత్సదృశ మైనవస్తువు దలఁపన్
స్మరణం బని పాటింతురు, రరయ నలంకారవేత్త లది యెట్లన్నన్. 33

క. ఇల యంత్రమత్స్యమేయను, విలు పూనిన శ్రీనృసింహవిభుఁ గాంచి జనుల్
తలఁపుదురు ద్రుపదకన్యా, కలితకరగ్రహణనమితకార్ముకుఁ బార్థున్. 34

రూపకము:—

మ. అల సందేహముమాడ్కిఁ గాక యుపమేయం బెన్న నచ్ఛన్నమై
యలఘూత్ప్రేక్షయు నా న భిన్నమతిజం బైయుండ కారోప మిం
పలరంగాఁ బ్రకృతోపమోగిపరిణామారోపతుల్యంబుగా
కలయారోపిత మిందు రంజనము సేయన్ రూపకం బై తగున్. 35

క. అరయ రసజ్ఞులమతమున, నరు దగునీరూపకంబు సావయవంబు
న్నిరవయవంబును వరుసం, బరంపరిత మనఁగఁ ద్రివిధభావము నొందున్. 36

చ. అరయ సమస్తవస్తువిషయంబును నేకతలప్రవర్తి యై
యరుదుగఁ బొల్చుసావయవ మవ్వలఁ గేవలమాలికాఖ్య మా
నిరవయవంబు శ్లిష్టమును నేర్పున శ్లేషవిహీన మా పరం
పరితము తత్ప్రభేదములఁ బాయక కేవలమాలికాఖ్య మా. 37

క. కావున రూపక మష్టవి, ధావహ మగులక్షణంబు లలలక్ష్యంబుల్
వావిరి నొనర్తు వీనికి, భావజధనురసమరసవిభాసితఫణితిన్. 38

క. అవయవియును నవయవంబులు, వివరింప సమస్తవస్తువిషయం బిలలో
నవయవి యవయవగమ్యం, బగునది యేకతలవర్తి యగు నెట్లన్నన్. 39

సమస్తవస్తువిషయసావయవరూపకము:—

మహాస్రగ్ధర.

హిమశైలద్వీపదీప్తం బినమణిమహితం బిందుశంఖాభిరామం
బమరాంభోమర్త్యయుక్తం బహిపలవారికం బభ్రశైవాలజాలం
బమితాశాకుంభినక్రం బజహామదుకణం బాత్తసంధ్యాప్రవాళం
బమరున్ శ్రీనారసింహోద్యతవిశదయశోహంసదుగ్ధాబ్ధి వెల్గన్. 40

ఏకదేశవర్తిసావయవరూపకము:—

క. ధర నొంటి యనుపల్మీకము, సరభసగతి వెడలి నీదుచటులాసి మహో
ద్ధురచరదసినరణిధురం, ధరజీవానిలముఁ గ్రోలు నరసింహనృపా. 41

క. అవయవిమాత్రంబున నే, కవిమతి విశ్రాంత మైనఁ గన నిరవయవం
బవని నిది కేవలంబును, ద్వివిధత మాలికయు నయ్యె విను మెట్లన్నన్. 42

కేవలనిరవయవరూపకము:—

క. ఇల నీదుకీర్తి చంద్రిక, యలఘుతరస్ఫూర్తి నఖిలజాండకరండం
బులు నిండి వెల్లివిరిసె, న్నలనహుషసమానశీల నరసనృపాలా. 43

మాలానిరవయవరూపకము:—

క. హరశిఖరిదరులభాషా, తరుణీకుచగిరుల నమరతరులం జెలఁగున్
ఝరులై సరులై విరులై, సరసత నగునీదుకీర్తి నరసింహనృపా. 44

క. రూపకకారణ మై తగు, రూపకము పరంపరితము రూపింపఁగ నిం
దే పగు నాల్గువిభేదము, లాపాదించెద నుదంచితాయతఫణితిన్. 45

శ్లిష్టకేవలపరంపరితరూపకము:—

క. నిరతంబు రాజహంసలఁ, బరువెత్తఁగఁ జేయు నౌర పటుచటులభవ
త్కరకరవాలకరాళ, స్ఫురితాంభోదము నృసింహభూపాలమణీ. 46

శ్లిష్టమాలాపరంపరితరూపకము:—

క. కువలయవికసనహిమకరుఁ, డవిరళదానాంబుదిగ్గజాగ్రణిసద్భో
త్సవసౌభాగ్యదివాకరుఁ, డవనిని నరసింహుఁ డితని కన్యులు సరియే. 47

అశ్లిష్టకేవలపరంపరితరూపకము:—

క. శాతరతరవిమతధ్వజి, నీతతకాంతారతలికి నీచేతిమహా
హేతిదవజ్వాలనోజ్జ్వల, హేతి సుమీ రూఢధారుణీశ్వరునరసా. 48

ఆక్షిప్తమాలాపరంపరితరూపకము:—

మ. వనితానేత్రచకోరచంద్రిక యశోవల్లీవసంతోదయం
బనిసంపూర్వకథాసుధాబ్ధిభుజగర్వాదిత్యపూర్వాచలం
బనఘోద్యద్గుణరత్నరోహణము నీయాకార మెవ్వారికిన్
వినుతింప న్వశమే నృసింహకరుణావిన్యాసధన్యాత్మకా. 49

పరిణామము:—

క. ధరఁగో నుపమేయమునను, నరుమగ నారోప్యమాణ మగునుపమానం
బరయఁ బ్రకృతోపయోగా, కరముగఁ బరిణామ మయ్యెఁ గను మెట్లన్నన్. 50

క. నైలింప సతులకౌఁగిటఁ, దేలుటకై దివికి నేఁగుదృప్తారులకున్
నీలాల నిచ్చె నాయెను, నీలాలితహేతి యోబనృపనరసింహా. 51

సందేహము:—

తే. విషయివిషయంబుఁ గవిమతి విహితసామ్య
దీప్తసందేహ మొంద సందేహమదియు
గరిమశుద్ధంబు నిశ్చయగర్భితంబు
నిశ్చయాంతంబు నగుదీని నిశ్చయింతు. 52

శుద్ధసందేహము:—

ఉ. ఇంద్రుఁడొ యాయుపేంద్రుఁడొ బలీంద్రుఁడొ పార్వణచంద్రుఁడో హరి
శ్చంద్రుఁడొ రామచంద్రుఁడొ రసాభరణప్రవణాత్ముఁ డైన నా
గేంద్రుఁడొ యానగేంద్రుఁడొ మృగేంద్రుఁడొ యంచుఁ దలంతు రార్యులీ
సాంద్రభుజప్రతాపరణసాహసు నోబయనారసింహునిన్. 53

నిశ్చయగర్భితసందేహము:—

మ. హరుఁడో యీతఁడుఁ డైన మౌళిధృతతోయం బెద్ది శైలేయసం
హరుఁడో యీనృపుఁ డైన నవ్విహగవాహం బెద్ది వాణీమనో
హరుఁడో యివ్విభుఁ డైన సారసనివాసాధ్యాసనం బెద్దియం
చు రసజ్ఞుల్వినుతింతు రాత్మ నరసక్షోణీశు వీక్షించుచున్. 54

నిశ్చయాంతసందేహము:—

సీ. తలపోయ వల్లీమతల్లికేగతిఁ గల్గె వలపాలసామానయానకలన
భావింప మణిసాలభంజిక కెటు లబ్బె లాలితాలాపలీలాకలాప
మూహింప విమలవిద్యుల్లేఖ కేరీతి నొదవె ధాత్రీధరాగ్రగరిమ
మరయంగ మదనమంత్రాధిదేవతకు నేగతిఁ గల్గె నంగసంగప్రసంగ

తే. మనుచు శబరులు సందియం బంది యంది, తెలియుమరు లోబ నీధాటికలితలఁకి
యహితవనితలు వనవాటి వదలఁ జనికి, నరసుతాటోప యోబయనరసభూప. 55

భ్రాంతిమంతము:—

క. అల యుపమేయము గన్గొని, పొలుపుగ నారోప్యమాణ మగునుపమానం
బిల నెఱుకపడఁగ భ్రాంతిమ, దలంకరణ మయ్యె దీని నాపాదింతున్. 56

శా. చూడం జూడ నృసింహకీర్తిచయమీక్షోణీనభోమధ్యమున్
దేడం జూచినఁదాన యై సొగడఁగా నీక్షించి మిన్నేటనీ
రాడం బోయెడిదేసితాపసులు మేలౌ మ్రోల సిద్ధించెఁ గా
యాడం బోయినతీర్థ మంచు మదిలో హర్షింతు రశ్రాంతమున్. 57

అపహ్నవము:—

క. ఉపమేయము గా దని యిది, యుపమానమె యనఁగ నెంతయు నపహ్నవ మా
నవు డది ప్రాగారోపము, నపహ్నవారోపమును ఫలాదియుం నయ్యెన్. 58

త్రివిధాపహ్నవములు:—

మ. గురుచక్రప్రభగావి శౌర్యసుమమాంకూరంబుగా దిందుభా
స్వరకీర్తిద్యుతిపంక్తి గాదు నిబిడాంచత్పాంచజన్యప్రభా
భర మొఁగా నటుగాక విశ్వభరణప్రారంభముం గోరి యీ
నరసేంద్రాకృతి నుద్భవించెఁ గమలానాథుండు విశ్వంభరన్. 59

ఉల్లేఖము:—

క. అలరఁగ గ్రహీతృభేదం, బుల నొకటియె పెక్కురూపముల నెడ నెడలం
దలపోయఁగ నుల్లేఖం, బలంకరణరాజ మయ్యె నది యె ట్లన్నన్. 60

క. బాణుఁ డని బుధులు మురజి, ద్బాణుం డని విమతభూమిపాలురు సుమనో
బాణుఁ డని సతులు దలఁపుదు, రేణాంకసమాను నోబళేంద్రు నృసింహున్. 61

ఉత్ప్రేక్ష:—

క. ఉపమేయమునకుఁ గలిగిన, యుపమానగుణక్రియాదియోగముచే నా
యుపమానమె యని తలఁచిన, నపుడది యుత్ప్రేక్ష యయ్యె నదియును ధరణిన్.

క. క్రమమున వాచ్యయును బ్రతీ, యమానయును నగుచు ద్వివిధ యగు వాచకశ
బ్దము గలుగ వాచ్య యనఁ దగు, నమరఁగ లేసియెడ గమ్య యనఁదగు వరుసన్.

సీ. ఎలరెడు నీరెంటియందు జాతిగుణక్రియా ద్రవ్యము లవాచ్యయుద్ధిసంఖ్య
యవి నాల్గు వరుస భావాభావములఁ జెంద నిల వసుసంఖ్య యాయెనిమిదియును
నిరువదినాలు గా హేతుఫలస్వరూపముల చేర్వఁ ద్రిధంగిఁ జెంద
నందు సన్నిది యెన్నిదగు హేతువృఫలంబు నలుసు వాచ్యగుణక్రియానిమిత్త

తే. ములఁ బదాఱు పదాఱుగా నలస్వరూప, గతనిమిత్తంబుఁ బు వాచ్యగమ్యగతుల
గానఁ బదియాఱు నగు వాచ్యగస్వరూప, మరియుగమ్యస్వరూప మష్టాఖ్యయయ్యె.

క. అలహేతుఫలనిమిత్తం, బులకు న్గమ్యత్వ మైనభువి హేతుఫలం
బులు లేక రుచిర మగు నని, యలవడ గమ్యత్వ మిందు నగదిత మయ్యెన్. 65

క. కావున నేఁబదియాఱగు, నావాచ్యోత్ప్రేక్షగమ్య యటువలెనే భే
దావహ మగుచు నిమిత్తద్వైవిధ్యమునందు గమ్యదాస్థితిలేమిన్. 66

క. హేతుస్వరూపఫలములు, నాతతగతి నెన్మిదెన్మి దయి యవియుం నిమి
త్తాతివ్యాప్తిఁ బదాఱుగ, నేతతి గమ్యయును నల్వదెనిమిది యయ్యెన్. 67

వ. ఇందు నేఁబదియాఱు భేదంబులం బోల్చువాచ్యోత్ప్రేక్షకుం గొన్ని నామధేయంబు లెఱింగించెద. ఉపాత్తగుణనిమిత్తజాతిభావస్వరూపోత్ప్రేక్షయు, నుపాత్తక్రియానిమిత్తజాతిభావస్వరూపోత్ప్రేక్షయు, నుపాత్తగుణనిమిత్తజాత్యభావస్వరూపోత్ప్రేక్షయు, నుపాత్తక్రియానిమిత్తజాత్యభావస్వరూపోత్ప్రేక్షయు, ననుపాత్తనిమిత్తజాతిభావస్వరూపోత్ప్రేక్షయు, నుపాత్తగుణనిమిత్తజాతిభావహేతూత్ప్రేక్షయు, నుపాత్తక్రియానిమిత్తజాతిభావహేతూత్ప్రేక్షయు, నుపాత్తగుణనిమిత్తజాత్యభావహేతూత్ప్రేక్షయు, నుపాత్తక్రియానిమిత్తజాత్యభావహేతూత్ప్రేక్షయు, నుపాత్తగుణనిమిత్తజాతిభావఫలోత్ప్రేక్షయు, నుపాత్తక్రియానిమిత్తజాతిభావఫలోత్ప్రేక్షయు, నుపాత్తగుణనిమిత్తజాత్యభావఫలోత్ప్రేక్షయు, నుపాత్తక్రియానిమిత్తజాత్యభావఫలోత్ప్రేక్షయు ననఁ జతుర్దశభేదంబులఁ బోల్చు జాత్యుత్ప్రేక్ష. ఇట్లు గుణోత్ప్రేక్షయుఁ గ్రియోత్ప్రేక్షయు ద్రవ్యోత్ప్రేక్షయుఁ బరస్పరచతుర్దశభేదంబులం బొంద వాచ్యోత్ప్రేక్ష యేఁబదియాఱగు. జాతి యనఁగ సముదాయంబును గ్రియ యనఁగఁ గృత్యంబును గుణం బనఁగ రూపాదియు ద్రవ్యం బనఁగ నొకవస్తువు నగు నేతదధికాధ్యవసాయమూలంబు లగు నేఁబదియాఱు భేదంబులకు నుదాహరణంబు లొనరించినఁ జాల యగు ననుభయంబున దిఙ్మాత్రంబుగ లక్ష్యంబులు నిరూపించెద నె ట్లనిన. 68

ఉపాత్తగుణనిమిత్తజాతిభావస్వరూపోత్ప్రేక్ష:—

క. భవదీయబాహుపీఠిం, దవిలినభూదేవి యంచితధవలాభమహో
త్సవకృతకుంకుమరుచిరై, భవ మన నీకీర్త్యశోభ బరఁగు నృసింహా. 69

ఉపాత్తక్రియానిమిత్తజాతిభావస్వరూపోత్ప్రేక్ష:—

క. నిరుపమరణదీక్షావ్రత, విరచిత మగువిజయలక్ష్మి వేణియుఁ బోలెం
బరఁగుఁ గరాళభవత్క్రూర, కరవాలమతల్లి యౌబళునరసింహా. 70

అనుపాత్తనిమిత్తజాతిభావస్వరూపోత్ప్రేక్ష:—

క. నీచరణకమలనఖరుచి, వీచికలు నతాళిపీఠవిభవము వగుచుం
బ్రోచునమితాశ్రీసుధా, వీచికలనఁ బోల్చు నౌబళునరసింహా. 71

అనుపాత్తజాత్యభావస్వరూపోత్ప్రేక్ష:—

క. ఇలజను సముద్రమువలె నీ, బలధూళి యొనర్చె సమదపరిపంథివధూ
విలసితబాష్పోదకముల, జలనిధిశతకము ఘటించు జగతి నృసింహా. 72

జాతిహేతూత్ప్రేక్ష:—

క. పొందిననృసింహనృపసం, క్రందనుకీర్తి చేతఁగడఁగి త్రిలోకీ
మందస్మితంబుచే బలెఁ, జెందొవచెలి యంకరుచివిశేష మడంగెన్. 73

జాత్యభావహేతూత్ప్రేక్ష:—

క. కేల రవిలేమి నిరుకాఁ, ద్రైలోక్యం బనియెడుఁ బోలె ధాత సృజించెన్
లాలితనిరుపమతేజో, నాళీకవనాప్తుఁ డైన నరసింహేంద్రున్. 74

జాతిఫలోత్ప్రేక్ష:—

క. ప్రమదమునఁ జెలఁగుజయమయ, కమలకు రంగస్థలంబు గావలసి సుమీ
క్రమమున నరసింహేంద్రుని, సమధికభుజమధ్య మతివిశాలం బయ్యెన్. 75

జాత్యభావఫలోత్ప్రేక్ష:—

క. తగవరులు జగతి మగువఁ, దెగటార్పరు గాన నీదుదృప్తారాతుల్
మగఁటిమి డిగవలసి సుమీ, తగ భీరువు లగుట యోబధరణీపునరసా. 76

క్రియాస్వరూపోత్ప్రేక్ష:—

చ. అనఘ నృసింహ నీఘనజయానకజాతభయానకాధిక
ధ్వనులు గుహాగృహాగ్రముల వ్రాలఁ బ్రతిధ్వనిమేదురంబులై
తనరె దిగంతశైలములు దమ్ము నెదుర్కొనువైరికోటికిన్
నిను శరణంబు వేడు మని నేర్పున బుద్ధులు నేర్పుకైవడిన్. 77

క్రియాభావస్వరూపోత్ప్రేక్ష:—

చ. భవదరిభూమిపాలకులపాలిక చెంచెత కార్త్తదుర్దశ
ల్వివరముగా వచింప వనవీథి దయామలిపల్కనీనియ
ట్లవిరళమందమారుతచలాచలచారుతలాశహస్తముల్
తవిలి విదుర్చె శౌర్యగుణధామ నృసింహనృపాలశేఖరా. 78

క్రియాహేతూత్ప్రేక్ష:—

చ. మొగము మడించెఁ గచ్ఛపము మో మరవాంచె భుజంగపుంగవం
డగము చలింపఁ గా వెఱచె నాదివరాహము మోర త్రోపునం
దగువఁ బయోధిఁ జొచ్చె సుదతీమకరాంకనృసింహభూప నీ
జగదభిసంధ్యభూభరణశక్తికృతాభిభవంబుచే బలెన్. 79

క్రియాభావహేతూత్ప్రేక్ష:—

చ. నరసనృసింహ నీయశముఁ జంద్రునిఁ ద్రాసున ధాత దూఁచిన
స్వరధసవృత్తి నెత్తుడిగి సామ్యనిరూఢి వహింపలేమినో
యరయ గురుత్వహేతుమలినాంకనిరంకుశలోహటంకసం
కరమునఁ జెందెఁ జంద్రుఁడు జగంబు మృగం బని చూచుచుండఁగన్. 80

క్రియాఫలోత్ప్రేక్ష:—

చ. నరసుతశౌర్యవైభవసనాథ నృసింహధరాధినాథ నీ
వరజయభేరిభాంకృతిరవంబు దిశం బరిపూర్ణమయ్యె నా
సురగణికాపరంపరలు చోద్యముగా ననురూపనాయక
స్థిరపరిరంభసంభ్రమవిశేషము దెల్పఁగ నేఁగుకైవడిన్. 81

క్రియాభావఫలోత్ప్రేక్ష:—

ఉ. గందపుఁ గొండపై నివము గ్రమ్మెడి మాత్రికనిర్ఝరీతటీ
చందనవాటిలోఁ గనకసైకతసాంద్రగుహాగృహావళిం
జెంది ఫణీంద్రకన్యలు నృసింహ నమంపయశోమరందని
ష్యందము గ్రోలుచుందురు పిపాస్నివహింపఁగ లేమికిం బలెన్. 82

గుణస్వరూపోత్ప్రేక్ష:—

క. నరసింహభాగ్యసూచక, సురుచిరదృక్కోణశోణశోభ చెలంగెన్
శరణాగతభరణాయతి, కరుడుగ సాకార మగుదయారస మనఁగన్. 83

గుణాభావస్వరూపోత్ప్రేక్ష:—

క. బలశాసహారభావలకును, బోలుపుగ మితిలేనియూడ్కి మొలబం బై యా
మ్మొలబం బై మెదబం బై, తఁమనుకలు నయ్యె నరసధరణిపుకీర్తుల్. 84

గుణహేతూత్ప్రేక్ష:—

మ. అరయ శ్రీనరసింహకీర్తిచయ ముద్యన్ముక్తవర్ణోదయా
కరసామ్యంబున ధాతపైఁ గినిసియే కాఁబోలుఁ దత్సైంధవో
త్కరసౌభాగ్యముఁ దన్మహాసనరుచిం గారించి భాషావర
స్థిరరూపం బయి తా నృజించె నరుల శ్రీకంఠసంకాశులన్. 85

గుణాభావహేతూత్ప్రేక్ష:—

క. వాఁగిరిమ దగడి పత్ప్రశ్, పరిచయలంఘన మొనర్చి భ్రమియించుఁ జామీ
నరసింహ భూమిపాలుని, యరు దగుకీర్తి యవినయంబునఁ బోలెన్. 86

గుణఫలోత్ప్రేక్ష:—

క. పడి నీకీర్తులఁ బోలెడి, కడిమిం దన కందు దెలుపు గాదలసి జామీ
కద కదలి రొదల గ్రుంకును, పెదతుతినూడు దా బరఘునరసింహా. 87

గుణాభావఫలోత్ప్రేక్ష:—

చ. తెగువరి యై వెలుంగుభవదీయకృపాణము వైరికోటి కుం
దగణితదానకేలిరత మయ్యును జీవన మీ నటన్న లో
భగుణము లేమికిం బలె విపక్షనృపాలుర కెల్ల జీవనం
బొగిఁ దృణవృత్తి నిచ్చువిజయోన్నత శ్రీనరసింహభూవరా. 88

ద్రవ్యస్వరూపోత్ప్రేక్ష:—

సీ. పటలికా నొకకొంత చాలదు పౌరుషం బాయుధప్రౌఢి యింతైన లేదు
జనన మొందినఁ బ్రదోషంబుపా లౌట మాటికిఁ బుట్టినట్టిచోటికిని జేటు
నెలఁ జిన్నవాని కెన్నిక గానితనబల్మి ద్వేషిఁ గన్నను నోరు దెఱచుకొనుట
పాటింప నోర్చి బొబ్బాట మేవడిగాని ఘూకరాజిలోఁ బురకొట్టుచుంట
తే. కొదవ దన కంచుఁ గ్రమ్మఱ నుదితుఁ డైన, యల్లనరసింహుఁడునుబోలె నవరమునసుర
నృమరఘోరప్రతాపుఁ డై వెలుఁగు దొర, సగసగుణాకర యోబయనరపతీ. 89

ద్రవ్యాభావస్వరూపోత్ప్రేక్ష:—

సీ. పాగ డొంకుచదలేటిపొందామరలు గోసి శిరసులనొఱపుగాఁ జెరుగువారు
చలిదేఱుకల్పకాసవరసంబులకుఁ దటోర్కరకంబుల తావి గూర్చువారు
వేల్పుఁగన్నియల నేవేళ దేశీయంపు బిట్టుఁ జేతల గాసి పెట్టువారు
నమరునే జాజల్లు లగు నని దేసితాపసులతూర్పము లూద్వఁ బఱచువారు
తే. నగుచు భవదసివిదళితయవననృపతు, లహరహము రాయిడి యొనర్ప నమరపురము
వానసుఁడు లేనికైవడి వఱలు చుండు, నరసుతాటోప యోబయనరసభూప. 90

ద్రవ్యహేతూత్ప్రేక్ష:—

క. నరసింహ యోబభూవరు, నరసింహాభవద్భుజాగ్రనటదసిచే భూ
పరిచితరాహువుచేఁ బలె, నరితేజోభానుబింబ మపహృత మయ్యెన్. 91

ద్రవ్యాభావహేతూత్ప్రేక్ష:—

చ. స్థిరబల యోబభూవరనృసింహ భవన్నవకీర్తిభూనభో
తరముల నిండఁ దద్రుచివితానములోన ఒలీన మాసుధా
శరనిధి లేమిచే బలెఁ బ్రశాంతనిరంతరతాపకాశయాం
తరసుఖవాస మందె మురదానవభంజనుఁ డెల్లకాలమున్. 92

ద్రవ్యఫలోత్ప్రేక్ష:—

ఉ. రాజపురందరుండ వయి రంగిలు నీ ఘనదానంబు గాఁగ నీ
రాజితకీర్తి యభ్రగజరాజము యొన్నికఁ గాదె తారకా

రాజికరాంబుశీకరపరంపరలుం దెలిమబ్బుజల్లులుం
దేశముతో ధరించె సుదతీమకరాంకనృసింహభూవరా. 93

ద్రవ్యాభావఫలోత్ప్రేక్ష:—

చ. తనరు నసంఖ్యవాజిగజదారుణమై తగు నాదు మ్రోల నేఁ
డెనిమిదిసైంధవేభముల నీకుగఁ దాల్చుట యెట్టటంచు నా
కినుక నభంబులే కునికిఁ బాసె శ్రీనరసింహుజైత్ర వా
హిని యనిలోన నింగి కెగయించు నుదంచితరేణుపుంజముల్. 94

క. ఘనవాచ్యోత్ప్రేక్ష యిదా, హారణము లివి గొన్ని కడమ యవ్యక్తులయుం
దరయఁగ దగు గమ్యోత్ప్రే, క్ష రచింపఁగ లేదు నేర్పు చాలమి నింకన్. 95

అతిశయోక్తి:—

క. ఉపమేయ మింతవదవక, యుపమానమె నుడువ నతిశయోక్తి యిమహా
నిపుణోక్తియూల మై తగు, నపరిమితప్రౌఢి నదియుం బైదువిధము లై. 96

తే. పరఁగ సంబంధమం దసంబంధ మనఁగ, మఱి యసంబంధమందు సంబంధ మనఁగ
భేదమందు నభేద మభేదభేద, భావమును గార్య హేతువిపర్యయ మన. 97

సంబంధాసంబంధాతిశయోక్తి:—

మ. అలఘుప్రౌఢిమ నీదుదానవిభవం బాలించి యాలించి ని
చ్చలు దానస్ఫురణం బడంగె సురభూజశ్రేణికిం గల్గె నా
బలభిద్వారణగండకామకలనప్రత్యగ్రలగ్నాధికో
జ్జ్వలదానం బొకవేళ గల్గు నరసక్ష్మాపాలచూడామణీ. 98

అసంబంధసంబంధాతిశయోక్తి:—

ఉ. చందనశైలసానువులఁ జాలఁ జెలంగుభుజంగబాలికా
బృందము శ్రీనృసింహవిభుఁ గీర్తిని పాడఁ దదీయగానని
ష్యందము లానువేడ్కఁ జెరయంగఁ గురంగతురంగ మేగమిన్
మందగతిప్రసంగములు మానవు దక్షిణగంధవాహముల్. 99

భేదాభేదాతిశయోక్తి:—

క. అగు నొకటి కర్ణభూషణ, మగు నొక్కటి కర్ణవైరిహరిచందనపుం
జిగురును నీచే చిగురుం, బొగ డొందుట యిదియె భేదము నృసింహనృపా. 100

అభేదభేదాతిశయోక్తి:—

సీ. అద్భుతమూర్తికిఁ గళంకావాప్తి యెట్లని మిహికాంశునిఁ గళంకరహితుఁ జేయ
లోకబాంధవునకు గ్రాకార మెట్లని భానుఁ బార్వణశశిభానుఁ జేయ

మృత్యుంజయుని కేల మెడచుట్టు విసమని గరళకంఠుని సితకంఠుఁ జేయఁ
దలపోయు నుఱువైనదాత కీమాలిన్య మనుచితం బని ఘను నమలుఁ జేయ
తే. మహితభవదీయసత్కీర్తిమధురవిధుర, వక్ర మగు బ్రహ్మసృష్టి నతిక్రమించి
కమలజాండకరండంబు గడచి వెడలె, వైరిగజసింహ యోబయనారసింహ. 101

కార్యకారణవిపర్యయరూపాతిశయోక్తి:—
సీ. వెస నీప్రతాపాగ్ని వెసలఁ బర్వక మున్నె పొగయుఁ శాత్రవరాజపురవరంబు
లలపురంబులధూమ మగ్గలింపక మున్నె ప్రబలు వైరికళత్రబాష్పవితతు
లలజలంబులు ధాత్రి నవఘళింపక మున్నె శ్రీ యుబ్బువారి యకీర్తిపంక
మాపంకసంకరం బంకురింపక మున్నె పొడము నసత్కీర్తిపుండరీక
తే. మపుర కవిబుధశుకపికనివహనిరత, ఫలితసురుచిరసురతరుపటిమఘటన
కలితకరతలకుసుమితకరజనికర, గరిమ మనుపోదిరా జోబఘనునృసింహ. 102

సహోక్తి:—
క. నిపుణత ముఖ్యాన్విత మా, నుపమేయంబును సహార్థయోగాన్విత మా
నుపమానంబును బెరసినఁ, బ్రపంచితం బగుసహోక్తి రహి నెట్లన్నన్. 103
సీ. నానారిభూనాథసేనాతతులతోనె కటకము ల్దూఱు నీపటహరవము
భీతారిజాతాసువాతావళులతోనె దివి కేఁగు నీచమూధవరజంబు
ధీరాతివీరారిఘోరాంగములతోనె పడకు నీకరతలోజ్జ్వలకృపాణ
మస్తారిమస్తాగ్రవిస్తారములతోనె నతిఁ జెందు తావకోన్నతశరాస
తే. మహితనృపరాజ్యలక్ష్మీమృగాక్షితోనె, వేడ్కఁ నినుఁ జెందు సంగ్రామవిజయలక్ష్మి
యనఘతరపోచిరాజవంశాబ్ధిచంద్ర, నరనుతాటోప యోబయనరసభూప. 104

వినోక్తి:—
క. సంబంధిఁ బాసి మఱియొక, సంబంధికిఁ జారుతయుఁ నచారుతయుం బ్రా
ప్తంబుగఁ బ్రజ్ఞాధికులమ, తంబున నదియగు వినోక్తి ధర నెట్లన్నన్. 105
ఉ. క్రూరత లేనిచూపు నెలకొన్నవికారము లేనిరూపవ హం
కారము లేనియేపు కలకాలము వేసట లేనిప్రాపు సం
ప్రేరితయంత్రమానతనుభేదమున న్సరి లేనితూపు ని
ద్ధారుణి నీకె పోల్చు గుణధామ నృసింహనృపాలశేఖరా. 106

అచారుతావినోక్తి:—
క. కవి లేనిరాజుకీర్తియుఁ, రవి లేనినభంబు రూపరసభావముం
జవి లేనిభామపొందును, రవలేనివిభూషణంబు రహి నరసింహా. 107

సమాసోక్తి:—
క. ప్రకృతము విశేషణంబులు, సకలంబును సామ్యధర్మసహితము లై య
ప్రకృతముఁ దలఁపింపఁగ నది, యకృతి సమాసోక్తి యయ్యె నది యెట్లన్నన్.

క. కలకంఠరుతులఁ బిలుచుచు, ఫలములు చవి చూపుఁ దనుచుఁ బదములఁ బెనఁగున్
బలమఱి పఱచు భవద్రిపు, లలనాతతిఁ గాంచి వింధ్యలతలు నృసింహా. 109

వక్రోక్తి:—

క. వేఱొకవిషయఁ బలికిన, చారూక్తి శ్లేష కాకుసంబంధముచే
వేఱొకయోజన దెచ్చిన, నారయ వక్రోక్తి యయ్యె నది యె ట్లన్నన్. 110

ఉ. ఇంతి భవన్మనోబ్జగతుఁ డెవ్వఁ డితం డితఁ డైన బిస్మి నీ
కాంతుఁడొ రాజశేఖరుఁడు గా నితఁ డాతఁడు గాఁడు రుద్రుఁడో
కాంత లలాటలోచనుఁడు గాఁడు నృసింహుఁడు మాధవుండొ ని
న్నింతట మెచ్చితిం దెలి నిజేశుఁడు మాధవుఁ డౌ శుభాకృతిన్. 111

స్వభావోక్తి:—

క. సహృదయహృదయంగమ మై, మహి నున్నది యున్న యట్ల మాటలతేటల్
బహుళంబులు గాఁ జెప్పిన, మహితోక్తియె జాతి యయ్యె మది నె ట్లన్నన్. 112

సీ. తలచూపి పోదురై త్రాసులై తటు కెక్కి నిక్కి నక్కులవలె నెరసి బెరసి
గొఱకట్టి కళుకు లై కెరలి పోఁకంత లై వింతలై చెంతల విరివిఁ జెంది
జిగిదొట్టి మిట్టలై బిగువు లై బుగద లై మొగద లై నిగనిగన్నిగల నెగడి
కొన లుబ్బి గుబ్బలై గుబ్బలై యపరంజికుండ లై కొండ లై దండ నించి
తే. దొరసి యొండొంటి నొరసి క్రిక్కిఱిసి మెఱసి
యగణితస్ఫూర్తి మొగమున నెగయం సీను
వలుదపలిగుబ్బచన్ను లోవలపులాఁడి
నేఁడు నరసింహుకౌఁగిట నొప్పఁ గలిగె. 113

వ్యాజోక్తి:—

క. తేజరిలు పెక్కులోన, వ్యాజసముద్భూత మైనవస్తువు నెలమిన్
వ్యాజంబు చేసి డాఁచిన, వ్యాజోక్తి యనంగఁ బొల్చు నది యె ట్లన్నన్. 114

క. బాలామణి నరసింహను, పాలాగ్రణిఁ జూచి ప్రమద బాష్పావృత యై
లీలాసౌధసముద్గత, కాలాగురుధూప మెంతఘన మని పల్కున్. 115

మీలనము:—

క. అవనిం బ్రబలం బగుచ, స్తువుచే వస్త్వంతరంబు సోరిది నడఁగినం
గవులమతంబున మీలన, మవునది యస్వార్థ మగుచు నది యె ట్లన్నన్. 116

మ. సిధాటీవిచలద్భుజోద్భటఘటాసీకోదయద్వైరిచే
బాధాహేతువనోగ్రజంతుభయముం బాటింపకాత్మప్రియ
ప్రాధీనాంగన లద్రికందరల వెల్గంచు న్విలంగన్పటా
సాధూత్పన్నణిసంతతిం గప్పుదురు దోశ్శక్తి న్నృసింహాధిపా. 117

సామాన్యము:—

క. అవిరళగుణసామ్యంబున, నవని న్వస్త్వంతరంబునం దేకం బై
ప్రవిమలవస్తువు మెఱసిన, నవు నది సామాన్య మనఁగ నది యె ట్లన్నన్. 118

క. నీకీర్తికాంతలోపల, శ్రీకంఠుం డేక మైన శివుఁ గానక యా
నాకనది జలధి కేఁగుం, బాకారిసమాన యోబపార్థివునరసా. 119

తద్గుణాతద్గుణములు:—

క. తనగుణము విడిచి యన్యము, ననుగుణముఁ గొనుట తద్గుణాఖ్య మొరుగుణం
బనయము హేతువు గలిగియుఁ, గొనయమియ యతద్గుణాఖ్య మివి యె ట్లన్నన్. 120

తద్గుణము:—

ఉ. కానల కేఁగి నీవిమతకాతరలోచన ప్రాణనాథుఁడుం
దాను భుజింపఁగా ఫలవితానము గోసెద నంచుఁ బోయి నా
నానిరవద్యకోకనదనర్మసఖాంగుళిపాటలాంశురే
ఖానిబిడంబు లైనకసుగాయలె కోయుఁ నృసింహభూవరా. 121

అతద్గుణము:—

చ. బలరిపుభోగ యోబనరపాలనృసింహ భవద్యశంబుచేఁ
దెలు పగు నిందులాంఛనము దె ల్పగుఁ బ్రాక్తనభోగిభోగము
ద్దెలుపగు రుద్రుకంధరము దె ల్పగుభారతికొప్పు గాని త్వ
ద్బలరిపుదుర్యశోరుచివితానము తె ల్పయి యుండ దెన్నఁడున్. 122

విరోధాభాసము:—

క. అమర విరోధం బాభా, సము గాఁగ విరోధ మయ్యె జగతి నదియుఁనుం
క్రమమునఁ జాత్యాదివిభే, దములబహుత్వంబుఁ జెంది తగు నె ట్లన్నన్. 123

తే. జాతి జాత్యాదికములతోడ జగతిఁ గ్రియ క్రియాదికములతోడ గుణము గుణాదితోడ
ద్రవ్యమున ద్రవ్యమున విరోధంబుఁ జెందఁ, బది విరోధంబు లగువీనిఁ బదిఁ బలుకు.

జాత్యాదివిరోధక్రియాదివిరోధములు:—

సీ. ధారాధరం బయ్యుఁ దనరు నీకాశేయ మనతవాహిని కఠినద మయ్యె
కమలాకరం బయ్యు నమరు నీశౌర్యంబు ఘనరాజహంసభీకరతఁ దాల్చె
నీరంధ్రగతిమహావారణం బయ్యు నీ సత్కీర్తిహరిఘటానఖ్య మొందె
నవనిఁ బ్రభానిధి యయ్యు నీవిస్మేను శైవాత్మకత్వంబు సంఘటించె

తే. ధర్మకర మయ్యుఁ బ్రతిపక్షధర్మభేది
నరనుతవిహార మయ్యుఁ గర్ణప్రమోద
శీల గురుగోత్రభృతి యయ్యు జిష్ణువగుచుఁ
జెలఁగునీబాహుయుగము నృసింహభూప. 125

గుణాదివిరోధద్రవ్యవిరోధములు:—

మ. తలిరుంబోఁడి పరాగ యయ్యు ధవళత్వం బొందునుచ్చైః స్తనా
చలభారానత యయ్యు దా నచల యౌఁ జర్చింపఁగా నార్య యై
చెలువం బందియు నన్యభావ యగు నీచేతోజశస్త్రాహత
న్నలినాక్షీమణి నేలు మింక నరసేంద్రా సాంద్రతేజోనిధీ. 126

విశేషము:—

క. ధారణి నాధేయము నా, ధారముగా నొకటి నేకతరకలితముగా
సారెకు నశక్యకరణం, బారూఢముగా విశేష మగు నె ట్టన్నన్. 127

ఆధారరహితాధేయము:—

చ. దురమున శ్రీనృసింహుఁ డలిదుర్మదవీరవిరోధిపంక్తిపై
సరభసవృత్తి నత్తలము సాఁపఁ బ్రదీప్తము లయ్యెఁ దన్మహా
మరకతపుష్యరాగనవమౌక్తికవిద్రుమనీలకాంతిచే
సురపథవీథిపై జనులచూడ్కి కభిత్తికచిత్రకర్మముల్. 128

ఏకానేకగోచరము:—

క. కలఁడు గలఁ డన్నచోటం, గలుగు నృసింహుఁ డవుగానఁ గానల గిరులం
గలలోన మ్రోలఁ బిమ్మట, నలఘుస్థితి నీవ యగుదు వరికి నృసింహా. 129

సీ. దారుణాఖండమార్తాండమండలము నుప్పొంగి గుటుక్కున మ్రింగవచ్చు
గంభీరఘుమఘుమారంభసంరంభ దుగ్ధపయోధి చంగున దాఁటవచ్చుఁ
బండిశాలానేయగండప్రకాండము ల్వ్రక్కఁ జరాలున వ్రేయవచ్చుఁ
గుటిలోగ్రశతకోటికోటిసంఘాటము ల్క్రాసిసి ఘుణిల్లునఁ దునుమవచ్చుఁ
తే. గానిపశ్యదతీతభీకరదృగగ్ర, జాగ్రదనలోజ్జ్వలజ్వాలజాలజటిల
గుయభుజాశౌర్య నినుఁ జెనకఁ దరమె యరుల, కౌబలేంద్రనివాసింహక్షితీంద్ర.

అధికము:—

క. ఆధారం బల్పంబై, యాధేయం బధిక మైన నది యల్పం బై
యాధారఁబును నధికం, బైధర రంజిల్ల నధిక మగు నె ట్టన్నన్. 131

అధికాధేయము:—

క. ఘనరోమకూపవాతా, యనముల కణపంక్తు లగునజాండంబులచేఁ
దనరు హరికుక్షి నడఁగక, యనఘా బట్టవదలె నీదుయశము నృసింహా. 132

అధికాధారము:—

క. నీదునిరవద్యకీర్తి మ, హోదుగ్ధపయోధిలోన నాదిమరాజ
ప్రాదుర్భూతయశంబులు, ప్రోదిం బుద్బుదములట్టు పొల్చు నృసింహా. 133

విభావనావిశేషోక్తులు:—

క. కారణము లేక కార్యము, ప్రారూఢం బైన నది విభావన పెక్కు
ల్కారణము లయ్యుఁ గార్యము, చేరక యుండుట మహి న్విశేషోక్తి యగున్.

విభావన:—

సీ. నలినారి లేనివెన్నెలలు రాత్రులు లేని తారలు లత లేనికోరకములు
కొలను లేనిసితాబ్జములు స్వాతిచినుకులు లేనిముత్తెము లేఱు లేనినురువు
లలరు వెల్తురు లేనివెడమబ్బులు హిమాద్రి లేనిమంచులు వార్ధి లేనిసుధలు
గని లేనివజ్రము ల్గంధాద్రి లేనిగంధములు పాదము లేనితారపితతు
తే. తార నీకీర్తిరుచులు మహానుభావ, భావజాకార కారుణ్యభాసమాన
మానకురురాజ రాజన్యమకుటనిహిత, చరణరాజీవ యోబభూవరనృసింహ. 135

విశేషోక్తి:—

క. అని నీచాపఘనాఘన, ఘనము శరోత్కరముఁ గురియఁ గపటాహితరా
డ్వనితలకు నెట్టిచోద్యమొ, యను నొందవు కంకణంబు లోబళనరసా. 136

అసంగతి:—

క. నేరుపుతోఁ గార్యంబును, గారణమును భిన్న దేశగతములు గా సి
ద్ధారణిలోన నసంగతి, యై రంజిలు నండ్రు సుకవు లది యె ట్లన్నన్. 137
క. అనిలోన నీభుజాగ్రం, బనుపమతరవారిధార నందిన కేలా
యనయంబుఁ దాము వడఁకుదు, రనతారులు శ్రీనృసింహ యోబలసింహా. 138

విచిత్రాన్యోన్యములు:—

క. స్వవిరుద్ధఫలంబునకై, యవిరళయత్నము విచిత్ర మన్యోన్యము భూ
ష్యవిభూషణభావంబునఁ, దవులుట యన్యోన్య మయ్యె ధర నె ట్లన్నన్. 139
క. నతిఁ జెందుదు రున్నతికై, ప్రతీపభూపతులు నీదుభవనాగ్రబహిః
స్థితిఁ జెందుదురు గృహాంత, స్స్థితికై నరసింహ శౌర్యజితనరసింహా. 140

అన్యోన్యము:—

క. లలన నృసింహునిఁ జెందెడి, తలపున మైఁదొడవు లిడఁగ దనుత చెలఁగెఁ
గలితవిభూషణములచే, లలితవిభూషణము లంగలత చేఁ జెలఁగెన్. 141

విషమము:—

క. అవిరళవిరుద్ధకార్యో, ద్భవమున నర్థాంకురాభిపతనవిధానం
బు విరూపఘటన మనఁగా, నవసం ద్రివిధంబు విషమ మది యె ట్లన్నన్. 142

విరుద్ధకార్యవిషమము:—

క. కాలాహినీల మగునీ, వాలాహవభూమియందు వఱలుచు రిపుభూ
పాలాననవైవర్ణ్యవి, భాలాభ మొనర్చు నోబపార్థివనరసా. 143

అనర్థవిషమము:—

చ. అమరుభపత్రితాపతపనాతప మంబరవీథిఁ బర్వఁగా
సమదవిరోధిభూరమణచంద్రముఖీవదనారవిందముల్

క్రమమున హర్షమొందమియు గాదనయంబు దృగంబునిర్ఝరీ
హిమజలరూషితంబు లగు నెంతయు శ్రీనరసింహభూవరా. 144

విరూపఘటనము:—

సీ. హయగజారూఢు లై యలరురాజన్యపుంగవు లేరఁ గవు లేరఁ గంబుకంఠి
ఘనభోగభాగ్యసంగతు లైనమంత్రికేసరు లేర సరు లేరఁ జంద్రవదన
సౌధవీథికలలోఁ జరియించుపుష్పకోమల లేర మల లేరఁ దలిరుబోఁడి
చీనిచీనాంబరశ్రీఁ జెందు బాలికావలు లేర వలు లేర వామనయన
తే. యనుచు నీదాడి కోడి కాఱడవిఁ బడిన, వైరిభూపాలకులదురవస్థఁ జూచి
కంతతోఁ బల్కు వింధ్యపక్కణకిరాతుఁ, డరిజయాటోప తోరగంటినరసభూప.

సమము:—

క. అనురూపము లగువస్తువు, లనయము నెనయంగ నది సమాలంకృతి యై
ఘనత రసజ్ఞులమతమునఁ, దనరుం గావ్యంబులందు ధర నెట్టన్నన్. 146

చ. అలరు రతి న్రతీశు దమయంతి నలు న్నలువొంద ముందుగా
నలువ సృజించి యందుకతనం దనచే యశు కెల్లఁ దీఱి నే
ర్పలవడ కోలతాంగి నరసాధిపు నిన్ను గూర్చి ప్రేమసం
కలితము గాఁగ దంపతులఁ గా నొనరింపఁగఁ బోలు మెచ్చితిన్. 147

తుల్యయోగిత:—

క. ప్రకృతంబులకైనను న, ప్రకృతంబులకైనఁ దుల్యభావము గలుగం
బ్రకట మగుఁ దుల్యయోగిత, యకలంకానన్యగమ్యమై యె ట్టన్నన్. 148

ప్రకృతతుల్యయోగిత:—

క. నరసింహరాజశేఖర, నరనుత మగునీదుచరణంబును రణముల్
నిరతస్వాస్థ్యంబుగఁ గ్ర, మ్మఱ దేహి యనంగనీక మనుచుం బరులన్. 149

అప్రకృతతుల్యయోగిత:—

క. కొండలు రంభాదులచనుఁ, గొండలు వడి నదరు చుండు ఘోరాజుల నీ
చండజయపటహరవము ల, ఖండంబులు నిండ నోబయప్రభునరసా. 150

దీపకము:—

క. ప్రకృతము లప్రకృతంబులుఁ, బ్రకటంబుగఁ గూడి తుల్యభావముఁ జెందన్
సుకవీంద్రులమతమున దీ, పక మగు నిది గమ్యసామ్యపర మె ట్టన్నన్. 151

క. ధారుణి సదాత్మసన్నుత, సారస్యం బగుచు విమలజలము రాజా
నీరజవైభవంబును, నీరమ్యయశంబుఁ బోల్చ నెమ్మి నృసింహా. 152

ప్రతివస్తూపమ:—

క. వేర్వేఱ వాక్యయుగమునఁ, బ్రావసాధర్మ్య మమరఁ బ్రఖ్యాతం బై
యుర్వి ప్రతివస్తూపమ, సర్వజ్ఞులమతమునందుఁ జను నెట్లన్నన్. 153

క. రవి యొక్కఁడె ధురంధరుఁ డౌ, కవిసి తమోవితతి నడఁపఁ గవిదైన్యతమో
నివహంబు నడఁప నీవే, యవనిని ధూర్వహుఁడ వౌటయు ప్రభునరసా. 154

దృష్టాంతము:—

క. బింబప్రతిబింబత్వము, నంబరఁగినవాక్యయుగమునం గలసాధ
ర్మ్యంబు చెలంగిన దృష్టాం, తం బగు నది కృతులయందు ధర నెట్లన్నన్ 155

క. అపదనురవిపరవిశసన, రసవిస్మరసాహసుండు రాముఁడె ధరఁగా
నసురుసమరతలసమదా, రిసమూహవిభేది వీవె శ్రీనరసింహా. 156

నిదర్శనాలంకారము:—

క. ధర నన్వయంబు గూడక, గరిమ న్సామ్యంబు నెచట గమ్యముఁ జేయం
బరఁగునది నిదర్శన యన, నిరవొందును కృతులయందు నివి యెట్లన్నన్. 157

క. బలవదరిరాజసేనా, జలధిక్ జీవనము గ్రోలి జలధరశోభా
విలసనము దాల్చె నీయసి, యలఘురణోత్సాహనరస యౌబళనరసా. 158

వ్యతిరేకము:—

క. ధర నుపమానముకన్నను, నరు దగు నుపమేయ మధిక మానన సామ్యం
బురుభేదకారణం బై, యిరవుగ వ్యతిరేక మయ్యె నిది యెట్లన్నన్. 159

సీ. బహుతరాగాభ్రాంతి బయలు ప్రాకక యుండ్నఁ గువలయద్వేషంబుఁ గోరకున్న
పీటితమ్ములఁ గిరవోటు సేయక యుండ్న దోషాభిభూతుఁ డై తొలఁగకున్న
జగతి నందఱకును బగ లొనర్పక యుండ్న వారుణీసక్తిని బాఱకున్న
ద్విజరాజపరిభవోద్వృత్తి చేకొనకున్న సరసుల నింకింపఁ జాలకున్న
తే. సాటి యగువిశ్వవినుత శశ్వత్ప్రతాప, వైభవస్ఫురదుర్వారవైరివీరుఁ
డైనయౌబయనరసింహ నమితభువన, భవనభృతతేజమున కబ్జబాంధవుండు. 160

శ్లేషము:—

క. ప్రకృతము లప్రకృతంబులు, ప్రకృతాప్రకృతములు శబ్దపాటవమాత్ర
ప్రకటితసామ్యముఁ జెందిన, సకలంకతశ్లేష మయ్యె నదియును వరుసన్. 161

క. నిరతము శ్లిష్టవిశేష్యత, నరు దందును ప్రకృతములును నప్రకృతములున్
ధర నశ్లిష్టవిశేష్యము, లరయం బ్రకృతాప్రకృతము లవి యెట్లన్నన్. 162

ప్రకృతశ్లేషము:—

క. పరిణతగుణభరితము లై, నిరుపమశరశాస్త్రకలన నిశ్ఛిద్రములై
యుర వగునీధర్మంబులు, నరసుత యౌబళతీంద్రు నరసింహనృపా. 163

అప్రకృతశ్లేషము:—

క. అవదృశకాష్ఠాశ్లేషా, ల్లసితుల మృగకరయోగలక్షితులవిభా
వసుల నగు నీమతేజో, విసరము నరసింహ యౌబవిభునరసింహా. 164

ప్రకృతాప్రకృతశ్లేషము:—

క. అరిదరకరుఁ డై సుమనో, వరభరణధురీణుఁ డై యవారితలక్ష్మీ
స్థిరవాసభాసురుం డై, నరసింహుఁడు వొల్చు నాదినరసింహుఁ డనన్. 165

పరికరము:—

క. సాకూతము లై సఫలత, చేకొన్న విశేషణములు చెలఁగఁ బరికరం
బై కృతుల వెలయుచుండు ను, పాకవిసంస్తుత్య మగుచు నది యెట్లన్నన్. 166

సీ. దర్పితాహితనృపోత్తములు నిన్నెదిరింపఁ గలరె ధీరోత్తమగండబిరుద
విమతకీర్తిప్రతాపములు నీచే నణఁకట్టునే యుభయరాయగండబిరుద
యరివధూతాటంకగరిమంబు నీచేతఁ గలుగునే గండరగండబిరుద
పరిపంథిగంధసింధురపంక్తి నీమ్రోల నుండునే గండభేరుండబిరుద

తే. యరుణకిరణతధామ రామాభిరామ, రామణీయకనిర్జితప్రసవబాణ
బాణసాహిత్యపరిపాకపాకవైరి, విభవసౌభాగ్యయోబళభూవిభునృసింహ. 167

ఆక్షేపము:—

క. ధర నిష్ట మపరమార్థ, స్ఫురణంబు గా దన ననిష్ట మన పరమార్థ
స్ఫురణ నిషేధింపఁగ రెండై, యరయఁగ నాక్షేప మమరు నది యెట్లన్నన్. 168

ఇష్టనిషేధాభాసము:—

సీ. ఇదిరాకఁ బాయకుండుదు నన్నుఁ బునరుక్తి నీపొమ్ము నన్న గాణిక్యవృత్తి
నినుఁ బాసి నిలువలే నన నసంభావ్యంబు పతి వీ వనఁగ నభిప్రసవవాంఛ
యతనుఁడు గారించు నన ననసాక్షికసూక్తి చలిగాలి వేఁడన్న జనవిరుద్ధ
మెలమి నిచ్చటికి రావలదు నన్న మదోక్తి చనుదెంతునే నన్నుఁ జాపలంబు

తే. వెలయుఁ ద్వదధీన యగునన్ను వేఁచు నలక, లానరుం దన్న భవదుపాలంభసరణి
గాన నేఁగుఁబ్రతులు నెఱుంగఁ గరుణఁ జూడుము, సరసగుణహార యోబయనరసధీర.

అనిష్టవిధ్యాభాసము:—

చ. అలుగఁగ నేల మీరు వసుధాధిపు లెన్న స్వతంత్రు లై మమున్
వల దనవచ్చు మీ మనసు వచ్చినచోటికి నేఁగుఁ డేఁగిన
న్నెలకొని నీప్రియాంగనకు నీకును మాన్పఁగ లేక యుండ న
గ్గలి సుఖరంబు గాఁగ నొనరించెదఁ గాక నృసింహభూవరా. 171

వ్యాజస్తుతి:—

క. సతతంబు నిందచేతను, స్తుతియును స్తుతిచేత నింద చొప్పడ వ్యాజ
స్తుతి యగు చెలువగుఁ గృతులం, దతులితకవివినుత మగుచు నది యెట్లన్నన్. 171

నిందాకృతస్తుతి:—

సీ. కొలిచినము లేక నింగిపై భ్రమియించు మత్స్యంబు దునుముటే మాటవాసి
తి జగతీమాతవార్ధిభండారంబు చూఱగాఁ గొనుటయే సుగుణితనము

వేఁడినవారికి వెండియు నొకమాఱు విత్త మీకుంటయే వితరణంబు
అలయనాదిప్రవాహము లైనయేళ్లవంకలు దిద్దుటే వివేకంబు కలిమి
తే. వఱలు నీకీర్తి ద్విజరాజవైభవంబు, లవహరింపఁగ నీకూర్మి యలరు నెంత
పోచిరాజాన్వయాంభోధిపూర్ణచంద్ర, నరసుతాటోప తోరగంటినరసభూప. 172

స్తుతినింద:—
క. అసమరణరంగముల నీ, యసినటి నటియింపఁ గరుల హరుల న్వైరులన్
వెస నొసఁగు నౌర యెంతటి, రసికుఁడు నీవైరి యోబరాజనృసింహా. 173

అప్రస్తుతప్రశంస:—
క. క్షితి నప్రస్తుతమునఁ బ్రస్తుతవస్తువు గమ్య మగుచు సొంపొందిననీ
శ్శ్రుతులఁ దలపోయ నప్రస్తుతప్రశంసాఖ్య మయ్యెఁ దుది యె ట్లన్నన్. 174
క. ననలు మొగిలాతెఁ దేనెలు, చినికెం జిగురాకు గంటెఁ జెంగె నలికతుల్
చవుకున నీపూఁదీఁగకు, ఘన మైనన్నృసింహపొందు గలుగఁగఁ బోలున్. 175

పర్యాయోక్తి:—
క. ప్రస్తుతకార్యస్తుతిచేఁ, బ్రస్తుతకారణము దోఁపఁ బర్యాయోక్తం
బస్తోకసుకవికావ్య, ప్రస్తుత మై వెలుఁగుచుండు రహి నె ట్లన్నన్. 176
ఉ. చక్కెర వెట్టవే వికచసారసలోచన మాట జేర్పవే
చొక్కపుగుబ్బలాఁడి ననుఁ జొప్పడఁ బాణితలంబుఁ జేర్పవే
చెక్కులనిగ్గులాఁడి యని చిల్కలువల్కు నృసింహభూపపు
న్నక్కవ నీవిరోధినృపమందిరచిత్రవధూపరంపరన్. 177

ప్రతీపము:—
క. ఉపమేయమె చాలు న్వృథ, నుపమానం బేల యనఁగ నొనరుఁ బ్రతీపం
బపరిమితసుకవికృతులం, దపారవిస్ఫూర్తిఁ జెంది యది యె ట్లన్నన్. 178
సీ. సత్పథక్రమకళాచాతురి నెఱపదొ కమలాధికమోదకరము గాదొ
వివిధచక్రానందవిభవం బొనర్పదొ సతతంబు నుదయసంగతము గాదొ
యిలమహోగ్రహారాజజృంభణం బలమదొ యమితదోషాస్తమహరము గాదొ
మహితగాంగేయధామస్ఫూర్తిఁ జెలఁగదొ యచ్యుతోగ్రాకారవశము గాదొ
తే. నీప్రతాపంబు దనవలె నిఖిలతమము, నడఁపఁగా లేదొ తా నేల యరుగుదెంచుఁ
గుంటిసారథితో నల్లకుముదవైరి, నరసుతాటోప యోబయనరసభూప. 179

అనుమానము:—
క. భువిసాధనసంపదచే, నవిరళవిస్ఫూర్తిసాధ్య మనుమేయముగా
వివిధశ్లేషవిశేషా, ద్యుతియుంత మనుమాన మయ్యె నది యె ట్లన్నన్. 180
సీ. కమలాక్షుఁ డీమేటి గాఁబోలుఁ గాకున్న కరముల శంఖచక్రములు గలవె
కమలారి యీరాజు గాఁబోలుఁ గాకున్న సకలకళావిలాసములు గలవె

కమలాప్తు డీప్రౌఢ గాఁడొకో కాకున్న నధికతమోదళనవ్యాప్తి గలదె
కమలజుం డీస్వామి గాఁడొకో కాకున్నఁ జతురాననవచఃప్రశస్తి గలదె
తే. యనుచుఁ గొనియాడుదురు నిన్ను నంగవంగ, లాళ మాళవావంతి గౌళ నేపాళ చోళ
కుకురు కురు పాండ్య శక ముఖక్షోణిపతులు, నరసుతాటోప రామరాయనరసభూప.

కావ్యలింగము:—
క. హేతువు వాక్యార్థంబై, యాతతవిస్ఫూర్తితోఁ బదార్థంబును నై
ఖ్యాతిఁ గనఁ గావ్యలింగం, బై తగు సత్కృతుల యందు నది యె ట్లన్నన్. 182

వాక్యార్థహేతుకము:—
మ. అనఘా బాల్యగుణాదిరాజనరసింహా యన్న యష్టాక్షరీ
వరమంత్రం బది యెల్లకాలము నరుల్ వ్రాత్రువ్వ సిద్ధించుఁ బో
కరు లాందోళిక లశ్వము ల్వ్యథనము ల్గ్రామంబు లత్యుజ్జ్వలాం
బరము ల్సొమ్ములు పట్టుకోల్పరిగు ప్రారంభసంరంభముల్. 183

పదార్థహేతుకము:—
క. గుణనిధి వశీకృతరమా, కాంచిత్రిజగత్త్రిగీశనుతమణిపీఠా
పరితోషదాయకము లై నీ, యరిపురములఁ గొలక దూరు వారలు నృసింహా. 184

అర్థాంతరన్యాసము:—
తే. మహిఁ విశేషంబు చేత సామాన్యము ను బ్ర, సక్తసామాన్యమున విశేషము సమర్థి
తముగ నర్థాంతరన్యాస మనఁ దనరుచుండు, నెలమి రెండువిధంబు లై యె ట్లటన్న. 185

విశేషసమర్థితసామాన్యార్థాంతరన్యాసము:—
క. విమలార్యుఁ డెచట నుండిన, విమలుం డగు నెట్లటన్న విను ముఁ దురాగా
రమునఁ జరించియు నీయుర, మున లక్ష్మి గాదె రామయప్రభునరసా. 186

సామాన్యసమర్థితవిశేషార్థాంతరన్యాసము:—
చ. జననిధిరాజకన్యక మునన్న మెలంగుచు నుండువాణియుం
మెలఁగుచు మాటలోన నెలమి జెయునన్నఁ జెలించు గీర్తిని
లలితభుజోపగూహనవిలాసము మానదు ధాత్రి నమ్మణో
జ్జ్వలనరసింహ మంత్రిబలవంతుల కింతులు చిక్కు టబ్రమే. 187

యథాసంఖ్యము:—
క. వరుసం గ నేవియుఁ బదా, ర్థము లుద్దిష్టంబు లయ్యెఁ దగ నాపర్యా
యమున ననూదితము లై, యమర యథాసంఖ్య మయ్యె నది యె ట్లన్నన్. 188

చ. వరకరుణానరాధరణవైభవసద్గుణబుద్ధిచాతురీ
పరమవిభుత్వపావనవిభాబలధైర్యవిజృంభణంబులన్
వరుణ హరిం గిరిం గలశవార్నిధి గీర్నిధి శూలిఁ గిరి నా
కరిఁ గిరి గెల్తు వౌర త్రిజగన్నుత శ్రీనరసింహభూవరా. 189

అర్థాపత్తి:—

క. వరుస నొకానొకవస్తువు, గిరికొన వస్త్వంతరంబు కిముతన్యాయ
స్ఫురితం బై చనుదెలుఁగ, ధర నర్థాపత్తి యయ్యెఁ దగ నెట్లన్నన్. 190

సీ. అమరశైలము చిన్న మంతగాఁ దలపోసి యాశాచలముదార మెత్తుఁ జేసి
వెలయ మంథానాద్రి వెల్లనోఁ బెకలించి మైనాక మబ్ధిలో మగ్గఁ జేసి
యనుపమావంధ్యవింధ్యస్ఫూర్తి నిలఁ బ్రామి మలయాగ మర్విక వెలి యొనర్చ
యలక్రౌంచగిరికి రంధ్రాన్వేష మొనరించి వలిగుబ్బలికి వింత వడఁకు గూర్చి

తే. యదరు నీధైర్య మనినచో నపరగిరులు, సాటిరా వని మఱివేఱచాటు నేల
పోదిరాజాన్వయాంభోధిపూర్ణచంద్ర, వైరిగజసింహ యోబయనారసింహ. 191

పరిసంఖ్య:—

క. తలఁపఁగ నొకటి యనేక, స్థలముల సంబంధసంగతం బగునెడలం
బలిమి నొకయెడనె నిలుపుట, వెలయుం బరిసంఖ్య యగుచు విను మెట్లన్నన్.

సీ. అందమై త్రిభువనానందమై శీతకుంభబృందమై నభమున బెసయుం జెద్ది
పొంకమై భృతరక్తపంకమై సమరనిశ్శంకమై విమతుల దాలు నెద్ది
తోరమై దానైకధీరమై సజ్జనాధారమై ధారణిం దనరు నెద్ది
తండమై చండిమాఖండమై సంభృతాజాండమై దండిమై నలరు నెద్ది

తే. ఘనము నీకీర్తి నీభుజాగ్నిశిఖకృపాణి, నీకరము నీరుచియు గాని నెఱయఁ గాదు
విధుపొందుపు గాదు నవిగాదు వేల్పుమ్రాను, గాదు రవిబింబ మోబభూకాంత నరస.

ఉత్తరము:—

క. ఎత్తఱి నున్నేయం బొ, నుత్తరమున ప్రశ్న మరికొం నుత్తరము వినఁ
న్నొత్తగనుయి పొల్చు నెత్తఱి, నత్తఱి నుత్తరము నెగడు నది యెట్లన్నన్. 194

ఉత్తరోన్నేయప్రశ్నోత్తరము:—

సీ. అలరారు పూఁదీవ యని తలంచితిఁ గాని యబల నీతనువల్లి యగుట గెఱుఁగ
నాఁగోలపల్లవంబని భ్రమించితిఁ గాని చెలువ నీచేసన్న సేగం దెలియఁ గ
నలిబాలికాజాల మనుచుఁ జూచితిఁ గాని సుదతి నీచికురము క్రొన్నెరగు టెఱుఁగ
నలకోకిలాలాప మనుచు నూఁడితిఁ గాని పడఁతి నీపలుకుఁ గ్రొత్త పలుకు టెఱుఁగ

తే. పలుక చాలింపు మనుచు నీయహితనృపతి, కావకోద్భటధాటికిఁ దల్లడిల్లి
యడవులకు నేఁగి కులకాంత నాదరించు, నరసుతాటోపయోబయనరసభూప. 195

ప్రశ్నోత్తరమాలికోత్తరము:—

ఉ. ఎవ్వఁడు దేవతాగురుఁడు దక్షిణశయానుఁ డవక్రవిక్రముం
డెవ్వఁడు రామభద్రుఁడు మహీవలయైకధురాధురంధరుం

డెవ్వఁడు భోగిభర్త జగదేకవిజృంభితదానదీక్షితుం
డెవ్వఁడు పోచిరాజునరసేంద్రుఁడె వార్ధిపరీతమేదినిన్. 196

వికల్పము:—

క. సమబలయుతవస్తువులకు, సమితవికల్పం బొనర్ప ననఘాలంకా
రమతజ్ఞులమతమున నది, యమరు వికల్పం బనంగ నది యె ట్లన్నన్. 197

సీ. ఆఁ ఘనకాంచనమయస్థలనివాసము మేలొ కాంచనస్థలవాసకలన మేలొ
పుండరీకంబులదండ నుండుట మేలొ పుండరీకంబులదండ మేలొ
మహనీయవాహినీమధ్యసంస్థితి మేలొ వాహినీశ్వరమధ్యవసతి మేలొ
మహిమసహావాసవిహరణంబులు మేలొ మహిషీసహావాసమహిమ మేలొ

తే. శైలకటకాశ్రయంబులు మేలొ యతని, యంఘ్రికటకాశ్రయము మేలొ యధిపులార
యనుచు నీశాత్రవులమంత్రులనునయింతు,రరిజయాటోప తొరగంటినరసభూప.

సముచ్చయము:—

క. మిగుల గుణక్రియ లెయ్యెడ, యుగపత్ప్రాప్తంబులుగ సముచ్చయము కృతిం
బొగడఁ దగుఁ ద్వివిధంబై, యగణితకవివినుత మగుచు నది యె ట్లన్నన్. 199

గుణసముచ్చయము:—

క. నరసింహుశౌర్యశోభా, స్ఫురణంబున జగము లెల్ల శోణము లయ్యెన్
బరరాజవదనవితతులు, వారనీలనిభంబు లయ్యె ననవరతంబున్. 200

క్రియాసముచ్చయము:—

చ. అలకలు ముట్టి ముట్టి జఘనాంబరపంక్తికిఁ గిట్టి కిట్టి గు
బ్బలు రతిఁ బట్టి పట్టి కరపల్లవము ల్పని పెట్టి పెట్టియుం
జెలు వగుతారహారములు చిక్కులు వెట్టు నృసింహ నీద్విష
ల్లలన వనాలి కేఁగ నిటలకుణాలక్ష్యము లై మహీజముల్. 201

ద్వితీయసముచ్చయము:—

క. పాయక ఖలేకపోత, న్యాయమున ననేక కారణము లొక కార్యం
బేయెడ సాధింపఁగ నుత, మై యపరసముచ్చయాఖ్య మగు నె ట్లన్నన్. 202

క. ఘనతయును ధీరతయును, దానతయుఁ గభీరతయును ధార్మికతయుం నీ
కారణజన్మస్ఫురణను, కారము సూచించె నోబహరణిపనరసా. 203

సమాధి:—

క. కారణ మొక్కటి కార్యము, ధారుణిఁ బాధింపఁ గాక తాఁ సయమునం
గారణము వేఱొకటి రా, నారూఢిసమాధి యయ్యె నది యె ట్లన్నన్. 204

చ. అని మొన శ్రీనృసింహవసుధాధిపుఁ డీప్రచయాసమూహముం
గనుఁగొని యుద్ధతం బొదవ ఖానపఠానులు ప్రేర్లు నొక్కఁటం

జొనుపఁగఁ గాకతాళనయశోభఁ దదీయముఖాంగుళీనివే
శనములు ప్రాణరక్షణవిచారధురీణము లయ్యె వారికిన్. 205

భావికము:—

క. క్షితిలోన నతీత మనా, గతమును బ్రత్యక్షమువలెఁ గనుపట్టుట న
ద్భుతనిరుపమార్థకథనం, బతిశయముగ భావికాఖ్య మగు నె ట్లన్నన్. 206

మ. వరవల్గావిభవంబు దప్తభుజగవ్రాతంబుగా సింగణల్
గురుపక్షిప్రతతంబు గాఁగ నరసక్షోణీశ్వరారూఢ మా
తురగోత్తంసము నిందిరాహృదయనాథుం దాల్చి ప్రత్యక్షబం
ధురపక్షీంద్రుసిలీలఁ జూచు నహితస్తోమంబు భీమంబుగన్. 207

ప్రత్యనీకము:—

క. పగవాఁడు సమర్థుఁడుగా, మగఁటిమి విన నతనిమీఁద మార్కొన కిల నా
పగవానిహితుల నొంచుట, యగుఁ గృతులం బ్రత్యనీక మని యె ట్లన్నన్. 208

క. నీమరవగాహశౌర్యము, భేదింపఁగ లేక విమతపృథివీశుఁ డరిన్
భేదించు నృసింహభవ, న్మేదుఃఖయదప్రతాపమిత్రునిమిత్రున్. 209

వ్యాఘాతము:—

క. ఒకఁ డొకటిచేసె నొకపని, యకలంకతఁ జేయు దాని నాహేతువుచే
నొకఁడు మఱి వేఱె చేయఁగఁ బ్రకటవ్యాఘాత మెన్నఁబడు నె ట్లన్నన్. 210

క. రాజీవబాంధవుఁడు నిజ, తేజమున నొసర్చుఁ ద్రిజగతీతాపమున
వ్యాజవిరాజితతేజో, రాజి న్హరియించు వోబరాజునృసింహా. 211

పర్యాయము:—

క. ఏకాధేయం బరయు న, నేకాధారంబులందు నిరవై క్రమముం
జేకొనఁ బర్యాయంబు మ, హాకవిసంస్తుత్య మయ్యె నది యె ట్లన్నన్. 212

సీ. కందర్పహరునందుఁ గనువిప్పఁగా నేర్చె శరవణోద్భవునందు శక్తి గొలిచి
రామునందచలాంబరము గట్టఁగా నేర్చె జలధిలంఘనునందు జంగ యెఱిఁగి
ఘటజునం దుభయపక్షములఁ బొర్లఁగ నేర్చె వెసద్రోణియెడఁ బాలు పిదుకఁగ
మొగి వృకోదరునందు ముష్టి పూనఁగ నేర్చె విజయునియెడఁ గర్ణవేధ యెఱిఁగి
తే. యనుదినంబును నభివృద్ధిఁ దనరు శౌర్య, శిశువు భవదీయదోస్తంభసంభవమున
ఖురళిఁ గాంక్షేయచాలనస్ఫురణ మెఱిఁగె, వైరిగజసింహ యోబయనారసింహ. 213

సూక్ష్మము:—

క. ఈక్షితిఁ దలపోయ నసం, లక్షితసూక్ష్మార్థకౌశలప్రకటనవై
చక్షణ్యము సూక్ష్మం బగు, నక్షీణకవిప్రశస్త మది యెట్లన్నన్. 214

ఉ. ప్రాణమువంటివారు నిజభావము దాఁపఁగ జెల్లు నమ్మ సి
ప్రాణవిభుం బ్రభూతగుణబంధురుఁ దెల్పఁగదమ్మ యంచు ని

స్నానముగా సఖీజనులు నల్లడలం గదియంగ సైకత
శ్రోణి యురంబుమీఁద నఖసూచిక సేర్చె నృసింహభూవరా. 215

ఉదాత్తము:—

క. విశ్వోన్నత మై చెలఁగెడు, నైశ్వర్యము గలుగువస్తు వభినుతి సేయన్
శాశ్వత మగుచు నుదాత్తము విశ్వంభరలోనఁ బొల్చు విను మెట్లన్నన్. 216

మ. నృపు లర్పించినఁ జేడె లుండ్చి వెలికి న్నేరొప్పఁగాఁ గుప్పగా
నెపుడుం బత్తనముఖ్యగృహ్యములు ధాత్రీశాంగదస్వర్ణచా
ర్వుపుచ్ఛాగ్ర లగుసీగృహాంగణములం దారాద్రిధాత్రీధరా
ధిపముల్ ప్రవ్యయుథీతి నిగ్గులుచురీతిన్ శ్రీనృసింహాధిపా. 217

పరివృత్తి:—

క. సమ మిచ్చి సమము గొనఁగ, న్యూనము నిచ్చి యనల్పము గొన భావింప నన
ల్పము నిచ్చి యల్పముం గొన, సమరుం బరివృత్తి త్రివిధ మై యెట్లన్నన్ 218

సమపరివృత్తి:—

క. శ్రుతివ్యాపయశోభూషా, కృతులు కృతు ల్నిను నొసఁగి కృతులు నృసింహ
క్షితివర నీచేఁ గాంతురు, శ్రుతివ్యాపభూషణములు నిశోభితలీలన్. 219

అధికదానాల్పాదానపరివృత్తి:—

క. నరసింహ నీదు వైరులు, కరిసింహాలులాయభల్లగవయాహిపరం
పరఁ దమగృహము లొసఁగుచు, వరుస భజింతురు వదియువనమందిరముల్. 220

అల్పదానాధికాదానపరివృత్తి:—

క. నరతనువు నీకొసఁగి, సరి యొసఁగి నృసింహభూప యనుపమ గంభీ
రారంభగుంభసంభ్రమ, భారతామరతాశుభప్రభావముఁ గెంటున్. 221

కారణమాల:—

క. ఇల నుత్తరోత్తరములకుఁ, బొలుపొందఁగఁ బూర్వపూర్వములు హేతువులై
యలరఁగఁ గారణమాలిక, యలంకరణరాజ మయ్యె నది యెట్లన్నన్. 222

మ. హరిపాదాంబుజపూజనాభిరతిచే నైశ్వర్య మైశ్వర్యచా
తురిచే సజ్జనరక్షణంబు సుజనస్తోమావనస్ఫూర్తిచేఁ
జిరపుణ్యంబులు పుణ్యవాసనలచేఁ జెన్నొందు సత్కీర్తిగాం
చ నరసింహాధిప నీకు పొల్చు ఋథసంతానైకచింతామణీ. 223

ఏకావళి:—

క. ఘనఁ బూర్వపూర్వమునకు, నుత్తరోత్తరము క్రమమున గ్రహణశేషణమై
పరఁగిన నేకావలి యన, నను నగు సత్కృతులయందు నది యెట్లన్నన్. 224

క. అవనిపవాస్థానంబులు, కవియుతములు కవులు రచితకావ్యులు కావ్య
వ్యవహారము లమితకథన, న్నవనవగుణభూషితములు నరసింహనృపా. 225

ాదీపకము:—

మహిఁ బూర్వపూర్వమునకున్, రహి మీఱఁగ నుత్తరోత్తరము రమ్యగుణా
వహముగ మాలాదీపక, మహితవిఖ్యాతిఁ జెందు నది యెట్లన్నన్. 226

గురుచాపముచే శరతతి, శరతతిచే శత్రుశిరము శత్రుశిరముచే
ధర ధరచే నీబాహువు, పరిలబ్ధం బయ్యె నోబపార్థివునరసా. 227

రము:—

నిరవధిక ముత్తరోత్తర, నిరతోత్కర్షంబు దెలుప నిఖిలాంకృతులయుం
దరు దైతగు సారాలం, కరణము కవినిచిత మగుచుఁ గడు నెట్లన్నన్. 228

స్థావరజంగమాధారము త్రిజగంబు లజగంబు లజాండములఁ జెందఁగు
నాయజాండము లుండు హరిరోమకూపమం దాహరియుండు భోగిపై శయించు
నాభోగి జలధిశోణావాస మొందు నా కడలి కుంభజుచులుకంబుఁ జెందు
నాకుంభజుండు నింగి నేకఖద్యోతాభుఁ డానింగి కబరి యై యతిశయిల్లు

తే. నీయశోలక్ష్మి కక్షీణనీతిచతుర, చతురుదధిమేఖలావృతక్షితిధురీణ
చటులభుజదండదండితోత్కటమదారి, వీరపరివార యోబభూవిభునృసింహ. 229

క. రసవత్ప్రేయము లూర్జ, స్విసమాహితములును నిచట వివరింపఁగ ల
దసమరసప్రకరణమున, రసభావాద్యుపనిబద్ధరసములు గానన్. 230

ఉ. సొమ్ములు సొమ్ములుం గలయఁ జొంపుగ బుట్టెడురీతిఁ గార్యజా
లమ్ములయం దలంకృతు లలంకృతులుం గలయంగ శోభ మై
నిమ్మహిఁ బొల్చుఁ దద్ఘటన మెన్నిక తోఁ దిలతండులాకృతిరూ
పమ్మునఁ బాలు నీరనయంబునఁ జగు ద్వివిధత్వ మొందుచున్. 231

క. తిలతండులరూపమ్మున, నలరు న్సంసృష్టిసంకరాఖ్యము పాల్నీ
రిల నేక మైన కైవడి, దెలుపుం దత్సంకరంబు త్రివిధము కృతులన్. 232

తే. ఎనయు నంగాంగిభావంబు నేకవాచ, కానుబంధంబు సందేహ మనఁగ నిట్లు
పొలుచు సంసృష్టిసంకరంబులకు వరుస, లక్ష్యముల నెఱింగించెద లసితకీర్తి. 233

సంసృష్టి:—

క. హరిదబలాకుచగిరులకు, వరచందనరజము గుభవత్కీర్తి రుచుల్
నిరవద్యసుధాంభోధి, స్ఫురణంబు వహించె నోబభూవరునరసా. 234

క. హరిదబలాచందన మయి, యరుదగు నకరూపకంబు నమృతాంభోధి
స్ఫురణంబుఁ దాల్చె ననియెడి, సరసపుకన్నదయుఁ బొల్చు సంసృష్టి యనన్. 235

అంగాంగిభావసంకరము:—

క. అసిజిహ్వాభయదం బై, యసహనమహాబలరిపుశేషహారియు నై యు
ర్వ్యుద్ధర భవద్భుజదండము, బొసఁగున్ ఫణిమాడ్కి నోబభూవరునరసా. 236

క. అసిజిహ్వాక యనురూపక, మసమమహాబలవిశేషమహితశ్లేషం
బెసఁగు ఫణిమూర్తిభుజమును, దెస నంగాంగిత్వ మొందెఁ దెలియ నుపమతోన్.

ఏకవాచకానుప్రవేశసంకరము:—

క. విశ్వామిత్రమహాసహ, శాశ్వతసౌభాగ్య మగుచు సతతోన్నత మై
విశ్వనుతశ్రీనృసింహము, శశ్వన్నీ యసి వసిష్ఠునిదనుఁబోల్చున్. 238

క. నీవాలు వసిష్ఠునివలె, నేవేళఁ జెలంగు నన్న నేకపదవిశే
షావిర్భావము లగుచుఁ, శ్రీ వెలయఁ శ్లేష ముపమ చెలఁగును నిచటన్. 239

సందేహసంకరము:—

క. హాకాంతురగరాకా, శోకాంతికళాసుకాంతికోమలరుచిరై
యేకాలము రంజిల్లును, నీకీర్తిమరాళి యోబనృపునరసింహా. 240

క. ఇలఁ గీర్తి హంసి యనుచో, సలలితగతి హంసివంటిసత్కీర్తియె కా
కిలఁ గీర్తి యనెడుహంసియె, తెలియ దుపమరూపకంబు లేటఁగ నిచటన్. 241

క. ఈరీతిం గొన్నియలం, కారము లేర్పఱిచి సాంద్రఁ గడమపదమనే
నేరక వర్ణించుటగా, దారయ విస్తారభీతి నాపాదింపన్. 242

శా. ముక్తామందుపపంతువాభయదదోర్దామోత్థ్యభాటీమహో
త్సుక్తాప్రతిరుద్ధభూభువనహిందూరాజ్యసంస్థాపనా
ప్రాక్షద్యోతఘుగాత్థితధ్వజపటప్రాయప్రసర్పన్నశో
న్నిక్షీద్వీప్రశశాంకకంకణనుసామ్రాజ్యలక్షోలాహలా. 243

క. సాహిత్యభోజ భూధవ, సౌహిత్యనిదాన దానసంతాన మహో
దాహదానవాహ, రోహణరేవంత లలితరూపజయంతా. 244

వర్గపంచకరహితసుగంధివృత్తము.

హారహీరసారసారిహారకర్ణలాహవా, ర్యారుహారహారశేషశేషహాసలాలస
శ్రీగసారయాశసాంకులైలశైలవీరసం, హారసాలకావ్యసూర్యహార్యవార్యసాహసా

గద్యము. ఇది శ్రీహనుమత్ప్రసాదలబ్ధకవితాసారసారస్వతాలంకారనిరంకుశప్రతిభా బంధుర ప్రబంధపదనరచనాధురంధర ప్రబంధాంక వేంకటరాయభూషణ సుపుత్త్ర లిమ్మరాజపౌత్త్ర సకలభాషావిశేషనిరుపమావధానశారదామూర్తి మూర్తిప్రణీతం బైన నరసభూపాలీయం బనఁ దద్రాజనామధేయాంకితం బైపొల్చు కావ్యాలంకారసంగ్రహం బనుమహాప్రబంధంబునం దర్థాలంకార విభాగంబును సంకరసంసృష్టినిర్ణయంబు నన్నది సర్వంబును బంచమాశ్వాసము సంపూర్ణము.

'వాణీ' ప్రెస్, తండయార్పేట, చెన్నపురి.—1923.